# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - సోమవారం, 27 జనవరి 2025 సంపుటి: 9 సంచిక: 33 పేజీలు: 12 వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA




## డేర్ డెవిల్ డింపుల్ వరల్డ్ రికార్డు విన్యాసం

మోటారు బైక్‌పై అమర్చిన 12 అడుగుల ఎత్తున్న నిచ్చెన పైనుంచి రాష్ట్రపతి ముర్ముకు గౌరవవందనం చేసిన కెప్టెన్ డింపుల్ సింగ్ భాటి ప్రపంచ రికార్డు సృష్టించారు.

## వాఘా సరిహద్దులో బీటింగ్ రిట్రీట్



2







# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి

2

- ముఖ్య అతిథిగా హాజరైన ప్రబోవో సుబియాంతో
- 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' థీమ్‌తో 31 రాష్ట్రాల శకటాల కవాతు
- రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు 9 కిలోమీటర్ల మేర రిపబ్లిక్ డే పరేడ్
- ప్రధాన ఆకర్షణగా నారీ శక్తి కవాతు

# రైతుకు వెన్నుదన్ను ప్రజా ప్రభుత్వం

## పరిపాలనలో తెలంగాణ సంస్కృతికి పెద్దపీట



- యువత సాధికారత కోసమే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ
- ఆర్థికాభివృద్ధికి కీలకం వ్యవసాయం
- 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ
- అర్హులైన ప్రతీవ్యక్తికీ ఆరు గ్యారెంటీలు
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్

హైదరాబాద్ 25, (మనం బ్యూరో)ః కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణ సంస్క ృతికి పెద్దపీట వేస్తుందని ...మిగతా 2లో



# సందడిగా ఎట్ హోం

### హాజరైన సీఎం, మంత్రులు • ప్రతిపక్షం గైరాజర్

హైదరాబాద్ 26, (మనం బ్యూరో)ః గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం రాజ్‌భవన్‌లో నిర్వహించిన ఎట్ హోం కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి, ...మిగతా 2లో



## ఓపెన్ వర్సిటీ విద్యార్థులకూ ఫీజు రీఇంబర్స్‌మెంట్స్

- వీసీల నియామకంలో ఎవరి జోక్యాన్నీ సహించం
- వర్సిటీలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్

హైదరాబాద్, మనం ప్రతినిధిః అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రాంగణంలో డా. బి.ఆర్.అంబేద్కర్ 15 అడుగుల కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, ఇతర అధికారులతో కలిసి మరో 4 భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ఉద్యోగులు, విద్యార్థులు, అధికారులను ఉద్దేశించి సీఎం రేవంత్ మాట్లాడుతూ... అంబేద్కర్ వర్సిటీకి అటు మౌళిక వసతులతో పాటు ఇటు ...మిగతా 2లో



### ఫామ్‌హౌజ్ పాలన కాదు.. మాది ప్రజాపాలన



# ప్రజాకాంక్షలు నెరవేర్చడానికి నిరంతర కృషి

### రైతుతో కాంగ్రెస్‌ది భూమికి విత్తనానికి ఉన్న అనుబంధమే

- ఉచిత కరెంటు ఇస్తున్నది..రుణమాఫీ చేసింది మేమే
- బాధ్యత నిర్వర్తించనప్పుడు ప్రతిపక్ష నేత పదవెందుకు?
- ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలను అడ్డుకుంటున్నరు
- కేసీఆర్ కుటుంబంలా మా ఇంట్లో అందరికీ పదవుల్లేవు
- రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిసున్నం
- నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 26 (మనం బ్యూరో)ః తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని సీఎం ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఏదైనా కావాలంటే ఎవరైనా ఫామ్‌హౌస్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదనీ, ఇప్పుడు ప్రజల వద్దకే ఎమ్మెల్యేలు, అధికారులు వస్తున్నారనీ, ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచలో జరిగిన కార్యక్రమంలో రైతు భరోసా, ...మిగతా 2లో

# ఇందిరమ్మ ఇండ్లకు నిధులెట్లియ్యరో చూస్తం

### బండి సంజయ్‌కు పొన్నం కౌంటర్



హైదరాబాద్, జనవరి 26 (మనం బ్యూరో)ః పేదలకు ఇచ్చే ఇందిరమ్మ గృహాలకు ఇందిరమ్మ పేరు పెడితే నిధులివ్వరా ? ఎలా ఇవ్వరో మేమూ చూస్తామంటూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఆయనిక్కడ మీడియాతో మాట్లాడుతూ 10 నెలల కాలంలో జీఎస్టీ రూపంలో కేంద్ర ప్రభుత్వం రూ.37 వేల కోట్లను వసూలు చేసిందనీ, మరి తెలంగాణకు కేంద్రం ఎంత ఇచ్చిందని ప్రశ్నించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దీన్‌దయాళ్ అంత్యోదయ, దీన్‌దయాళ్ గృహజ్యోతి వంటి ప్రభుత్వ ...మిగతా 2లో

# హుస్సేన్ సాగర్లో మంటలు

- రెండు బోట్లు దగ్ధం
- భరతమాత మహా హారతి కార్యక్రమంలో అపశృతి
- గవర్నర్, కిషన్‌రెడ్డి, ఎంపీలకు తప్పిన ప్రమాదం



2



## బాలకృష్ణకు కిషన్ రెడ్డి అభినందన

- నందమూరి ఇంటికిపోయి సత్కరించిన కేంద్ర మంత్రి
- కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన నటుడు

హైదరాబాద్, మనం ప్రతినిధిః పద్మ భూషణ్ పురస్కారానికి ఎంపికైన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో హైదరాబాదులోని ...మిగతా 2లో

# 30 నుంచి హార్టికల్చర్ మేళా

- దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల నుంచి 150 స్టాల్స్
- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల




హైదరాబాద్, జనవరి 26 (మనం బ్యూరో) ః అగ్రికల్చర్, హార్టికల్చర్ ఉత్పత్తులతో 17వ గ్రాండ్ నర్సరీ మేళా పేరుతో ఆల్ ఇండియా హార్టికల్చర్ మేళాను నిర్వహిస్తున్నట్లు మేళా ఇన్‌చార్జి ఖలీద్ అహ్మద్ వెల్లడించారు. ఈ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖలీద్ మాట్లాడుతూ హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో ఈనెల 30 న మంత్రి తుమ్మల, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా ప్రారంభిస్తారని వెల్లడించారు. ఈనెల 30న ప్రారంభమయ్యే మేళా ఫిబ్రవరి 3 తేదీ వరకు అంటే 5 రోజుల పాటు ప్రదర్శన కొనసాగుతుందన్నారు. టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ ...మిగతా 2లో

# ఉత్తరాఖండ్‌లో యూసీసీ అమలు

### నేటి నుంచి ప్రారంభం

### దేశంలోనే తొలి రాష్ట్రంగా రికార్డ్



ఢిల్లీః దేశంలో యూనిఫాం సివిల్ కోడ్‌ని అమలు చేసిన మొదటి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ అవతరించనుంది. రాష్ట్రంలో సోమవారం నుంచి యూసీసీ అమలులోకి రానుందని సీఎం పుష్కర్‌సింగ్ ధామి తెలిపారు. పౌరులందరికీ సమాన హక్కులు, బాధ్యతలు ఉండేలా సమాజంలో ఏకరూపతను తీసుకురావడానికి ఈ చట్టాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు. యూసీసీ అమలుకు అన్ని సన్నాహాలు పూర్తయ్యాయని, దీనికి సంబంధించిన నిబంధనలు ఆమోదం పొందడంతో పాటు సంబంధిత అధికారులకు శిక్షణ ఇచ్చామని స్పష్టం చేశారు. యూసీసీ కోసం అభివృద్ధి చేసిన ఆన్‌లైన్ పోర్టల్ మాక్ డ్రిల్ విజయవంతంగా ...మిగతా 2లో

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఢిల్లీః దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఊరూవాడా, పల్లెపట్నం, జిల్లారాష్ట్రం.. ఇలా దేశమంతా త్రివర్ణ పతాక రెపరెపలతో భారతీయత సంతరించుకుంది. దేశ భక్తి గీతాలాపనలతో దేశభక్తి మార్మోగింది. గణతంత్ర వేడుకల సందర్భంగా ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని తీసుకురావడం ఈసారి ప్రత్యేకత. వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర మంత్రులు, అధికారులు, ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే ఇతివృత్తంతో ఈసారి కవాతులో పాల్గొనే శకటాలకు రూపకల్పన చేశారు. కర్తవ్య పథ్‌పై కొనసాగిన కవాతుపై హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు 9 కిలోమీటర్ల మేర రిపబ్లిక్ డే పరేడ్ ఏర్పాటు చేశారు.

రాష్ట్రపతి ముర్ము త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత. 31 రాష్ట్రాల శకటాలనుప్రదర్శించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన శకటాలను అక్కడికి వచ్చిన అతిథులతో పాటు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వాటిల్లో బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీబ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. లైట్ స్పెషలిస్ట్ వెహికల్, బజరంగ్, వెహికల్ మౌంటెడ్ ఇన్ఫాంట్రీ మోర్టార్ సిస్టమ్, ఐరావత్ ఉన్నాయి. కవాతులో 'నందిఘోష్', క్విక్ రియాక్షన్ ఫోర్స్ వెహికల్ (హెవీ), 'త్రిపురాంతక', ఆత్మనిర్భర్ భారత్ చొరవ కింద అభివృద్ధి చేసిన క్విక్ రియాక్షన్ ఫోర్స్ వెహికల్ (మీడియం) కూడా ఉన్నాయి. అలాగే యూపీ నుంచి వచ్చిన మహా కుంభమేళ శకటం..మధ్యప్రదేశ్ కు చెందిన 'రాజ్యాంగ' శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి పలువురి ప్రశంసలందుకున్నాయి. ఈ సారి తెలంగాణ శకటం లేకపోవడం గమనార్హం.

**ప్రధాన ఆకర్షణగా నారీశక్తి కవాతు..**

కవాతులో నారీశక్తి ప్రధాన ఆకర్షణగా మారింది. దేశ చరిత్రలో తొలిసారిగా వందమంది మహిళలు కర్తవ్యపథ్‌లో పరేడ్ ను ప్రారంభించారు. శంఖం, నాదస్వరం, నగాడ వంటి సంప్రదాయ సంగీత వాయిద్యాలను వాయిస్తూ కవాతు నిర్వహించారు. త్రివిధ దళాల్లో నారీ శక్తికి ప్రాతినిధ్యం వహిస్తూ మహిళా అధికారులు లెఫ్టినెంట్ కర్నల్ రవీందర్జీత్ రంధావా, లెఫ్టినెంట్ కమాండర్ మణి అగర్వాల్, ఫ్లైట్ లెఫ్టినెంట్ రుచి సాహ్, కెప్టెన్ సంధ్యా మహ్లా దీనిలో పాల్గొన్నారు. 'నారీ శక్తి' బలం, పరాక్రమాన్ని సూచిస్తూ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కవాతుకు మహిళా శాస్త్రవేత్త సునీతా జెనా నాయకత్వం వహించారు. అధునాతన రక్షణ సాంకేతికతల ద్వారా దేశ భద్రతను బలోపేతం చేయడంలో అతివలు అందించిన కీలకమైన సహకారాన్ని అందులో ప్రదర్శించారు. అసిస్టెంట్ కమాండెంట్ ఐశ్వర్య జాయ్ నేతృత్వంలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్సుకు చెందిన 148 మంది సభ్యుల మహిళా బృందం, డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఆదిత్య నేతృత్వంలోని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ బృందం పరేడ్‌ల్లో పాల్గొన్నాయి. సుమారు 15మంది మహిళా పైలట్ల బృందం పాల్గొని వివిధ విన్యాసాలు చేయడం దేశానికే గర్వకారణమన్న వ్యాఖ్యానాలు వినిపించాయి.

# రైతుకు వెన్నుదన్ను ప్రజా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. యువత సాధికారత కోసం యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ ఏర్పాటు చేశామనీ, దీంతో వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నెముక అనీ, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని 25 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం కర్షకులకు రైతు భరోసా అందిస్తుందనీ, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సన్న రకం బియ్యానికి రూ.500 బోనస్ అందించామన్నారు. 2024 వానాకాలంలో 1.59 కోట్ల టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేశామన్నారు.

ఉచిత బస్సు రవాణాతో మహిళలకు ఇప్పటి వరకు రూ.4500 కోట్లు ఆదా అయిందని వెల్లడించారు. గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకున్న పేదలకు ఉచిత కరంటు ఇస్తున్నామని వెల్లడించారు. యువత సాధికారత కోసం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశామనీ, తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామనీ ఇందులో భాగంగా అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామని వెల్లడించారు. ప్రజలకు పాలనను అత్యంత చేరువ చేశామనీ, రాష్ట్రంలోని అర్హులైన ప్రతీ పేద వ్యక్తికీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని వెల్లడించారు.

# వాఘా సరిహద్దులో బీటింగ్ రిట్రీట్

ఢిల్లీ : ఏటా గణతంత్ర దినోత్సవ వేళ పంజాబ్లోని అట్టారీ వాఘా సరిహద్దులో నిర్వహించే భారత్-పాకిస్తాన్ దేశాల సైనిక బలగాల బీటింగ్ రిట్రీట్ ప్రదర్శన భావోద్వేగంగా సాగింది. ఇరుదేశాల సైనికులు సరిహద్దు వద్ద నిర్వహించిన ఈ ప్రదర్శనకు రెండు దేశాలకు చెందిన వేలాది మంది పౌరులు పాల్గొని ఉత్సాహంగా తిలకించారు. రెండు దేశాల సైనికులు, పౌరులు తమ దేశాలకు మద్ధతుగా నిర్వహించిన నినాదాలతో సరిహద్దులు ప్రతిధ్వనించాయి. బీటింగ్ రిట్రీట్ కార్యక్రమంలో భాగంగా బీఎస్ఎఫ్ జవాన్లు , పాక్ రేంజర్లు బోర్డర్ సైనికుల కవాతులో పోటీ పడి మరి కదం తొక్కడం అందరిని ఆకట్టుకుంది. స భారత సైనికుల శక్తిని, పౌరుషాన్ని ఈ ప్రదర్శన కళ్లకు కట్టింది. బీటింగ్ రిట్రీట్ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కూడా అందరిని ఆకట్టుకున్నాయి.

# ఇందిరమ్మ ఇండ్లకు నిధులెట్లియ్యరో చూస్తం

(మొదటి పేజీ తరువాయి)

పథకాలకు వారి పేర్లు ఎందుకు పెట్టారన్నారు. వీళ్లేమైనా దేశం కోసం ప్రాణత్యాగం చేశారా ? తెలంగాణ నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు ఒక్క రూపాయైనా కేంద్రం నుంచి అదనంగా తీసుకొచ్చారా ? అని ప్రశ్నించారు. కేంద్రం ఇచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పథకాలకు మళ్లిస్తున్నాయనీ గతంలో నేను నిలదీయడం వల్ల వరంగల్, కరీంనగర్ స్మార్ట్‌సిటీలకు నిధులను గత ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. ఇకపై కేంద్ర నిధులతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులపై సీఎంతో పాటు ప్రధానమంత్రి మోదీ ఫోటో తప్పకుండా ఉండాల్సిందేననీ, లేకపోతే ఆయా రాష్ట్ర పథకాలకు నిధులు ఇవ్వబోమంటూ కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం పై వ్యాఖ్యలు చేశారు.

# ప్రజాకాంక్షలు నెరవేర్చడానికి నిరంతర కృషి

(మొదటి పేజీ తరువాయి)




ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించి 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ.11.80 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామనీ, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ఎంతో మంది పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని వ్యాఖ్యానించారు.

రైతు కూలీలు ప్రభుత్వ అండ కోరుకుంటున్నారనీ అందుకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద పేద వ్యవసాయ రైతులకు రూ.12 వేలు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. పదేళ్ల తరువాత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామనీ దీంతో గూడు లేని పేదలకు నీడ లభిస్తుందన్నారు. భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం...రైతుకు కాంగ్రెస్‌కు ఉందన్నారు. రైతులకు ఉచిత కరంటు ఇచ్చే పథకాన్ని ముందుగా అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేననీ, దేశమంతటా రైతులకు రుణమాఫీ చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. అప్పట్లో ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారనీ, ఇప్పుడు రైతులకు ఒకే విడతలో రూ.2 లక్షల వరకూ రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. దాదాపు 25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు వేశామనీ, ఆదివారం అర్ధరాత్రి దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని సీఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదనీ, రేషన్ కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్నబియ్యం ఇస్తామని వెల్లడించారు.

గతంలో ఏదైనా కావాలంటే ఎవరైనా ఫామ్‌హౌస్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదనీ, ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల ముందుకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తోందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుందనీ, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎప్పటికీ మాట తప్పదని స్పష్టం చేశారు. తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ చెప్పారు....ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉండి పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయలేదనీ, రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలిందన్నారు. ప్రతిపక్ష నేత శాసనసభకు రాని దుస్థితి నెలకొందనీ, దీన్ని ఏమనాలి ? ప్రతిపక్ష నేతగా బాధ్యత నిర్వర్తించనప్పుడు ఆ పదవి ఎందుకు ? అని ప్రశ్నించారు. మనం ఎన్నుకున్న సర్పంచ్ గ్రామంలో లేకుంటే పరిస్థితి ఎలా ఉంటుంది ? ప్రాజెక్టుల కోసం భూ సేకరణ చేస్తే దురుద్దేశంతో ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. మన ప్రజలకు ఉపాధి కోసం పరిశ్రమలు తేవాలని భావించాను.

మాయమాటలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలను అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నా సోదరులు ప్రజా సేవ చేస్తుంటే ఏ పదవి ఉందని ప్రశ్నిస్తున్నారనీ, కేసీఆర్ కుటుంబంలా మా ఇంట్లో అందరూ పదవులు పొందలేదని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబంలా మా ఇంట్లో అందరూ పదవులు పొందేలేదు. సోదరులు, బంధువులు, అందరికీ పదవులు ఇస్తేనా మంచిదా ? కుటుంబమంతటికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# సందడిగా ఎట్ హోం..

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితర రాజకీయ, క్రీడా, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ దంపతులు అతిథులను సాదరంగా ఆహ్వానించారు.తేనీటి విందు అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ రెడ్డి ఆహూతులకు సన్మానం చేశారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ప్రజాస్వామ్యంపై గౌరవం లేదు : మంత్రి**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ప్రజాస్వామ్యంపై గౌరవం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ నిర్వహించిన ఎట్ హోం కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై ఆయన పై విధంగా వ్యాఖ్యానించారు. దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజైన గవర్నర్ ప్రముఖులకు విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందనీ, మర్యాదపూర్వకంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఆహ్వానించినప్పటికీ హాజరు కాకపోవడం వారు ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు.

**వేడుకగా గణతంత్ర దినోత్సవం..**

రాష్ట్రవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయమైన గాంధీభవన్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, శాసనసభ ఆవరణలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

# ఉత్తరాఖండ్‌లో యూసీసీ అమలు

(మొదటి పేజీ తరువాయి)

పూర్తయిందని తెలిపారు.దేశాన్ని అభివృద్ధి చెందిన, స్వావలంబన కలిగిన దేశంగా మార్చేందుకు ప్రధాని చేస్తున్న గొప్ప ప్రయత్నమే యూసీసీ అని కొనియాడారు. సీఎం ధామి చీఫ్ సేవక్ సదన్లో యూసీసీ పోర్టల్‌ను ప్రారంభించారు. కాగా, యూసీసీ అమలుపై 2022లో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రంజనా ప్రకాష్ దేశాయ్ అధ్యక్షతన నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ 2024 ఫిబ్రవరి 2న ప్రభుత్వానికి ముసాయిదా నివేదికను సమర్పించింది. ఈ క్రమంలో అదే ఏడాది మార్చి 8న అసెంబ్లీ ఆమోదించగా 12వ తేదీన రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీంతో అప్పటి నుంచి అమలు ప్రక్రియను పరిశీలించిన ప్రభుత్వం తాజాగా అమలులోకి తీసుకొచ్చేందుకు సిద్ధమైంది.

# 30 నుంచి హార్టికల్చర్ మేళా



(మొదటి పేజీ తరువాయి)

సిస్టమ్ వంటి కొత్త పద్ధతులను షోలో ప్రదర్శిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఏపీ, కోల్‌కతా, ఢిల్లీ, హర్యానా, ముంబై, బెంగళూరు, పూణే, షిర్డీ, కడియం, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ప్లాంట్లలో 150 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మెడిసినల్, కిచెన్, అవుట్‌డోర్, బల్బ్స్, సీడ్, సీడ్ లింక్స్, ఇండోర్, ఆడినియం, బోన్సాయ్, క్రీఫర్స్, ఫ్లవర్స్, ఇంపోర్టెడ్ ప్లాంట్స్ ప్రదర్శన ఉంటుందని ఈ సందర్భంగా ఖలీద్ బాషా వెల్లడించారు.

# బాలకృష్ణకు కిషన్ రెడ్డి అభినందన

(మొదటి పేజీ తరువాయి)

ఆయన నివాసం సందర్శకులతో రద్దీగా మారింది. ఆదివారం ఉదయం నుంచి ప్రముఖులు ఆయన నివాసానికి వచ్చి స్వయంగా అభినందిస్తున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.. జూబ్లీహిల్స్‌లోని బాలకృష్ణ నివాసానికి వెళ్లారు. ప్రతిష్ఠాత్మక పద్మ భూషణ్ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఆయనను అభినందించారు. బాలయ్య తెలుగు చిత్రపరిశ్రమకు విశేష సేవలు అందించారని, అందుకే ఈ విశిష్ట పురస్కారం ఆయనను వరించిందని కిషన్ రెడ్డి కొనియాడారు. బాలకృష్ణ తిరుగులేని నటుడు అనే విషయం పక్కనబెడితే... ప్రజలకు అందిస్తున్న సేవలకుగాను పద్మభూషణ్ అందుకునేందుకు మరింత అర్హుడని పేర్కొన్నారు.



కాగా, బాలయ్యను ఆయన నివాసంలో కిషన్ రెడ్డి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణతో కిషన్‌రెడ్డి ఏకాంతంగా మాట్లాడారు. అయితే, ఈ భేటీలో రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికలు, త్వరలో రానున్న లోకల్ ఎన్నికలపై కూడా కూటమి తరఫునా వారు చర్చించినట్లు తెలుస్తోంది.

సినీ రంగంలో విశేష రీతిలో విజయాలు అందుకుంటూ, అటు రాజకీయ రంగంలోనూ, మరోవైపు సామాజిక సేవా దృక్పథంలోనూ తనదైన రీతిలో ముందుకు వెళుతున్న నందమూరి బాలకృష్ణను పద్మభూషణ్ పురస్కారం వరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బాలకృష్ణ స్పందించారు.

తనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు పద్మ అవార్డు ప్రకటించగానే, ఎంతోమంది స్పందించి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారని, వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వివరించారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో పాలుపంచుకున్న సహచర నటీనటులు, టెక్నీషియన్లు, ప్రొడ్యూసర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, కుటుంబసభ్యులు, యావత్ సినీ రంగానికి మొత్తం కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఆయన వెల్లడించారు.

ముఖ్యంగా, ఈ సందర్భంగా అభిమానులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. నా వెన్నంటే ఉండి, అనుక్షణం ప్రోత్సహిస్తున్న అభిమానులకు, నాపై అమితమైన ఆదరాభిమానాలు ప్రదర్శిస్తున్న ప్రేక్షకులకు ఎప్పటికీ రుణపడి ఉంటాను అని బాలకృష్ణ తెలిపారు. ఇక, ఇతర పద్మ అవార్డు గ్రహీతలందరికీ కూడా అభినందనలు తెలియజేస్తున్నానని బాలకృష్ణ వెల్లడించారు.

# హుస్సేన్ సాగర్లో మంటలు

హైదరాబాద్, జనవరి 26 (మనం న్యూస్)ః నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో భరతమాత మహా హారతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. పటాకుల పేలుళ్లలో హుస్సేన్ సాగర్లో రెండు పడవల్లో నిప్పంటుకుని మంటలు వ్యాపించాయి. బోట్ల దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే ప్రమాద సమయంలో పడవల్లో 15 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం నుంచి క్షేమంగా వారంతా బయటపడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్రెడ్డి, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, బీజేపీ ఎంపీలు, ప్రముఖులు పాల్గొన్నారు.ఏడేళ్లుగా భరతమాతకు హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు.



## కోర్టుకెక్కిన కోడిపుంజు కయ్యం..

# కొయ్యను.. కొయ్యనియ్యను..



- **కాపాడ్తెందుకే కొనుక్కున్నాను.. ప్రేమగా పెంచుకుంటానన్న ఆసామి రామకృష్ణ**

హైదరాబాద్, జనవరి 26(మనంన్యూస్)ః ఇక అస్సలు ముచ్చట చెప్తా వినుండ్రి.. సంక్రాంతికి కోడి పుంజుల పోటీలు ఆంధ్రలో సర్వసాధారణం. కానీ, హైదరాబాద్‌లోని మొయినాబాద్ అజీజ్ నగర్‌కు చెందిన పోచయ్య తోటలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ఎస్ఓటి పోలీసులు రైడ్ చేసి 8 మందిని అరెస్ట్ చేశారు. పది వేల నగదు, 12 కోడి కత్తులు, బైకులు, సెల్ ఫోనులు సీజ్ చేశారు. ఇంత వరకూ బాగానే ఉంది కానీ, తాము తెచ్చిన కోడి పుంజును ఏం చేయాలంటూ దాన్ని ఉప్పరపల్లి కోర్టులో న్యాయమూర్తి ఎదుట ప్రవేశ పెట్టారు. విచారణ జరిపిన న్యాయమూర్తి ఆ కోడి పుంజును వేలం వేయాలని ఆదేశించారు.. వేలం పాటలో గగన్ పహాడ్‌కు చెందిన రామకృష్ణ రూ. 2300 లకు ఆ పుంజును దక్కించుకున్నారు. ఆ కోడిని ఏం చేస్తావని న్యాయమూర్తి ప్రశ్నించగా నేను కొయ్యను ఎవ్వరిని కొయ్యనియ్యను.. తన బంధువుకు చెందిన ఫామ్ హౌస్‌లో పెంచునుంటానని చెప్పాడు. అంతేకాదు, కోడిని ఎవరైనా కోస్తారన్న భయంతోనే తాను వేలంలో పాల్గొని దాన్ని దక్కించుకున్నానని తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ తెలిపారు.

# మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ మృతి

- **తెలంగాణ ఉద్యమకారుడుగా, సీనియర్ జర్నలిస్ట్‌గా గుర్తింపు**
- **2024లో బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై.. కాంగ్రెస్‌లో చేరిక**
- **సత్యనారయణ మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ హరీశ్ రావు సంతాపం తెలిపారు**

హైదరాబాద్, మనం ప్రతినిధిః మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ జర్నలిస్ట్ ఆర్.సత్యనారాయణ అనారోగ్య సమస్యలతో ఆదివారం నాడు కన్నుమూశారు. సంగారెడ్డిలోని ఆయన నివాసంలో.. తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు, సన్నిహితులు ప్రకటించారు. సీనియర్ జర్నలిస్ట్‌గా ఉన్న సత్యనారాయణ.. 2007లో కరీంనగర్ పట్టభద్రుల స్థానం నుంచి ఎమ్మెల్సీగా విజయం సాధించారు. అయితే.. తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా 2008లో తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మండలి సభ్యుడిగా ఆయనకు అవకాశం వచ్చింది. అయితే.. 2024లో బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి.. ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**రేవంత్ రెడ్డి,కేసీఆర్‌ల సంతాపం..**

మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ జర్నలిస్ట్ ఆర్.సత్యనారాయణ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌లు సంతాపం వ్యక్తం చేశారు. జర్నలిస్టుగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, శాసనమండలి సభ్యులుగా సత్యనారాయణ చేసిన సేవలు తెలంగాణ సమాజం మరిచిపోలేనివన్నారు. వారి కుటుంబ సభ్యులకు రేవంత్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఓపెన్ వర్సిటీ విద్యార్థులకూ ఫీజు రీఇంబర్స్‌మెంట్స్

(మొదటి పేజీ తరువాయి)

ఖాళీల భర్తీని చేపట్టి పటిష్ట పరుస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే అన్ని విశ్వవిద్యలయల్లోని ఖాళీలను భర్తీ చేయడానికి విదివిధానాలను రూపొందించడానికే ప్రొ. చక్రపాణి నేతృత్వంలో కమిటీని వేశామన్నారు. సీనియర్ ప్రొఫెసర్ల సేవలను ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రొఫెస్సర్ల పదవీ విరమణ వయస్సును 65 సంవత్సరాలకు పెంచే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని ఆయా వర్గాల్లో నిష్ణాతులను వీసీలుగా నియమించామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలకు అమలు అవుతున్న మాదిరిగానే అంబేద్కర్ విశ్వవిద్యాయంలో అభ్యసించే విద్యార్థులకూ ఫీజు రీ ఇమ్బర్స్మెంట్ కార్యక్రమాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సీఎం గ్రాడ్యుఏషన్ స్కీం కింద లక్ష మంది దళిత, పేద విద్యార్థులను ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దే అంశాన్ని కూడా పరిశీలిస్తామని ఆయన వెల్లడించారు. గత 10 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థను రాష్ట్రంలో నిర్వీర్యం చేశారని రానున్న రోజుల్లో కార్పొరేట్ విద్యా సంస్థల నుంచి ఎంత ఒత్తిడి ఉన్నా ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో మరో 10 సంవత్సరాలు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని పేర్కొన్నారు.

రాష్ట్రాల హక్కులను కాలరాయడానికి కేంద్రం కుట్ర చేస్తోందని ఇది మంచి పరిణామం కాదన్నారు. కేంద్రం పరిధిలోని యూజీసీ ద్వారా చట్టాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రాల పరిధిలో జరిగే వీసీల నియామకాన్ని కేంద్రం లాగేసుకొని వాళ్ళే వీసీలను నియమించేలా మార్గదర్శకాలు రూపొందించి డ్రాఫ్ట్ ను రాష్ట్రాలకు పంపారని దీన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే రెండు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడానని అవసరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎంతో కూడా మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభలో, రాష్ట్రంలో ఉన్న మేధావులు కూడా కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించాలని అభిప్రాయపడ్డారు. పద్మ అవార్డుల్లో సైతం తెలంగాణకు అన్యాయం జరిగిందని, గద్దర్, జయధీర్, గోరెటి వెంకన్న, అందెశ్రీ వంటి ప్రముఖుల పేర్లను తెలంగాణ ప్రభుత్వం పంపినా కేంద్రం పట్టించుకోలేదన్నారు. మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడాన్ని తమ ప్రభుత్వం స్వాగతిస్తున్నట్లు చెప్పారు. అనంతరం అంబేద్కర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆప్రొఫెసర్ చక్రపాణి మాట్లాడుతూ.. అంబేద్కర్ వర్సీటిలో.. నాడు కోట్ల విజయ భాస్కర్ రెడ్డి.. సీఎం హోదాలో అడుగుపెడితే.. నేడు, 30 ఏళ్ల తర్వాత సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి.. యూనివర్సిటీలో అడుగు పెట్టారన్నారు. ఇది తమకు శుభ సూచకమన్నారు.

రాష్ట్రంలోని ఏ యూనివర్సిటీకి తక్కువ కాకుండా అన్ని కోర్సులు అంబేద్కర్ వర్సిటీలో అందిస్తున్నామని, ఇటీవలే పీఎం - ఉషా నిధుల కింద యూజీసీ నుంచి 20 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని అందులో భాగంగా దాదాపు రూ. 10 కోట్ల నిధులతో ఏర్పాటు చేయబోతున్న డిజిటల్ రీసోర్స్ సెంటర్‌కు.. నేడు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. ఈ సెంటర్ ద్వారా భవిష్యత్తులో అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాఠ్యాంశాలను, బోధనను, ఇతర విద్యార్థి సేవలను ఆన్లైన్, ఆఫ్లైన్ పద్ధతుల ద్వారా డిజిటల్ కంటెంట్ రూపంలో అందజేస్తామన్నారు. సెంట్రల్ ఇన్స్టుమెంటేషన్ సెంటర్ దాదాపు రూ. 3 కోట్ల వ్యయంతో కొత్త ప్రయోగశాలలను నిర్మించనున్నట్లు, దీనికిగాను యూజీసీ పీఎం ఉషా స్కీం కింద ఆర్థిక సాయం అందజేస్తుందని వెల్లడించారు. తెలంగాణ గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఆధునిక నైపుణ్యాలలో శిక్షణను ఇవ్వడానికి, కనీసం ప్రతి ఏడాది 10 వేల మంది నిపుణులను అందించడానికి ఒక ప్రత్యేక పూర్తి స్థాయి నైపుణ్య శిక్షణా సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఈ ఆలోచన రేవంత్ రెడ్డి మానస పుత్రిక అని వెల్లడించారు. విశ్వవిద్యాలయంలో రాత్రింభవళ్లు పనిచేస్తున్న (ఎలక్ట్రిషన్స్, ప్లంబర్లు, కార్పెంటర్‌కు గృహ సముదాయాన్ని నిర్మించాలని యూనివర్సిటీ సంకల్పించిందన్నారు. అ నిర్మానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నత విద్యా కార్యదర్శి డా.యోగితా రాణా, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.వి. బాలకృష్ణా రెడ్డి, రిజిస్ట్రార్ డా. ఎల్వీకే రెడ్డి, ప్రొ. హరగోపాల్, మాజీ వీసీలు, పలువురు ప్రొఫెసర్లు పలు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అవిశ్రాంత పోరాట యోధుడు మంద కృష్ణ మాదిగ

**అణగారిన కులాల అభ్యున్నతి కోసం ఎమ్మార్పీఎస్ స్థాపన**

**30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణకై పోరాటం**

**చిన్నారులు ఉచిత వైద్యం, వికలాంగుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు**

**రంగారెడ్డి, జనవరి 26(మనం న్యూస్):** అణగారిన కులాల అభ్యున్నతి కోసం ఆ విశ్రాంత పోరాటాలు చేసి దళితుల గొంతుకై నిలిచిన పోరాటయోధుడు మందకృష్ణ మాదిగ. సామాజిక సమస్యలపై చిన్నారుల హృదయ జబ్బుల కొరకై ఉచిత వైద్యం వికలాంగుల హక్కుల కోసం అనేక ఉద్యమాలను చేపట్టిన మహనీయుడు మందకృష్ణ మాదిగ. వరంగల్ జిల్లా శాయంపేట గ్రామంలో కొమురయ్య, కొమరమ్మ దంపతులకు 1965 జులై 7న మంద కృష్ణ జన్మించారు. మందకృష్ణకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. 1980వ దశకంలో విద్యార్థి దశలోనే కులవివక్షపై పోరాటం ప్రారంభిం చారు. కొంతకాలం అప్పటి పీపుల్స్ వార్లో పనిచేశారు. ఆ తర్వాత అందులోంచి బయటికి వచ్చి దళిత ఉద్యమ కారుడిగా మారారు. ఎస్సీ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం కేటగిరీ రిజర్వేషన్లను విభజించాలని, దళితుల్లో అత్యంత వెనుకబడిన కులాలకు న్యాయం చేయాలనే డిమాండ్ తో 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమి తిని స్థాపించారు. 1997లో నారావారిపల్లె నుంచి హైద రాబాద్ వరకు 50 రోజుల పాటు సుమారు 1,052 కిలో మీటర్లు మహాపాదయాత్ర చేశారు. 2007 మేలో నిరవ ధిక నిరాహార దీక్ష చేశారు. మూడు దశాబ్దాలు పోరాడి ఎస్సీ వర్గీకరణను సాధించిన గణుడు మంద కృష్ణ మాదిగ. మూడు దశాబ్దాలుగా అణగారిన వర్గాల కోసం మేము నిర్వహిస్తున్న ఉద్యమంలో న్యాయం ఉందని కేంద్ర పద్మశ్రీ అవార్డు రుజువు. ఎస్సీ రిజర్వేషన్ల సాధన పేరుతో జరిగిన పోరాటాలు మానవతా దృక్పథంలో జరిగాయి. గుండె జబ్బులు



ఉన్న పిల్లలు, వికలాంగులు, వితంతువులు, వృద్ధులు మరియు ఇతర వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగినా... మేము వారికి అండగా నిలుస్తాము. మా పోరాటాలను గుర్తించినందుకు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ మరియు కేంద్ర హోంమంత్రి అమిత్లకు ధన్యవాదాలు. ఈ అవార్డు ప్రకటన నా బాధ్యతను మరింత పెంచింది. నా ధర్మాన్ని గుర్తు చేసింది.గత ఆగస్టులో సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దాని అమలు కోసం ఆయన రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నారు. 2004లో, పేద కుటుంబాల నుండి గుండె జబ్బుతో బాధపడుతున్న పిల్లలను ఆదుకోవడానికి పిల్లలతో కలిసి హైదరాబాద్లో భారీ ర్యాలీ జరిగింది. ప్రభుత్వం 2004 ఆగస్టులో రాష్ట్రవ్యాప్తంగా వైద్య శిబిరాలను నిర్వహించడం ద్వారా స్పందించింది. గుండె జబ్బుతో బాధపడుతున్న 5,500 మంది పిల్లలను గుర్తించి వారికి ఉచిత చికిత్స అందించాలని నిర్ణయించింది. 2007లో, వికలాంగుల కోసం మంద కృష్ణ నిజాం కళాశాల మైదానంలో మహాగర్జన జరిగింది. ప్రభుత్వం వారికి పెన్షన్ పథకాన్ని ప్రకటించింది. వృద్ధులు మరియు వితంతువుల తరపున మంద కృష్ణ ఉద్యమాలను నిర్వహించారు.

## విద్యార్థులకు స్వతంత్ర సమరయోధుల గురించి తెలపాలి



**● మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు**

చేవెళ్ల, జనవరి 26(మనం న్యూస్): విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల గురించి ఉపాధ్యాయులు తెలియజేయాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడా పోటీల్లో నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 100 బహుమతులను తన వంతు సహాయంగా పాఠశాల ఉపాధ్యాయులకు చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ అందజేశారు. చేవెళ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

చేవెళ్ల, జనవరి 26(మనం న్యూస్): చేవెళ్ల మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల ముందు మువ్వెన్నల జెండా పతాకంను ఎగురవేశారు. జాతీయ పతాకంను ఎగురవేసి జనగణమన గీతం ఆలపించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కాలె యాదయ్య, రెవెన్యూ డివిజన్ కార్యాలయంపై ఆర్డీవో చంద్రకళ, ఏసీపీ కార్యాలయంపై ఏసీపీ కిషన్, తహశీల్దార్ కార్యాలయంపై తహసీల్దర్ కృష్ణయ్య, మండల పరిషత్ ఎంపిడివో హిమబిందు, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, చేవెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంపై ప్రత్యేకాధికారి , వ్యవసాయ సహాయ సంచాలకు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఎస్టీవో, సీడీపీవో, ఏరియా



ఆసుపత్రి, గ్రామ పంచాయతీ. పశుసంవర్ధశాఖ, పోలీస్ స్టేషన్ తదితర కార్యాలయాల ఆవరణలో ఆయా శాఖ అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ, ప్రవైట్ పాఠశాలలు, కళాశాల్లో మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. మండల అంబెద్కర్ యువజన సంఘం కార్యాలయం ముందు అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంపై మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి లు ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహనీయుల అడుగుజాడల్లో నడిచినప్పుడే వారికి ఘనమైన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**● జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

రంగారెడ్డి, జనవరి 26 (మనం న్యూస్): 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం యందు నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నగర పరిధిలోని వివిధ కాలానీలలో నిర్వహించిన వేడుకలలో పాల్గొని ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం అన్నారు. ప్రతి పౌరుడికి రాజ్యాంగం ద్వారా ప్రాథమిక హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటు ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని చెప్పిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. నేడు ఆయన రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 ఏళ్లు గడిచాయని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి తో సుదీర్ఘ పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొల్తూరి మహేష్, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,ఏనుగుమనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, మహిళాఅధ్యక్షురాలు నిర్మల,యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, బాలరాజు, నరసింహ,శ్రీనివాస్ రెడ్డి,బుల్లెట్ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మహనీయుల జీవితాలను తెలుసుకోవాలి

**● డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి**



చేవెళ్ల జనవరి 26 (మనం న్యూస్): మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు మెహరున్నీసా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, వ్యూహ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగరవేసి జాతీయగీతం ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... విద్యార్థులకు స్వతంత్ర పోరాటయోధుల గురించి వివరించారు. విద్యతోపాటు ఆటపాటలు కూడా విద్యార్థులకు ఎంతో ముఖ్యమని వెల్లడించారు. అనంతరం పాఠశాల ఆవరణలో పిల్లలు కూర్చోడానికి ఫ్లోర్ మాట్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చదువులో మరియు ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం పిఈటి నాగ సంధ్య కల్చరల్ టీచర్ సునీత ప్రవీణ ఇతర అధ్యాపకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రినేత్ర , కాసుల ఆనంద్ గౌడ్, సందీప్,ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దశల వారీగా సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అర్హులకు అందజేస్తాం

**● చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

చేవెళ్ల, జనవరి 26(మనం న్యూస్): దశల వారీగా ప్రతి ఒక్కరికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అర్హులకు అందజేస్తామని



చేవెళ్ల ఎమ్మెల్యే కా లె యాదయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు పథకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. లబ్దిదారులకు సంక్షేమ పథకాల దృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందజేస్తామని, ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమకు పథకాలు రాలేవని ఎవరూ బాదపడొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ. తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబింధు, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, పంచాయతీ కార్యదర్శి వాసవి, మాజీ సర్పంచ్లు రాజశేఖర్, నర్సింలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి తదితరులున్నారు.

## అనిషా ఎంక్లేవే లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కీసర, జనవరి 26(మనం న్యూస్): కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ లోని 6వ వార్డ్ అనిషా ఎంక్లేవే వెల్ఫేర్ అసోసియేషన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 74 వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాలనీ అధ్యక్షులు బీరం సాంబ శివ రెడ్డి కాలనీ వాసులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాలనీ వాసులందిరికి 74 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కుల మతలకు అతితంగా జరుపుకునే ఈ పండుగని విజయవంతం చేసినందుకు అందరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యులు మువ్వా త్రినాథ్, బీరం రాజ్ కుమార్, షేక్ మౌలానా, ఫనీంద్ర, అరుణ్ కుమార్, యామిని, పి వెంకటేష్, వెంకట్, దిలీప్ రాథోడ్ అలాగే కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## మలక్ పేట్ ఆర్టిఏ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు




రంగారెడ్డి,జనవరి 26 (మనం న్యూస్): హైదరాబాద్ ఈస్ట్ జోన్ మలక్ పేట్ ఆర్టిఏ కార్యాలయంలో ఆదివారం జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆదేశానుసారం జాతీయ రహదారి భద్రత, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, సెన్సిటిజాషన్ ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనాదారులకు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ పెట్టుకోవడం కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవడంతో పాటు ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కిష్టయ్య, ఎంవిఐలుబలరాం, రాధిక, నరేంద్ర పాల్ సింగ్, రమేష్ బాబు, ఏఎంవిఐలు: రజిని, అష్రఫ్ ఖాన్, మధుసూదన్ రెడ్డి, జాన్, పరిపాలనా అధికారులుప్రవీణ్ కుమార్, అంజుమ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైదబాద్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రంగారెడ్డి,జనవరి 26(మనం న్యూస్):** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సైదాబాద్ లో ఘనంగా నిర్వహించారు. సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు చక్రపాణి జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గంట కృష్ణ,కవేటి రవి,టి రామారావు,సంతోష్,మురళీధర్,శివ,శ్రవణ్ కుమార్,కపిల్,సూరి, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్క్లబ్లో ఘనంగా గణతంత్ర్య వేడుకలు

**● జెండాను ఆవిష్కరించిన మల్కాజ్గిరి ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసరావు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు మాదవిలత**

హైదరాబాద్, మనం ప్రతినిధి : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్కాజ్గిరి ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసరావు...ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు మాదవిలత, శివశంకర్,ఎస్సైలు చీరంజీవి, రఘురాముడు, ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, చిత్రపటాలకు పుష్పాలు చల్లి నివాళులు అర్పించారు. ఏసీపీతో పాటు పోలీస్ ఇన్స్పెక్టర్స్ అందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నేడు.. అమల్లోకి తీసుకువచ్చిన రోజు అని ఏసీపీ పేర్కొన్నారు. 76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్లో పండుగ వాతవరణం నెలకొంది. స్థానికులతో పాటు దేశ, రాష్ట్ర ప్రజలందరికి పలువురు సీనియర్ జర్నలిస్టులు కోడికంటి శ్రీనివాస్, డి. వెంకట్రామిరెడ్డి, కే. నరోత్తంరెడ్డి, మండువ శ్రీశైలం, రాం ప్రసాద్ శర్మ, పల్లా మహేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కంచు శ్రీనివాస్, యాదగిరి గౌడ్, మాదిరాజు సురేష్, సాగర్, నర్సింహ్మారెడ్డి, శివాజీలు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు



సామాజిక కార్యకర్తలు, పలు పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం నగర్ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**● సాయిరాం నగర్ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

రంగారెడ్డి, జనవరి 26(మనం న్యూస్): 76 వ గణతంత్ర దినోత్సవాన్ని సాయిరాం నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని పార్క్ స్థలం ఓపెనింగ్ తో బీజేపీ స్టేట్ ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ నాయకులు శ్రీ చింతల సురేందర్ యాదవ్ గ జెండా ఆవిష్కరణతో వేడుకలు ఘనంగా నిర్వహించారు.



అనంతరం కాలనీ అసోసియేషన్ కి జరిగిన ఎన్నికలు కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యుల పరిచయ కార్యక్రమం కూడా ఘనంగా జరిగింది.సాయిరాం నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం.ప్రెసిడెంట్ వి రాఘవేంద్రా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జీపీ లక్ష్మి నారాయణ, జనరల్ సెక్రటరీ డి పవన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎం కళ్యాణ్ చక్రవర్తి, ట్రెజరర్ఎస్ వెంకటా చారి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ఏ శివకుమార్,ఏ తిరుపతయ్య, ఏ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.




*76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చైతన్యపురి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీ అపోలో మెడికల్ అకాడమీ నందు జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కమల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో అపోలో మెడికల్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మహేష్ యాదవ్,యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. (రంగారెడ్డి మనం న్యూస్).*

## ఆర్కే పురం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



రంగారెడ్డి, జనవరి 26(మనం న్యూస్): ఆర్కే పురం డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ కాయలయం లో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి మాజీ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయచితం శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, రామాచారి, కొండ్రు శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, శ్యాం గుప్త, కంచర్ల శేఖర్, ముచ్చింతల జగన్, మల్లేష్, శంకర్, యాదమ్మ, అనురాధ లు పాల్గొన్నారు.

## మళ్ళీ వసంతంలోకి

ఆసు మీద పోగు పోసి పోసి
ఆసుపుల్ల అయిన అమ్మ
నేత నేసీ నేసీ నేత బొమ్మ నాయిన

ఆసు పోగుల మీద
చుక్కల ముగ్గు వేసి
రంగులు అద్ది
ఇల్లు చేరిన ఇంద్రధనుస్సు

కుతకుత ఉడుకుతున్న పరమాన్నం
ముట్టుకుంటే మాసిపోయే
మగ్గం మీది నేతశిల్పం

ఒక్కొక్కటిగా దిగుతూ ఉంటే
ఇంటి నిండా ఆనంద కెరటం
ఊరంతా పూలవనం

కాలు బయట పెడితే
కొరుక్కు తినే కరోనా రాక్షసి
ఇంటి ముందు కాపుగాసినన్ని రోజులు
చీర కొనెటోడు లేక

ఊరు నిండా కలలు రాలిపోయిన దుఃఖం
ఏ దేవుని వరమో
ప్రాణభయం విరామం కోరుకున్నది

నవ్వులు వాడిపోయిన పువ్వులు
మళ్ళీ వసంతం లోకి అడుగు పెడుతున్నయి.

- గజ్జెల రామకృష్ణ
8977412795

# పరిష్కరణల పరిమళాలద్దిన 'రాళ్లపల్లి'

సాహిత్య రంగంలోనూ, సంగీత రంగంలోనూ సమపాళ్లలో ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించి కవి గాయక లోకానికి ఆదర్శపురుషుడయ్యాడాయన. ఎన్నో గ్రంథాలకు పరిష్కరణల పరిమళాలద్ది, రాగభావాల మాలికలల్లి సాహితీకళామతల్లికి సమర్పించుకున్న ఆయనే కవి, తెలుగు సాహిత్యంలో అగ్రస్థానాన నిలబడే విమర్శకుడు, మేళకర్త రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ.

పదమూడేళ్ల వయసు వచ్చేసరికే సంస్కృతాంధ్ర భాషల్లో చక్కని తర్ఫీదు ఇచ్చి ప్రాచీన సంస్కృత కావ్యాల్ని ఆయన చేత అధ్యయనం చేయించిన తండ్రి కర్నమడకల కృష్ణమాచార్యులు రాళ్లపల్లికి సాహిత్య గురువైతే, భజన కీర్తనలు పాడి అందరినీ మెప్పించే తల్లి అలమేలు మంగమ్మ ఆయనకు తొలి సంగీత గురువు. ఆమె వద్ద ఎన్నో కీర్తనలు ఔపాసన పట్టి సంగీతసాధనకు మెరుగులు దిద్దుకున్నారు.

మేనమామ ప్రోత్సాహంతో ఫిడేలు వాయించడంలోనూ ప్రావీణ్యత సాధించారు. మైసూరులోని బ్రహ్మతంత్ర మఠాధిపతి, శ్రీకృష్ణ బ్రహ్మతంత్ర పరకాల యతీశ్వరులు, చామనగరం రామశాస్త్రిల సాన్నిహిత్యం వల్ల సంస్కృత సాహిత్యంపై మంచి పట్టును సాధించి వెంకటాధ్వరి సంస్కృతంలో రాసిన సుభాషిత కౌస్తుభము కావ్యంలోని నూరు పద్యాలను అనువదించడంతో శర్మ తన కవితారచనకు శ్రీకారం చుట్టారు.

అప్పట్లో మైసూరు మహారాజా కాలేజీకి అధ్యక్షునిగా వుండిన కట్టమంచి రామలింగారెడ్డి ప్రోత్సాహంతో తన రచనా వ్యాసంగానికి మెరుగులు దిద్దుకున్నారు. సంస్కృతాంధ్ర కన్నడ భాషల్లో నిష్ణాతుడిగా పేరు గడించిన శర్మ ఆ భాషల్లో పలు గ్రంథాలను, కావ్యాలను వెలువరించారు. మాతృకల్లోని గ్రంథసారాన్ని సులభంగా పాఠకులకు అందించడానికి ప్రయత్నించి అనువదించిన భార్గవీ పంచవింశతి, శాలివాహన గాథాశప్తశతి, ఆరోజుల్లో మైసూరు



మహారాజు సంస్కృత కావ్యాలకు పెట్టిన పోటీలో ప్రథమ బహుమతి పొందిన చంపూ ప్రబంధ కావ్యం శ్రీ మహిశూర రాజ్యాభ్యుదయ దర్శనః, ఖండ కావ్యాలైన తారాదేవి, మీరాబాయి, విమర్శనాత్మక వ్యాస సంపుటాలైన సారస్వతాలోకము, నాటకోపన్యాసములు...

ఇత్యాది రచనలు శర్మ సాహితీ ప్రపంచంలో మణిమకుటాలుగా భాసించాయి. పదకవితాపితామహుడు అన్నమయ్య అనేక సంకీర్తనల్లోని సొబగులను లోకానికి వెదజల్లారు. అనేక ముఖ్యంగా వేమన మీద ఆయన చేసిన, చేయించిన లోతైన పరిశోధన ఆయనలోని పరిశోధనాత్మక తృష్ణకు, సామాజిక స్పృహకు మచ్చుతునకగా భావించవచ్చు. వేమనలోని బహుముఖ సామాజిక అవగాహనను అది వెలికితీయించింది.

మైసూరుకు చెందిన గానవిశారద బిడారం కృష్ణప్పదగ్గర శాస్త్రీయసంగీతంలో మెళకువలు నేర్చుకున్న శర్మ ఏడేళ్లపాటు శ్రమించి దాదాపు 300 అన్నమయ్య కీర్తనలను స్వరపరిచి సంగీత లోకానికి చేసిన సేవ అద్వితీయైనదిగా భావించవచ్చు. అందుకనే ఆయన సంగీత కళానిధి అయ్యారు. రాళ్లపల్లివారి రచనావైశిష్ట్యానికి, ఆయనలోని సామాజిక స్పృహకు మీరాబాయి ఖండకావ్యాన్నిఉదాహరణగా పేర్కొనవచ్చు. చారిత్రక అంశమైన మహాభక్తురాలు మీరాబాయి జీవితం ఈ కావ్యానికి ఇతివృత్తం. భర్త అనుమానపుసెగల్లో ఆమె జీవితం ఆహుతైతే ఒక పురుషుడి దురహంకారానికి బలైన అభాగినిగా శర్మ ఆమెను అభివర్ణించి ఒక సామాజిక రుగ్మతను వేలెత్తి చూపించి మూలానికి భిన్నంగా కావ్యాన్ని విషాదాంతంగా ముగిస్తారు. ఇక పీఠికల విషయానికొస్తే పుట్టపర్తి(ప్రబంధనాయికలు), విద్వాన్ విశ్వం (పెన్నేటిపాట) పుస్తకాలకు ఆయన రాసిన పీఠికలు పేర్కొనదగినవి. ఎన్ని సాహిత్య ప్రక్రియలు చేపట్టినా పరిష్కర్తగా పలు గ్రంథాలకు పరిష్కరణల పరిమళాలద్దిన రాళ్లపల్లి అందించిన సేవలు, శాస్త్రీయ పద్ధతిలో చేసిన విమర్శలు ఎంతో విలువైనవి. పరిశోధక ప్రపంచంలో ఎన్నో ఆలోచనల్ని రేకెత్తించాయి.

- డాక్టర్ కొత్వాలు అమరేంద్ర
9177732414

## జాగ్రత్త నేస్తమా..!



నచ్చిన ప్రతిదీ
నాకు కావాలని కలగనకు
ఎవరో ఇచ్చిన
దేనికొరకైనా ఆశపడకు

అత్యాశతో వ్యసనపడకు
దురాశతో దుఃఖపడకు
తృప్తిలేని జీవితాన్ని కోరుకోకు
అసంతృప్తిగా జీవించకు

స్వార్థంతో చిదిగిపోకు
అహంతో అలసిపోకు
అహంకారంతో కుసించిపోకు
అత్యభిమానంతో అత్యుత్సాహం కురిపించకు

ఆత్మాభిమానం దెబ్బతినే
రోజొకటొస్తే అసలు సహించకు
భరించేకొద్దీ బట్టబయలు
చేస్తుందిలోకం జాగ్రత్త నేస్తమా...!!

- వాసి జ్యోత్స్న
9866843005

## నీడైనా అంతేగా...



మనసు కాస్త
కుదుట పడితే బాగుండు
అవ్యక్త దిగులొకటి
వెంటాడుతున్నది
యుద్ధమూ లేదు
గాయాలూ లేవు
భ్రమ పూర్వక పరాజయమొకటి
వెంటాడుతున్నది!
సమూహం మధ్య నేను
ఒంటరిగా దిగులు దిగులుగా నుంచున్న



ఓదార్చే చేతుల కోసం ఎదురు చూస్తూ
నేనూ నిప్పుల మీద నడిచిన వాడినే
ఎన్నో బాధల్ని దిగమింగిన వాడినే
ఇది కష్టమో కాల పరీక్షో తెలియదు
మనసు విప్పలేక పోతున్న
శక్తి ఉడగ లేదు యుక్తి తరగ లేదు
ఒక తరాన్ని వీడి
మరో తరంలోకి పయనిస్తున్న
నమ్మదగిన మిత్రులు ఒకరొకరు
కనుమరుగై పోతుంటే కాలం కలవరపెడుతున్నది!
ఒక్కోసారి
వచ్చిన పని అయిపోయినట్లేనా అని
మనసు పదే పదే ప్రశ్నిస్తున్నట్లుంటది!
'విజయవంతం'గా అని చెప్పాలని ఉంది
చెబితే ప్రయాణం ఆగిపోతుందా?
నీడైనా అంతేగా
మనం తోడున్నంత వరకే మన వెంట!!

- కోట్ల వెంకటేశ్వర రెడ్డి
9440233261.

# బహుజన రేఖ.. మూలచుక్క

కవి, సామాజిక ఉద్యమకారుడు ఎదిరెపల్లి కాశన్న గారు రాసిన మూలచుక్క గ్రంథాన్ని పరిశీలించినట్లయితే ఇందులో 70కి పైగా కవితలతో 'సృష్టికి మూలాన్ని అంటూ కిర్రు చెప్పులతో' ముగిస్తున్నాడు కవి.. రచన అంతా బహుజనవాదం మూల కేంద్రంగా సాగుతుంది.. నిత్యం సమాజ సేవలో సాహిత్య కార్యక్రమాలతో సామాజిక కార్యక్రమాలతో అణగారిన జీవితాన్ని అనుభవించిన కాశన్న ఎదిగిన మూలాలను మరవకుండా బడుగు బలహీన వర్గాల పక్షాన ఎప్పటికప్పుడు స్పందించే సహృదయుడు.

కవిత్వంలోకి వెళ్ళితే సృష్టికి మూలాన్ని అంటూ మహిళా జీవితాన్ని చక్కగా చిక్కగా అక్షరకరించారు ఇందులో కొన్ని కవితా పంక్తులు బాహ్య ప్రపంచానికి రాకముందే భ్రూణహత్యను/ హత్యాచక్ర నుండి బయటపడిన అమరచుక్కను/ వైద్యుల కాసుల పంటను కన్నతల్లి కడుపుకోతను అంటూ సాగిన ఈ పంక్తులు ఆడబిడ్డ పుట్టేటప్పుడే ఎలా మరణిస్తుందో చెప్తున్నాడు ఈనాటి కాలంలో ఆపరేషన్ లేకుండా కాన్పులు జరగడం లేదు సాధారణ కాన్పులు కూడా ఆపరేషన్ చేస్తూ వైద్యులు అధికమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న విషయాన్ని 'వైద్యుల కాసుల పంటను/ కన్నతల్లి కడుపుకోతను' అని మొదటి కవితలోనే అందరినీ ఆలోచింపజేస్తూ మనసులను కదిలిగిస్తాడు కవి ఎదిరెపల్లి కాశన్న.

'త్యాగం ఎవరిది?' అను కవితలో తెలంగాణ సమాజాన్ని తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్ళని సూటిగా ప్రశ్నిస్తున్నారు నమ్ము మిత్రమా/ నీ కన్నీరు కృష్ణా, గోదావరి నదులై పరవళ్ళు తొక్కినవి అది అజేయం నీవు రగిలించిన పెనుమంట సబ్బండ కులాలను మేల్కొల్పింది.అదే తెలంగాణ బాట అయ్యింది అని రాస్తూనే తెలంగాణ సమాజంలో కాలకూట విషసర్పం బంగారు తెలంగాణ పేరుతో తిరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆలోచించు మిత్రమా! తెలంగాణ కోసం/కారిన నెత్తురు ఎవరిది? ప్రాజెక్టులు మింగిన భూములు ఎవరివి? త్యాగం ఎవరిది భోగం ఎవరిది? అంగి నలుగకుండా దోపిడీ ఎవరిది? అన్న కవిత్వం ద్వారా దొర పాలనను నిర్మోహమాటంగా ఎత్తిచూపారు ఈ కవితా పంక్తులు శ్రీశ్రీ రాసిన తాజ్మహల్ నిర్మాణానికి రాలెత్తిన కూలీలెవరు అనేది చదివే పాఠకులకు స్పృశిస్తుంది. 'సూత్రం తెలిసినోడు దొర' అంటూ ముఖ్యమంత్రిగా దొరగారు ఉన్నప్పుడు పరిస్థితిని కుండలు అమ్ముకో/గొర్రెలను పెంచుకో/చెట్లనుగీసుకో/బట్టలుఉతుక్కో/ఊహల ఉయ్యాలలో నిద్రపుచ్చిండు అని వ్యంగ్యంగా తెలుపుతున్నాడు.

నల్లమల్ల అడవుల్లో యురేనియం తవ్వకాలకు సంబంధించి ప్రభుత్వాలు చేస్తున్న చర్యలను వ్యతిరేకిస్తూ నల్లమల్ల కొండలపై/సామ్రాజ్యవాద కన్ను/ పచ్చని విశాల హృదయంలో డాలరు చిచ్చు/ చెంచుల గుండెలపై యురేనియం యుద్ధం అంటూ ఇది ప్రభుత్వాల కుట్రగా తెలిపారు కవి. ఉద్వేగంగా సాగుతున్న కవితల పరంపర నుంచి ఒక్కసారిగా ప్రకృతిలోకి వెళ్లి కాస్త ఉపశమనం పొందుతాడు కొల్లాపూర్ మామిడిని అను కవితని నడపడంతో నల్లమల్ల రత్న కిరీటాన్ని/పున్నమి కాసిన వెన్నెలను/కల్ల కపటమెరుగని కొల్లాపూర్ మామిడిని!నాకెన్నోరకాల పేర్లు బెనిషాన్/ ఢిల్లీ పసందు/రాణి పసందు/ తోతాబరి అంటూ పండ్ల రకాలను కొల్లాపూర్ మామిడి రుచులను తెలుపుతూ త్యాగాల గడ్డపై పుట్టిన ఎర్రటి పొద్దును/నా ఖ్యాతి ఎల్లలు దాటింది అంటూ పొగుడుతూనే గొప్పలు తప్ప కాపాడే నాథుడే లేడు దోపిడీ దళారులు చేతిలో బందీని అంటూ మళ్ళీ ఆవేదనా చెందుతున్నాడు. ఇలాంటి ఆలోచనలు చేస్తారు గనుకే ఆయనను సామాజిక ఉద్యమకారుడిగా గుర్తిస్తుంటారు.




మూలచుక్క కవితా సంపుటిలో కాశన్న గారు తమ సొంత ఊరి గురించి రాస్తున్నారు ఎర్రజెండాకు గుండెకాయ త్యాగాల చంద్రకళ బస్సు దిగగానే మా తలరాతలు రాసిన అఖండ విప్లవ జ్ఞాన జ్యోతి చూపుడు వేలుతో దర్శనమిస్తాడు నిజానికి చంద్రకళ గ్రామంలో దిగిన వెంటనే అంబేద్కర్ అందరికీ దిక్సూచిగా మార్గ నిర్దేశం చేస్తున్నట్లు కనిపిస్తాడు కానీ ప్రస్తుతం ఆ ప్రాంతంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఆ గ్రామంలో విగ్రహాలను తొలగించడం జరిగింది అటువైపు ప్రయాణిస్తుంటే ఇది చంద్రకల్యేనా అన్నట్లుగా ప్రస్తుతం అనిపిస్తుంది. మా ఊరు అనే కవితలో కష్టాలను కడ తెరిచే బొందల గడ్డ శాంతికి ప్రతిరూపమన్నాడు నిజానికి చూడండి ఒక స్మశానాన్ని శాంతికి చిహ్నంగా రూపొందించారు ఇక్కడ చక్కగా వివరించారు ఇదే పుస్తకంలో పల్లెకు కొత్త సొగసులు అంటూ కూడా మరో కవిత రాశాడు ఒకప్పుడు పల్లెటూరు ప్రపంచం కంటే అద్భుతం మసక మసక చీకట్లో వేకువ నీడలు మొదలవుతుంటే పశువుల కదలికలు మేత కొరుకుతూ శబ్దాలు చెట్లపై పక్షుల కదలికలు, సంభాషణలు అసలే జాడకు లేవు/గుడి చుట్టూ సంక్రాంతికి ఎద్దుల పండ్లు గంటల తరబడి కేరింతలో తిరిగేవి అంటూ ఇప్పుడు సైకిల్ మోటార్ మహేంద్ర ట్రాక్టర్లు కారుల కిరకిర శబ్దాలతో రోడ్లన్నీ కలవర పెడుతున్నాయి అని పల్లెకు వచ్చిన ఆధునికతను తెలుపుతున్నాడు. మరొకవిత గుణపాఠం అంటూ ఇక్కడ దొంగ స్వామీజీలను కలంతో ఏకీపారేశాడు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని దేవుని రూపం ఎత్తిన గణేశానంద తీర్థ బాధ పక్షపాతంతో ముసల మూలన పడిన తండ్రికి నయం కావాలని దర్శనానికి వెళ్లిన అభలను అవకాశమే అదునుగా మానవత్వమే మనిషి పైశాచిక ఆనందం పొందుతూ కళ్ళు మూసుకుపోయి కాటేసిండు అంటూ ఉద్రేకంతో కవిత్వాన్ని నడిపాడు. దొంగల చేతికి తాళాలు అంటూ రాసిన కవిత్వంలో సూర్యుడు ఎరుపెక్కిండు. ఎరుపులో మెరుపు తగ్గింది అంటూ ప్రారంభిస్తూ సజీవ సాక్ష్యం పరోహత్యల పరుగు పందెం కులవృత్తులకు జీవగంజిలేసే చేప పిల్లలకు సంకెళ్ళుప్రశ్నిస్తే బైండో వారు ఎదిరిస్తే రౌడీషీట్లు జీవించే హక్కు పై ఉక్కు పాదం నాడు హీరోలు నేడు విలన్లు ఎడతెగని పోరాటాలకు ఇచ్చిన బహుమానం దొంగల చేతికి తాళాలు/కలగా మిలిగిన దళిత ముఖ్యమంత్రి అంటూ తన భావాలను వ్యక్తీకరణ చేయడంలో సఫలీకృతం అవుతున్నాడు. మహాత్మ జ్యోతిబా రావు పూలే గురించి తన కవిత్వంలో ఆయనను తొలిపుద్దుగా గుర్తిస్తున్నాడు కవి. 'ఆధునిక సామాజిక విప్లవ తొలిపొద్దు చీకటిని చీల్చిన బహుజన పొద్దు మట్టి మెదల్లో జ్ఞాన విత్తనం విస్మృత ఎదలో జ్ఞానజ్యోతి బాలికల విద్యపై బాటలు పరిచిన ఆధ్యుడు మహిళల హక్కులకై పోరాడిన సమతావాది మహాత్ములకే మహాత్ముడు మనువాద సంస్కృతిపై తిరగబడిన గులాంగిరి' అంటూ జ్యోతిబాపూలే గురించి తొలి పొద్దుగా కవిత్వీకరించారు కాశన్న. త్యాగాల చరిత్ర మాది అంటూ సమాజంలోని బహుజనులందరి అందరి శ్రమను గుర్తించి ఇది బహుజనుల చరిత్ర అంటూ చాటాడు సమాజానికి సూచి శుభ్రత నేర్పి మానవ రోగాలను దూరం చేసి విలువ లేని జీవితానికి గడుపుతున్న వాని ప్రపంచానికే చవుడు మట్టి సబ్బును పరిచయం చేసిన శాస్త్రవేత్తను అంటాడు కవి. జ్ఞాన సంపన్నుడెవడైన నా ముందు దిగదుడిపే చదువుకున్నోని కంటే చాకలి మేలు అనే సామెత నా అపారమైన జ్ఞాపకశక్తికి నిదర్శనం అంటున్నాడు కవి. కమ్యూనిస్టుకే పాఠం తెలంగాణ సాయుధ పోరాట దీక్ష అంటూ కొనసాగిస్తున్నాడు. తలకొరివి పెట్టే కొడుకును కవిత రాస్తూ అసలు కుమ్మరి చేసేటువంటి కుండ యొక్క ప్రాధాన్యత ఏంటో తెలిపాడు ఆకలి తీర్చే అంబలి దుత్తగా, ఇంట్లో కూరాడుగా,భోనం కుండగా, వంటింట్లో ఒత్తుగా, పేదవాడి ఫ్రిజ్జు కుండ చేస్తున్నటువంటి సహకారం ఉపయోగం తెలుపుతున్నాడు చివరికి మనిషి మరణించినప్పుడు తలకొరివికి ఉండేది కూడా కుండనే కనుక కుండను తలకొరివి పెట్టే కొడుకుగా శీర్షిక ఎన్నుకున్నాడు. ఈ మూలచుక్క కవితా సంపుటిని కిర్రు చెప్పులతో ముగిస్తున్నాడు అందులో కవితా పంక్తులు పరిశీలిస్తే నేడు.. అద్దాలమేడ లాంటి చెప్పుల అంగడిలో/ మా నాయన చేసిన కిర్రు చెప్పులు గుర్తొస్తున్నాయి అంటున్నాడు రంగురంగుల చెప్పులు ఎన్ని చూసినా కిర్రు చెప్పు లాగా అంత గొప్పగా ఇవాల్టికి కనబడలే ఎంత వెతికినా అని అనుభవాలను నెమరు వేసుకుంటున్నాడుఈ పదకూర్పు గమనించినట్లయితే వాస్తవానికి అన్ని రకాల కులాల వాళ్ళు ఆనాడు అడవులలో ప్రధానంగా గొర్లకాపరులు మాదిగ చెప్పులు(తోలు చెప్పులు) అని కాళ్ళకు ధరించేవారు అవి కాళ్లకు రక్షణగా ఎలాంటి ముళ్లపొదలైనా తొక్కుకుంటూ వెళ్లడానికి సులువుగా దృఢంగా దూరంగా ఉండేవి. అలాంటి చెప్పులు ఇప్పుడు అద్దాలమేడలో నునుపుగా దొరుకుతున్నాయి అంటూ బాధపడుతూనే కురుమూర్తి కొండమీద ఉద్దాలుగా కొలువై వేలాది మంది నీ దీవెనలు అందుకుంటుంటే కాస్త ఆనందం కలిగిందని అనుభూతి పొందుతున్నాడు కవి. ఈ విధంగా పాఠకులను మెప్పించేలా కవిత్వం రాస్తూ చివరగా రేపటి పౌరులుగా ఈరోజు మీరు తొడిగే చెప్పులు మా ఇంటిలో పురుడు పోసుకున్న మట్టి పరిమళాలు అన్న సంగతి మర్చిపోవద్దు అని గుర్తు చేస్తున్నాడు కవి ఎదిరెపల్లి కాశన్న.

- నర్సాయిపల్లి మల్లయ్య

# గుల్జార్ కవితా పరిమళం 'గుల్మోహర్'



అనువాద ప్రక్రియతో మొదట తెలుగు సాహిత్యం వికసించింది. వ్యాస విరచిత రామాయణ భారతాలు అష్టాదశ పురాణాలు అనువదించబడి తెలుగువారిని ఎంతో రంజింపజేశాయి. ఇవే కాకుండా ఎన్నో భారతీయ భాషల్లోని సాహిత్యం తెలుగులో అనువదింపబడి తెలుగువారి మన్నన పొందింది. అదే కోవలో హిందీలో ప్రముఖ కవి గుల్జార్ రాసిన కవిత్వం తెలుగులోకి అనువదించి మనకు అందించారు వెన్నెల సత్యం. హిందీలో గుల్జార్ రాసిన కవిత్వాన్ని తెలుగులోకి నాలుగైదు పాదాల కవితలుగా అద్భుతంగా అనువదించారు సత్యం. గుల్ మొహర్ అనే పేరు పుస్తకానికి పువ్వుకు తావి అబ్బినట్లుగా ఉంది. పువ్వుల సహజ లక్షణం మృదుత్వం, పరిమళించడం.... సాహిత్యం లక్ష్యం రసానందం. ఈ గుల్మోహర్ రసానందంతో పాటు సాహిత్య పరిమళాన్ని వెదజల్లుతున్నది. ఏకబిగిన చదవించే గుణం ఈ పుస్తకానికి ఉంది. గుల్జార్ కవి..జీవితాన్ని కాచి వడబోసిన అనుభవంతో కవిత్వం రాశారు. ఆ కవిత్వాన్ని తెలుగులో యధాతథంగా కాకుండా గుల్జార్ చెప్పదలుచుకున్న విషయాన్ని గ్రహించి తన భావాలకు అనుగుణంగా అనువదించారు. ఇందులో ప్రతి పేజీలోనూ మన నిజజీవితంలోని ఎన్నో దృశ్యాలు కళ్ళముందు కనిపిస్తాయి. గుల్జార్ గుండెతడిని తెలుగులోనూ మన గుండెల్ని తడిపేలా అందించారు. అనువాదంలో ఉన్న అనేక చిక్కుల్ని సత్యం అధిగమించారని చెప్పడం అతిశయోక్తి కాదు. ఇక కవితలను తడమి చూడాలంటే అన్నీ సమీక్షకు తగినవే.

'ఓ జీవితమా/ఈ దెబ్బలన్నీ నీ పనే కదూ/ఓహ్.. నన్ను శిల్పంగా/ చెక్కలనుకుంటున్నావా'.. పై పాదాలలో జీవిత పరమార్థం ఉంది. జీవితం ఎన్ని పరీక్షలు పెట్టినా అవన్నీ మనల్ని దృఢంగా మలచడానికి అని ఎంత చక్కగా చెప్పారో. కష్టాలు కూడా మనకు మేలు చేసేందుకే వస్తాయని భావించాలనే కవి ఉద్దేశం జీవిత సత్యం కదూ. 'మనిషి స్వభావం/ఎంత చిత్రమో కదూ/వర్షం ఆగిపోయాక గొడుగు కూడా/భారమనుకుంటాడు'/పై పాదాలు మనిషి అవకాశవాదానికి అద్దం పట్టాయి. 'కాలం చిత్రమైన వ్యాపారి/యవ్వనాన్ని యెరగా వేసి/బాల్యాన్ని లాగేసుకుంది/సంపదను యెరగా వేసి/యవ్వనాన్ని తీసేసుకుంది' నిస్సందేహంగా మనమంతా ఇలాగే మన బాల్యాన్ని యవ్వనాన్ని కోల్పోయిన వాళ్ళం. 'మిత్రమా/ మాటలకు రుచులు వుంటాయి/వడ్డించే ముందు/నీవు కాస్త రుచి చూడవోయ్' ఎంత గొప్ప వాక్యాలు మన ప్రాచీన కవులని గుర్తుకు తెస్తున్నాయి. ఇతరులు అనే మాటలు మనని బాధపెట్టాయి అనుకుంటాం. కానీ మన మాటలు ఇతరులని ఎంత గాయపరుస్తున్నాయో ఆలోచించం. ఎదుటివారిని అనే ముందు అదే ఆలోచించమంటున్నారు కవి. ప్రతీ మనిషి అలా ఆలోచిస్తే ఎవ్వరూ బాధపడే పరిస్థితి రాదు.



'అద్దం ముందు నిలబడి/నాకు నేను క్షమాపణ చెప్పుకున్నాను
ఇతరుల్ని సంతోషపెట్టేటప్పుడు/నా హృదయాన్ని
నేనే/ఎక్కువ బాధించినందుకు'

ఈ భావోద్వేగాన్ని ప్రతీ ఒక్కరం ఏదో ఓ సందర్భంలో ఎవరో ఒకరి విషయంలో పొందే వుంటాం. ఇది చాలా సున్నితమైన భావన. మనకు మనం క్షమాపణ చెప్పుకోవడం కొత్తగా అనిపించి గాయపరిస్తే ఎదుటివారికేనా క్షమాపణ మనది కూడా మనసే.. దాన్ని గాయపరిచినపుడు మనమే బాధ పడేది మనమే క్షమాపణ కోరేది.

'ఎవరి ఋణమూ వుంచుకోడు/నా రుణమూ తీర్చుకున్నాడు నాదగ్గర తిన్న ఉప్పునే/నా గాయాలకు రాసిపోయాడు' మన అని మనం భావించే స్వార్థపరులను అవకాశవాదులను గురించి చక్కగా చెప్పారు. 'పరీక్షలు పెట్టేవారు కాకుండా/అర్థం చేసుకునే మనుషులు దొరికినపుడే జీవనయానం/సాఫీగా సాగిపోతుంది'ని జమే. అర్థం చేసుకునే వారు దొరకకనే లోకంలో ఎన్నో బంధాలు దూరం అవుతున్నాయి.

'స్నేహితులతో అనుబంధం/కొనసాగించు మిత్రమా/మాటలతో అనారోగ్యాన్ని/నయం చేసే వైద్యులు' సృష్టిలో తీయనిది స్నేహం. స్నేహితులు వున్నవారు అదృష్టవంతులు. స్నేహితులు వుంటే ఆనందం, ఆరోగ్యమే కాదు సర్వం వున్నట్లే కదా! 'నన్ను గాయపరిచాక/బాధ తీవ్రత ఎంతని అడగకు/బాధ ఎప్పటికీ బాధనే/తక్కువో ఎక్కువో చెప్పలేను' అంటూ బాధాతప్త హృదయాల వేదన తీవ్రత చెప్పలేను అంటాడు.

'గుల్మోహర్' చదివిన వారంతా తమను, తమ జీవితాన్ని అద్దంలా ప్రతి పేజీలో చూసుకొంటారని చెప్పవచ్చు. మూల కవి గుల్జార్ హిందీలో కవిత్వాన్ని అనువదించి మనకు ఆస్వాదించే అవకాశం కలిగించిన కవి వెన్నెల సత్యం అభినందనీయులు.

(ప్రతులకు: వెన్నెల సత్యం 9440032210)

- మంజుల కులకర్ణి
9059047485

# "దారి తెలిసిన మేఘం" సామాజిక కథలు



పత్రికల్లో సాహిత్య, సామాజిక వ్యాసాలూ, సమీక్షలూ విస్తృతంగా వ్రాసే బి.నర్సన్ అప్పుడప్పుడూ చిక్కని కవితలూ రచిస్తూ "సుమారు పదేళ్ళుగా పత్రికలకు వ్యాసాలు రాస్తున్న క్రమంలో తారసిల్లిన కొన్ని సంఘటనలు, సందర్భాలు కథలకు సరిగ్గా సరిపోతాయనిపించేది. ఒక్కోసారి మరపులోకి వెళ్ళిపోయేది. కథ రాస్తే కొత్తగా, భిన్నంగా ఏదైనా రాయాలి అనిపించేది'అంటూ తాను కథకుడుగా మారడానికి నేపథ్యం చెప్పుకున్న నర్సన్ 2016లో "ఎంగిలి" శీర్షికతో మొదటి కథ వ్రాశాడు. కథలు వ్రాస్తూనే ఉన్నాడు. గత నెల డిసెంబరు 2024లో "దారి తెలిసిన మేఘం" బద్రి నర్సన్ కథలు పేరిట కథాసంపుటిని ప్రకటించి మనసును తేలిక పరుచుకున్నాడు. ప్రముఖ రచయిత ఆడెపు లక్ష్మీపతిగారు దీనికి 'తొలిపలుకు' వ్రాశారు. 'ఈ శిక్ష మాకొద్దు' నుండి 'ఎనిమిదో అడుగు' కథ వరకూ ఇరవై కథలున్నాయి. ఇవన్నీ దాదాపుగా ప్రముఖ పత్రికల్లో ప్రచురింపబడినవి. కొన్ని బహుమతులూ గెలుచుకున్నాయి.




ఒక కథారచయిత నైపుణ్యం హద్దులు మీరని కథాకథనంలోనూ, సందర్భానికి సముచిత రీతిలో సంభాషణల రచనలోనూ తేటతెల్లమవుతుంది. ఒక కథను సూటిగా "పొద్దు ఎనిమిది గంటలు దాటింది. ఏమాయెరా ఇస్మాయిల్ ఇంకా లేవలేదు?" అంటూ మొదలు పెట్టి ఆ తరువాత కథానేపథ్యం ('ఈ శిక్ష మాకొద్దు" పే.13) చెబుతాడు. మరో కథకు "నగరంలో ఫుట్పాత్ ఎందరికో తల్లి, తండ్రి, దోస్త్! తొక్కుడు బండ కున్నంత ఓపిక సామెత తిరగరాయాల్సిందే. దినమంతా కాళ్ళ మోత. రాత్రైతే దిక్కు లేనోళ్ళ అతాపతా, దుకాణాలు తెరిచేదాక ఇడ్లీ బండీకి, కూరగాయల గంపకు శరణుదాత" ("ఎంగిలి" కథ, పే.36) అంటూ కథనానికి వేదికను సిద్ధం చేస్తాడు. ఇంకో కథకు "రాత్రి ముదిరిలపోయింది... రోడ్లపై జనం పలచబడ్డారు... సిమెంటు రేకుల షెడ్డు మధ్యలో కరెంటు బల్బు బస్టాండ్ మొత్తానికి వెలుగులు అందించలేక నీరసపడుతోంది" ("బంధాలు అనుబంధాలు" కథ, పే.74) అంటూ కథలో చెప్పబోయే సమాజంలోని చీకటికోణాన్ని భావగర్భితంగా చెబుతాడు. మరింకో కథకు "చుట్టూ పల్లెల్లో వేళ్లూనుకొని పరాన్నజీవిలా పెరుగుతున్న పట్టణమది, పొద్దున్నే పాలు, పెరుగు, పండ్లూ, కూరగాయలు పట్టణం వైపు ఉరుకురికి ఎగబోస్తూ వస్తుంటే ఉద్యోగాలు, వ్యాపారాలను చక్రాల మీది కెక్కించి పట్టణం హుందాగా ఊర్లవైపు సాగుతోంది" అంటూ పట్టణం పెరుగుదలను చెబుతూ కథ ప్రారంభిస్తాడు. ఇట్లా నర్సన్ కథారచనలో రకరకాల ఎత్తుగడలు కనిపిస్తాయి. కథ వ్రాస్తే కొత్తగా భిన్నంగా రాయాలనుకున్న నర్సన్ "ఈ శిక్ష మాకొద్దు" కథలో ఉరిశిక్షను అమలు చేసే తలారి అంతఃసంఘర్షణను చిత్రించి గుండెను కదిలిస్తాడు. కన్నతల్లిపై చేయెత్తే కొడుకుల గురించి "పాలు మరిచిన వాళ్ళు"లో చెబుతాడు. "దారి తెలిసిన మేఘం" కథలో సుజన, సలీంల ఆదర్శ ధైర్యనిర్ణయాన్ని యువతకు చూపిస్తాడు. "ఎంగిలి" కథలో మొగుడూ, పెళ్ళాలూ, పరస్త్రీపై చూపించే నిష్కల్మష అభిమానంపైన అపార్థమూ చర్చిస్తాడు. ఆధునిక యువతి సుమ ధైర్య భావాల కథే "మరక మంచిదే". దేవుడి పేరుతో ఆదాయమార్గాలు పెంచుకోవడానికి కొందరు అవలంబించే బతుకు తెరువుల కథే "కూటి విద్యలు". శ్రమజీవులైన సావిత్రి, రాజలింగులు బ్రతుకులో నిరాశాంధాకారం కమ్ముకున్నా గుండె దిటవుతో ముందుకు సాగారని చెప్పే కథ "పండుగ". చావు పట్ల భయాన్ని పోగొట్టే కథ "చావు నీడ". ఇక భక్తి ద్వేషభక్తిగా మారి సమాజంలోని మనుషుల మధ్య పెరుగుతున్న విద్వేషాల గురించిన కథే "ద్వేషభక్తి". ఈ కథ చైతన్యస్రవంతి (Stream of Conciousness) ఛాయలలో వ్రాయబడింది. "జానకి విముక్తి", "బంధాలూ, అనుబంధాలూ" కథలు వేశ్యాజీవితాన్ని వివరించే కథలు. "రబ్బరు బొమ్మ" కథ ఋ చిన్నపిల్లల్లో కొంతమందికి వచ్చే సెరెబ్రల్ పాల్సీ వ్యాధి అవస్థ గురించి చెప్పే కథ. "కాలజ్ఞానం" కథలో ఒకప్పుడున్న దొర, పాలేర్ల మధ్య నున్న పగలూ, చంపుకోవడాలూ మరిచిపోయి మారిన కాలం గురించి తెలుసుకుంటూ దొర కొడుకైన భార్గవ్, తన తండ్రిని చంపిన వాడి కొడుకైన మహేశ్తో చేయి కలిపి స్నేహంగా ఉంటూ అతడిని చదివించడం ఋ వంటి ఆదర్శం నేటి సమాజంలో ఉండాలని ఆశిస్తాడు. "జీవన తీరాలు" కథలో నిర్బంధానికి భయపడి సూరత్కు వలస వెళ్ళిన రాజేశం గురించీ, "సుమిత్ర" కథలో ఒకప్పటి ప్రేమికులైన సుమిత్రా, రమేశ్లకు వేరేవేరే పెళ్ళిళ్లైనా సమాజం ఒప్పుకోని వారిద్దరి మధ్య ఉన్న ప్రచ్ఛన్న ప్రేమను గాఢమైన కౌగిలింత ద్వారా బహిర్గతం చేస్తాడు. చివరి కథ "ఎనిమిదో అడుగు"లో గ్రామం నుండి వచ్చి సిటీ గాలికి తన ప్రాధాన్యం కోల్పోతూ, ప్రేమవివాహం చేసుకుంటానన్న కూతురు వినీతా, తన కండగా నిలవని భార్య భానుమతి మధ్య నిమిత్తమాత్రుడిగా నిలబడిపోయిన సుగుణారావు కథ ఉంది. తన కెదురైన సంఘటనలూ, సందర్భాలనూ, సమాజంలోని మనుషులూ, వారి మనసుల్లోని వివిధ కోణాలను సమాజానికి తెలియజేస్తూ క్రొత్తగా, భిన్నంగా బి.నర్సన్ వ్రాసినవి ఈ కథలు. "కవిత్వంలో శ్రీశ్రీని, వచనంలో చలంను ఇష్టపడే మధ్యతరానికి చెందిన వాడిని" (ముందుమాట పే.5) అని నర్సన్ చెప్పుకున్నాడు.

- 'రఘువర్మ' ధరన్బాబు
9290093933,7702378902

# జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు

- అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం
- 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా
- వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా‘

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, జనవరి26 (మనంన్యూస్):** జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ, జిల్లాలో 9 డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు 3 కోట్ల 14 లక్షల 82 వేల మంది మహిళలు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని, దీని ద్వారా మహిళలు 125 కోట్ల 50 లక్షల రూపాయల లబ్ది పొందుతున్నారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్, కలెక్టర్ హాజరై గౌరవ వందనం స్వీకరించి జెండా ఎగురవేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికారులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వడానికి ‘ఇందిరమ్మ ఆత్మీయ భరోసా‘ పథకాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన జిల్లాలోని 16 వేల 565 మంది ఉపాధిహామీ కూలీలను ఇప్పటి వరకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద గుర్తించి గ్రామ సభలలో ఆమోదించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా సహాయాన్ని ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం అందిస్తుందన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్ల ప్రక్రియ పూర్తి అయిందన్నారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం, కార్డులలో మార్పులూ చేర్పుల కోసం సుమారు 40 వేల మంది ధరఖాస్తు చేసుకున్నారని ఈ దరఖాస్తులను అధికారులు పారదర్శకంగా పరిశీలించి నూతన రేషన్ కార్డులను జారీ చేయడం. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్‌రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్, జనవరి 26(మనం న్యూస్):** లక్ష్ ప్రీమియర్ లీగ్ (ఎల్పీఎల్) సెమీఫైనల్స్లో జాతీయ పతాక ఆవిష్కరణ ఆదివారం ఘనంగా నిర్వహించారు. బొమ్మకల్ ఎల్పీఎల్ గ్రౌండ్స్లో ఎంఎల్ఏ గంగుల కమలాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, నంపల్లి శ్రీనివాస్, మహేష్, కర్ర సూరి, నవాజ్, అలాగే రాబోయే ఎమ్మెల్సీ అభ్యర్థి ముస్తాక్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ భారతదేశ సమృద్ధమైన వారసత్వం, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని గురించి మాట్లాడారు. తెలంగాణలోని ఐక్యత, సౌహార్ధతకు ప్రతీక అయిన గంగా-జమునా తహజీబ్‌ను కొనియాడారు. ఈ ఏడాది టోర్నమెంట్లో 168 జట్లు పాల్గొనడం, 41 రోజుల పాటు కొనసాగడం చాలా గొప్ప విషయమని, ముస్తాక్ అలీ యొక్క నమ్మకాన్ని ప్రశంసించారు.




## అందరికీ ప్రభుత్వ పథకాలు వర్తించేలా చూస్తాం

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- చిట్యాలపల్లిలో నాలుగు ప్రభుత్వ పథకాల అమలు ప్రారంభం

**చొప్పదండి, జనవరి 26(మనం న్యూస్):** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం చొప్పదండి మండలం చిట్యాలపల్లిలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఎన్నడూ లేనివిధంగా ఒకేసారి నాలుగు పథకాలను ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. పది సంవత్సరాలుగా రేషన్ కార్డులకు నోచుకోని వారందరికీ కార్డులు అందజేస్తున్నామని తెలిపారు. చిట్యాలపల్లి గ్రామంలో 469 మందికి రైతు భరోసా ఇస్తున్నామని, 25 కుటుంబాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపికయ్యాయని తెలిపారు. 69 కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు వచ్చాయని అన్నారు. 171 మంది ఇందిరమ్మ



ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, అధికారులు వాటిని పరిశీలించి మంజూరు చేస్తారని తెలిపారు. జాబితాలో ఎవరు పేరు లేకుండా మళ్లీ దరఖాస్తు ఇవ్వాలని, అర్హులైన అందరికీ న్యాయం చేస్తానని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 కే వంట గ్యాస్ సిలిండర్ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. చివరి అర్హుల వరకు నాలుగు పథకాలు కూడా చేరుతాయని అన్నారు. అనంతరం నాలుగు ప్రభుత్వ పథకాలకు ఎంపికైన వారికి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మండల ప్రత్యేక అధికారి వై. తిరుపతిరావు, తహసిల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో వేణుగోపాలరావు, ఏపీఓ లక్ష్మి, ఎం ఏ ఓ వంశీకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, జనవరి 26(మనం న్యూస్):** 76వ గణతంత్ర దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాల చైర్మన్ సత్తు మల్లేశం, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, ఎండితాజ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, వైద్యుల అంజన్ కుమార్, కొరివి అరుణ్, సిరాజ్ హుస్సేన్, అబ్దుల్ రహమాన్, పత్తి మధుకర్ రెడ్డి, ఆహమ్మద్ అలీ, కుర్ర పోచయ్య, విక్టర్, దన్ను సింగ్, ములకల ప్రవీణ్, సలీం, స్వప్నశ్రీ, సిరిపురం లావణ్య నాగప్రసాద్, నాగుల సతీష్, మెతుకు కాంతయ్య, బండి శరణ్య, రజిత రెడ్డి, చింతల కిషన్, మాదాసు శ్రీనివాస్, ఇమ్రాన్, బాల భద్ర శంకర్, పర్వత మల్లేశం, సత్తినేని శ్రీనివాస్, కుంభాల రాజ్ కుమార్, నూనె గోపాలరెడ్డి, రూపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముల్కల కవితయోన, రాచర్ల పద్మ, కరీం, తయ్యబ్ హుస్సేన్, రాగుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత



**ఓదెల, జనవరి26(మనం న్యూస్):** ఓదెల మండల కేంద్రానికి చెందిన డాక్టర్ మేరుగు భీష్మాచారికి సదాశయ ఫౌండేషన్ అవయవ శరీర నేత్ర దానాలపై రెండు తెలుగు రాష్ట్రాలలో 2008 సంవత్సరం నుండి విశేష కృషి చేస్తున్న క్రమంలో ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో 200 వరకు నేత్ర, అవయవ, శరీర దానాలను చేయించడం, ఓదెల గ్రామ పంచాయతీ సర్పంచ్ నాయకత్వంలో మూడు సంవత్సరాల క్రితం ప్రతి ఒక్కరు నేత్రదానం చేయాలని తీర్మాణాలు చేసి కలెక్టర్‌కు సమర్పించిన దానిని గుర్తించి ఓదెల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్‌ని అలాగే సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారిని(సోషల్ సర్వీస్)విభాగంలో గణతంత్ర దినోత్సవం సందర్బంగా పెద్దపల్లి కలెక్టర్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ కోయ హర్ష చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్యాతం మల్లేశం, మెరుగు సారంగం పాల్గొన్నారు. వీరిని ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కే.ఎస్.వాసు, నూక రమేష్, సాన రామకృష్ణారెడ్డి అభినందించారని తెలిపారు.

## సంక్షేమం, అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- ముంజంపల్లిలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాల అమలుకు శ్రీకారం
- జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభించిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి




**కరీంనగర్ బ్యూరో, జనవరి 26(మనం న్యూస్):** సంక్షేమం, అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల అమలు కార్యక్రమం మానకొండూరు మండలంలోని ముంజంపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పథకాలను ప్రారంభించి, లబ్ధిదారులకు ప్రథమ విడత అనుబంధాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజల ఆశయాలను నిలబెట్టే సంకల్పంతో పని చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందన్నారు. కొత్త రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లకు పథకాల లబ్ధిదారులకు ఆర్థిక సహాయాల వితరణ వంటి కార్యక్రమాలను ఈ నాలుగు పథకాల కింద అమలులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే వివరించారు. బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతుల కోసం రుణమాఫీ, పేదల ఆరోగ్యానికి రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆయన స్పష్టంచేశారు. జాబితాలో పేరు లేకుంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైనవారిని జాబితాలో చేర్చేందుకు అవసరమైన చర్య తీసుకుంటామన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలను నమ్మవద్దని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. ప్రజలు నిజానిజాలను అర్థం చేసుకోవాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, డీఆర్డీఏ పీడీ శ్రీధర్, మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంద్ర చారి, ఎమ్మార్వో రాజేశ్వరి, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీవో కిరణ్, వ్యవసాయాధికారి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వలక్ష్యం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**కరీంనగర్ బ్యూరో, జనవరి26(మనం న్యూస్):** ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్బంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారి వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమలవుతుందని, ఎవరు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని బలంగా విశ్వసించే ప్రజా ప్రభుత్వం జిల్లాలో 58 వేల 896 మంది రైతులకు 446 కోట్ల 54లక్షల రూపాయల మేర 2లక్షల రుణ మాఫీ చేసిందని, 26 వేల 652 మంది రైతుల నుంచి 2 లక్షల 29 వేల క్వింటాళ్ల కు పైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 85కోట్ల 33లక్షల రూపాయలు బోనస్ అందించిందని, భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న 108 ఎకరాల 36 గుంటల భూమికి సంబంధించి రైతులకు 10 లక్షల 89 వేల పరిహారం అందించామని, కోటి 31 లక్షల రూపాయల సబ్సిడీ విడుదల చేసి జిల్లాలో 2866 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేశామని అన్నారు. గ్రామ సభల ద్వారా ప్రాథమికంగా 13 వేల 638 మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు, 12 వేల 705 నిరుపేద కుటుంబాలను నూతన రేషన్ కార్డు జారీకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద మన జిల్లాలో మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారన్నారు. 11కోట్ల 29లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం భరించి లబ్ధిదారులకు 3లక్షల 80వేల 717 సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేసిందని అన్నారు. గృహాజ్యోతి పథకం క్రింద జిల్లాలో 54 కోట్ల 93 లక్షల సబ్సిడీనీ ప్రభుత్వం భరించి లక్ష 30 వేల 273 గృహాలకు 200యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఆరోగ్య శ్రీ క్రింద 17 వేల 750 మందికి 40 కోట్ల 50 లక్షల రూపాయల వైద్య సేవలు అందించామని అన్నారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 477 పాఠశాలల్లో 15కోట్ల 54లక్షల రూపాయలను ఖర్చు చేసి మౌళిక వసతులు కల్పించడం జరిగిందని అన్నారు. జిల్లాలో డిఎస్సీ 2024 ను విజయవంతంగా నిర్వహించుకొని 78 మందికి నియామక పత్రాలు అందించామని అన్నారు. పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక బస్సు డిపోను ప్రజా ప్రభుత్వం నెరవేర్చింది. పెద్దపల్లిలో బస్సు డిపో ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిడిఓ ప్రాంగణంలోని భూమి ఆర్టిసికి అప్పగించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్. మంజుల, డిసిపి ఎం. చేతన, అదనపు కలెక్టర్ లు జే. అరుణ శ్రీ, డి. వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చిగురుమామిడి, జనవరి 26 (మనం న్యూస్):** చిగురుమామిడి మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీల కార్యాలయాలతో పాటు తహసిల్దార్ ఎంపీడీవో, రక్షక బట్ట నిలయం, ఐకెపి తదితర కార్యాలయాల్లో జెండా ఎగరవేశారు. అలాగే కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, పార్టీల అధ్యక్షులు ఎగురవేశారు. యువజన సంఘం, ఆటో కార్మిక సంఘం, తాపీ కార్మిక సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సంఘ సభ్యులు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత అధికారులు ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వివిధ ఆట పాటలతో, గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.



## ఘనంగా ఎ.ఎన్.సి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, జనవరి 26 (మనం న్యూస్):** నగరంలోని ఎఎన్‌సి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థులు విద్యానగర్ వీధుల్లో మారుమ్రోగే భరతమాత నినాదాలతో ప్రభాత భేరిలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ మహిపాల్రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోషరెడ్డిలు జెండాను ఎగురవేశారు. అనంతరం ఉపన్యాసాలు, ఆటపాటలతో అలరించారు. ఈ వేడుకలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, జనవరి 26 (మనం న్యూస్):** అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్ మైదానంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో దేశ ఔన్నత్యాన్ని, జాతీయ నాయకుల త్యాగాలను చాటిచెప్పేలా అల్ఫోర్స్ గణతంత్ర ఉత్సవ్ 2025 వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి పూలమాలలు వేసి త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన భారతావని గొప్ప అవని, వినరా వినరా సోదర - భారతదేశం అద్భుతాలు, ‘భారత దేశ సంస్కృతి వైభవ్‘ నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కోరా జాన్సన్‌లో గణతంత దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, జనవరి 26 (మనం న్యూస్):** నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు విద్యానగర్ వీధుల్లో మారుమ్రోగే భరతమాత నినాదాలతో ప్రభాత భేరిలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ మహిపాల్రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోషరెడ్డిలు జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు మార్చ్ కవాతును పి.ఇ.టి అధ్వర్యంలో నిర్వాహించి దేశభక్తినీ చాటే నృత్యలతో భరతమాతకి నమస్కరించి ఉపన్యాసాలు, ఆటపాటలతో అలరించారు. విద్యార్థులు వివిధ రకలా విన్యాసాలు చేసి చూపరులని ఆకట్టుకున్నారు.చిన్నారులు స్వాతంత్ర సమర యోధుల, అంబేద్కర్ వేషధారణలతో చూడముచ్చటగా కనిపించారు. పాఠశాల డైరెక్టర్ సింహాచలం హరిక్రిష్ణ



మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్, ఇతర సభ్యుల గురించి రాజ్యాంగా నిర్మాణంలో వారి పాత్ర గురించి కొనియాడారు నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని పేర్కొన్నారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ వేడుకతో విద్యార్థులు. ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తాం!

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే!

**కొమరంభీమ్- ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి26(మనంన్యూస్):** కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని అర్హులైన చిట్టచివరి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ వెంకటాష్ దోత్రే అన్నారు. ఆదివారం రోజున సమీకృత కలెక్టర్ భవన సముదాయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నదని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు నేటి నుండి అర్హులకు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు నేస్తం, వరి పంటకు బోనస్, ఆయిల్ ఫామ్ పంట విస్తరణ కోసం ప్రోత్సాహాలు అమలు చేస్తుందని తెలిపారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 51523 మంది రైతులకు, రూపాయలు 465.84 రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఉపాధి హామీ కూలీగా కనీసం 20 రోజులు పని చేసిన వారికి వారి జీవనస్థితిగతులు మెరుగుపరచడానికి ఆర్థిక సహాయం అందించనున్నదని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు జిల్లాలో 7000 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిర్మాణాత్మకమైన రీతిలో సలహాలు సూచనలు



సహకారం అందిస్తున్న జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క (దానసరి అనసూయ) ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, అడిషనల్ కలెక్టర్లు డేవిడ్, దీపక్ తివారి, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, ఆసిఫాబాద్ డిఎస్పి చిత్తరంజన్, అన్ని శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం లక్ష్యం

- రాష్ట్రంలో నూతన పథకాల అమలు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- నాలుగు నూతన సంక్షేమ పథకాలు ప్రారంభించిన మంత్రి
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం
- త్వరలో రూ.168 కోట్లతో సింగూరు పంట కాలువల సిమెంట్ లైనింగ్ పనులు ప్రారంభం





**సంగారెడ్డి, జనవరి 26(మనం న్యూస్ ప్రతినిధి):** ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అన్న నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆదివారం పుల్కల్ మండలం ఈసోజిపేట, అందోల్ మండలం నేరడి గుంట గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదివారం నుండి ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలను జిల్లాలో లాంచనంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలలో మంత్రి మాట్లాడారు. ముందుగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులకు ఆయా పథకాల మంజూరు పత్రాలను మంత్రి , జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఇసోజుపేట గ్రామంలో 123 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు 1992లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇసోజి పేటలో నిరుపేద కుటుంబాలకు 200 ఎకరాల భూమి పంపిణీ, నేరడిగుంటలో గతంలో 250 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు. త్వరలో 168 కోట్లతో సింగూరు ప్రాజెక్టు నుండి అందోల్ నియోజకవర్గంలోని పంట పొలాలకు నీరు అందించే పంట కాలువలకు సిమెంట్ లైనింగ్ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో విద్యా వైద్య కళాశాలలో ఏర్పాటుచేసి నీటి తరం విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాల ఫలాలు చిట్టచివరి ప్రజలకు చేరేవరకు సంక్షేమ పథకాలు నిరంతరముగా కొనసాగుతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని విడతలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో పూర్తిగా ఇండ్లు లేని ఖాళీ స్థలం ఉన్న నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డి ఆర్ డి ఓ జ్యోతి, ఆందోల్ ఆర్డీఓ పాండు, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ చలపతిరావు, ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుడు ఆర్.సత్యనారాయణ మృతి

**నివాళులర్పించిన మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**సంగారెడ్డి, జనవరి 26 (మనం న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, జర్నలిస్ట్ ఆర్.సత్యనారాయణ మృతి చెందారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి జిల్లా వార్త రిపోర్టర్‌గా పనిచేస్తున్న ఆర్ సత్యనారాయణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీలో చేరి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. బీఆర్ఎస్ తరఫున పట్టభద్రుల ఎమ్మెల్సీగా సత్యనారాయణ గెలుపొందారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా ఇంకా ఐదు సంవత్సరాల పదవి కాలం ఉండగానే రాష్ట్ర సాధన కోసం తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సత్యనారాయణకు కేసీఆర్ టీఎస్ పీఎస్సీ కమిటీ సభ్యుడిగా అవకాశం కల్పించారు. సీనియర్ జర్నలిస్ట్ గా రాజకీయ నాయకుడిగా ఉమ్మడి మెదక్ జిల్లాలో యువ జర్నలిస్టులకు ఆదర్శప్రాయంగా నిలిచిన సత్యనారాయణ మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. హరీష్ రావు మాట్లాడుతూ ఆర్ సత్యనారాయణ తెలంగాణ ఉద్యమ సమయంలో తనదైన శైలిలో ముఖ్యపాత్ర పోషించి టిఆర్ఎస్ పార్టీ సేవలు అందించారని ఆయన సేవలు చిరస్మరణీయమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను ఆయన పార్థివ దేవానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తదితర రాజకీయ నాయకులు నివాళులు అర్పించారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ రాహుల్ రాజ్

**హైదరాబాద్, జనవరి 26(మనంన్యూస్):** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్ నగేష్, అడిషనల్ ఎస్పీ మహేందర్, ఇతర శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు. పోలీస్ పెరేడ్ అద్భుత ప్రదర్శన వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన ఛూపరులను ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలు అద్భుతంగా నిర్వహించారు.



# మల్లన్న క్షేత్రంలో లష్కర్ వారం

- మల్లన్ననామస్మరణతో మారుమోగిన ఆలయ పరిసరాలు

**కొమురవెల్లి, జనవరి 26, మనం న్యూస్:** కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో ఆదివారం భక్తులు ఆలయానికి పోటెత్తారు. లష్కర్ వారం సందర్భంగా సుమారు 30 వేల మంది భక్తులు మల్లనను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. క్షేత్రంలో గత ఆదివారం పట్నం వారం నేత్రపర్వంగా అంగరంగ వైభవంగా జరిగింది ఈ ఆదివారం నేడు లష్కర్ వారానికి సికింద్రాబాద్ భక్తులతో పాటు కరీంనగర్, మెదక్, వరంగల్, మహబూబ్ నగర్ తదితర ఉమ్మడి జిల్లాలకు చెందిన వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. ఈ ఉత్సవాల్లో సికింద్రాబాద్ నగరానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మల్లన్నను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. దీంతో బ్రహ్మోత్సవాల్లో రెండో ఆదివారం లష్కర్ వారం అనాదిగా పిలుస్తున్నారు భక్తులు. 26 జనవరి గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొని ఆదివారం మధ్యాహ్నం నుండి ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు పోలీసు ఉన్నతాధికారులు ఆలయ కమిటీ సభ్యులు వారి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ఏర్పాట్లు చేశారు.





మల్లన్న ఆలయంలో ప్రతి ఆదివారం విశేష కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులు ఒగ్గడోలు చెప్పులతో శివసత్తుల పూనకాలతో బోనం అలంకరించుకొని తలపై బోనం ఎత్తుకొని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లి స్వామివారి అమ్మవార్లకు నైవేద్యం సమర్పిస్తారు. భక్తుల కొంగు బంగారంగా బాసిల్లుతున్న కొమురవెల్లి మల్లన్న మొక్కులు చెల్లించుకునేందుకు ముఖ మండపంలో గంగరేని చెట్టు కింద చెలక పట్నాలు వేసి కళ్యాణం జరిపించి మొక్కులు తీర్చుకుంటారు. 2025 వ సంవత్సరంలో సంక్రాంతి పండుగ తర్వాత వచ్చే మొదటి ఆదివారం పట్నం వారంతో ఉత్సవాలు ప్రారంభమై పది వారాల పాటు కొనసాగుతాయి. 10 వారాలలో ప్రత్యేక కార్యక్రమాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు. భక్తులకు విశిష్ట దర్శనం సృష్టి దర్శనం ధర్మ దర్శనం కల్పించడానికి ఆలయ అధికారులు క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. కొమురవెల్లి మల్లన్నను దర్శించుకునేందుకు విచ్చేస్తున్న భక్తులకు వాహనదారులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఆదేశాలనుసారం హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ పర్యవేక్షణలో చేర్యాల సిఐ ఎల్ శ్రీను, కొమరవెల్లి ఎస్సై లింగంపల్లి రాజు గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వాహనాలు రోడ్డుపై నిలువకుండా ఎప్పటికప్పుడు పార్కింగ్ స్థలాల్లో నిలుపుదల చేస్తూ భక్తులకు ఉచిత ఆటోలలో వారి సామాగ్రిని ఆలయం వద్దకు చేరవేసే విధంగా తగు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు ఒగ్గు పూజారులు పోలీస్ సిబ్బంది ఆలయ సిబ్బంది ఔట్సోర్సింగ్ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణం

- వేలాదిగా తరలి వచ్చిన భక్త జనం
- రథోత్సవంతో వైభవంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు
- కళ్యాణంలో పాల్గొన్న ప్రముఖ రాజకీయ నాయకులు



**కొండపాక, జనవరి 26, మనం న్యూస్:** స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజున శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఓం నమశ్శివాయ... శివ శివ శంభో శంకర అంటూ శివ పంచాక్షరి మంత్రం మారుమోగుతుండగా ఆదిదేవుడు శ్రీ స్వయంభు శంభు దేవుడు పార్వతీ దేవిని పరిణయమాడారు. ఆదివారం కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో కొలువైన పురాతన ప్రాశస్త్యం కలిగిన శైవ క్షేత్రం శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు ఉదయం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను స్థానిక హనుమాన్ దేవాలయం నుండి మేళ తాళాలు, కోలాటం నృత్యాలతో ఎదుర్కోలుగా కళ్యాణ వేదికకు తీసుకొని వచ్చి కళ్యాణ క్రతువును నిర్వహించారు. అనంతరం మండపం పై వేంచేసిన శివ పార్వతులకు గొల్లపల్లి రఘురామ శర్మ, శ్రీనివాస్ శర్మ నేతృత్వంలో వేద బ్రాహ్మణులు కళ్యాణ క్రతువును నిర్వహించారు. స్వామివారి తరపున గ్రామానికి చెందిన నర్ర సవిత-రాఘవ రెడ్డి కుమార్తె బండి కీర్తి - మాధవ రెడ్డిలు వ్యవహరించగా అమ్మవారి తరపున సికింద్రాబాద్ కు చెందిన నీలిమ - మహేశ్ దంపతులు కన్యాదానం చేశారు. శివపార్వతుల కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా స్వయంభూ శంభు దేవాలయ ట్రస్ట్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద



వితరణ చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మాజీ జిల్లా జడ్పీ ఛైర్ పర్సన్ వేలేటి రోజా-రాధా కిషన్ శర్మ, వంటేరు ప్రతాపరెడ్డి ఆలయంలో స్వయంభు శంభు దేవున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయమే ఎదురుకోలు కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు రాత్రి రథోత్సవం గ్రామంలోని వీధుల గుండా కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కు చెందిన దాతలు ఉప్పల రాధ, పద్మ, శ్రీనివాస్ ఆలయ ట్రస్టు అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, సభ్యులు తాజా మాజీ సర్పంచ్ ఆరేపల్లి మహదేవ్ గౌడ్, పెద్దంకుల శ్రీనివాస్, పెద్ది కుమార్, గోనె శ్రీనివాస్,నూనె కుమార్, వడ్లకొండ శ్రీనివాస్, మంచాల చిన్న శ్రీనివాస్, దేశాయి రెడ్డి, అమిరిశెట్టి వెంకటేశం, మంచాల కృష్ణమూర్తి, పెద్ది నర్సయ్య, అనంతుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలి

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

**సంగారెడ్డి, జనవరి 26 (మనం న్యూస్ ప్రతినిధి):** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఉత్తమ సేవలుఉద్యోగులకు, సీఎంకు క్రీడ పోటీలలో పథకాలు సాధించిన క్రీడాకారులకు, ప్రశంసా పత్రాలు అందించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి, డిఆర్ఓ పద్మజారాణి , అదనపు ఎస్పి సంజీవరావు,ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. పోలీస్ శాఖ,వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివద్ధి సంస్థ, డెయిరీ, పశువైద్య, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ వివిధ శాఖలు ప్రదర్శించిన సంక్షేమ పథకాలు అభివద్ధి శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఇందిరమ్మ ఇళ్లు నమూనాతో కూడిన హౌసింగ్ శకటం ప్రజలను ఆకట్టుకుంది.

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. ప్రభుత్వ పాఠశాలల బాలబాలికలు చూడచక్కని నత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నత్య ప్రదర్శనలతో అందరి దష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వల్లూరు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.



# పేదలను ధనికులు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

- నాలుగు సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందజేత
- ఎంపీ సురేష్‌షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ జనవరి 26 (మనం న్యూస్):** పేద కుటుంబాలను ధనికులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకోసమే గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించామన్నారు. నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామంలో ఆదివారం ప్రజా పాలనలో 4 సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు జహీరాబాద్ ఎంపీ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంజూరు పత్రాలను పంపిణీ లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంపీ మాట్లాడుతూ....పేద కుటుంబాల ను ధనికులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల గురించి ఆలోచించే పార్టీ అన్నారు. భూమిలేని నిరుపేద రైతుల కోసం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఉపాధి హామీ పథకంలో పనిచేసిన రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 వేలు నిరుపేదలకు అందిస్తున్నాం అన్నారు. రైతు భరోసా పథకం కింద ఒక్క ఎకరాకు 12000వేల రూపాయలను అందిస్తున్నాం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను కూడా ఇస్తున్నామని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఏ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని,మా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను అందిస్తున్నాం అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలోవేల కోట్ల అప్పులు చేసి వడ్డీ అసలు తీర్చుకుంటా సంక్షేమ పథకాలు అందించడంలో ముందుందన్నారు. గత ప్రభుత్వం అప్పులతో ప్రభుత్వానికి ఇబ్బందులైన ఇచ్చినవారు 6 గ్యారంటీ వాగ్దానాలు అమలు చేసి ప్రజల మన్న నాలు పొందుతామన్నారు. జుకల్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల బట్టలు, రేషన్ కార్డును, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం గ్రామంలో ఐదుగురు చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, కర్నె శ్రీనివాస్,శంకరయ్య స్వామి,పిసిసి సభ్యులు,శివ రాథోడ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,రమేష్ చౌహాన్, తహేర్ అలి, వినోద్ పాటిల్,పండరి రెడ్డి,సంగాన్న న్యాయవాది,అశోక్ రెడ్డి పిపిఎస్ వైస్ చైర్మన్,నెహ్రూ నాయక్,శ్రీకాంత్ రెడ్డి,వినయ్ తాజా మాజీ సర్పంచ్, జుక్కల్ గ్రామ పెద్దలు ప్రజలు,నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**హుస్నాబాద్,జనవరి 26,(మనం న్యూస్):** 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఐ.ఓ.సి.కార్యాలయంలో ఆర్డీవో రామ్మూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్ గౌడ్, ఏసిపి కార్యాలయంలో హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హుస్నాబాద్ ఎస్.ఐ.తోట మహేష్, గాంధీ చౌరస్తాలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, నెహ్రూ విగ్రహం వద్ద మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందులు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఆనంతరం హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలతో మమేకమై విధి నిర్వహించినపుడే ప్రజల ఆదరాభిమానాలు మన పై ఉంటాయని పలువురు తెలిపారు. డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశానికే దిశా నిర్దేశం చేసిందన్నారు.

# పథకాల అమలు నిరంతర ప్రక్రియ

- లబ్ధి పొందనివారు దరఖాస్తు చేసుకోవాలి
- ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే లబ్ధిదారుల ఎంపిక
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి




**కోహెడ,జనవరి 26,(మనం న్యూస్):** అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందేవరకు నిరంతర దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. మండలంలోని పోరెడ్డిపల్లి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ప్రారంభోత్సవానికి ఆయన హజరైనారు. తొలుత కార్యక్రమానికి ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రదర్శించారు. పోరెడ్డిపల్లి గ్రామంలో 125 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 31 మందికి కొత్త రేషన్ కార్డులు, 29 రేషన్ కార్డులలో సభ్యుల చేర్పు, 410 మందికి రైతు భరోసా, 18 మందికి ఆత్మీయ భరోసా పథకాల మంజూరీ ఉత్తర్వులు లబ్ధిదారులకు ఆదివారం అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ ప్రజాపాలన, గ్రామ సభల్లో స్వీకరించిన దరఖాస్తులు, హైదరాబాద్ ప్రజాదర్బార్‌లో స్వీకరించిన దరఖాస్తులు, సామాజిక, ఆర్థిక, సర్వే నమోదు చేసిన వివరాలన్నింటిని పది రోజుల పాటు అధికారులతో క్షేత్రస్థాయిలో సర్వే చేసి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారుల జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అర్హత ఉండి ఈ పథకం ద్వారా లబ్ధి పొందని వారు ఎవరైనా ఉంటే మండల కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఎంపికకు కృషి చేసిన అధికారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్ సురేఖ, పిడి హౌసింగ్ దామోదర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బోయిని నిర్మల-జయరాజు, వైస్ చైర్మన్ భీంరెడ్డి తిరుపతిరెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూలం శ్రీనివాస్ గౌడ్, గాదాసు రాజు, లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు, తదితరులున్నారు.

# సంపదను సృష్టించి ప్రతి పైసా పేదలకు పంచుతాం..

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
- 4 పథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి 45 వేల కోట్లు ఖర్చు
- ప్రతి నిరుపేద కుటుంబానికి ఇండ్లు ఇస్తాం
- చిన్నగోపతి గ్రామంలో నాలుగు పథకాల ప్రారంభించిన డిప్యూటీ సి.ఎం



**ఖమ్మం, జనవరి 26(మనం బ్యూరో):** రాష్ట్రంలో సంపదను సృష్టించి నిరుపేదలకు పంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం కొణిజెర్ల మండలం చిన్న గోపతి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామసభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు చేసుకున్న రోజున 4 నూతన పథకాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ నాలుగు పథకాల క్రింద సంవత్సరానికి ప్రజలకు 45 వేల కోట్లు అందించడం జరుగుతుందని అన్నారు. గతంలో పాలకులు రైతు కూలీలు, పేదలకు ఇండ్ల గురించి ఆలోచన చేయలేదని అన్నారు. నేడు భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ఇండ్లు లేని చివరి పేద కుటుంబానికి ఇండ్లు ఇచ్చేవరకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. సంపద సృష్టించి పేదలకు పంచడమే లక్ష్యమని అన్నారు. నాలుగు గోడల మధ్య లబ్ధిదారుల వివరాలు తయారు చేసే పద్ధతికి స్వస్తి చెప్పి గ్రామ సభలు నిర్వహించి పారదర్శకంగా ప్రజల మధ్యలో లబ్ధిదారులను ఎంపిక చేసామని అన్నారు. గ్రామసభలలో ప్రాథమిక జాబితాలో పేర్లు రాని వారి దగ్గర దరఖాస్తులు తీసుకుని, వాటిని కూడా విచారించి అర్హత ఉంటే పథకాలు అమలు చేస్తామని అన్నారు. పథకాల అమలు పట్ల కొంతమంది చేస్తున్న అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలని, చివరి లబ్ధిదారుడు వరకు పథకాలు చేరతాయని అన్నారు. జనవరి 26న ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి సాచురేషన్ పద్దతిలో పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. నేడు మంజూరు పత్రం ఇచ్చిన ప్రతి రైతుకు, రైతు కూలీ బ్యాంకు ఖాతాలో సోమవారం నిధులు జమ అవుతాయని అన్నారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరిందని, 586 కోట్లతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని, 138 కోట్ల రూపాయలు రైతులకు బోనస్ చెల్లించామని అన్నారు. భూసార పరీక్షల దగ్గర నుంచి ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకుంటూ రైతు ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామని, కూర గాయల, ఆయిల్ పామ్ సాగు పెంపుకు కృషి చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించా మని అన్నారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాలు, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం మన జిల్లాలో విజయవంతంగా అమలు చేశామని అన్నారు. ప్రజలలో ఉన్న డిమాండ్ మేరకు నూతనంగా నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పథకం చివరి లబ్ధిదారుడు వరకు పథకాలు చేరే వరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామసభలలో చర్చించి పారదర్శకంగా పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అతలాకుతులం చేసినప్పటికీ ఆర్థిక పరిస్థితులను బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని, ఇప్పుడు పథకాలు రాని వారు ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదని, దరఖాస్తు చేసుకుంటే విచారించి అర్హత ఉంటే తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. వ్యవసాయ సాగు యోగ్యమైన భూమి గుర్తించి గ్రామంలో గ్రామసభ ద్వారా ఆమోదించుకొని రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులను ప్రాథమికంగా ఎంపిక చేయడం జరిగిందని, అర్హులకు పథకాల వర్తింపు నిరంత రాయంగా కొనసాగుతుందని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం సీపీ సునీల్ దత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలులో కొత్త చరిత్రకు శ్రీకారం

- ఎన్నికల హామీల అమలుకు మరో ముందడుగు
- కొత్త తండాలో నాలుగు పథకాల అమలు



**కారేపల్లి, జనవరి26 (మనం న్యూస్) :** పథకాలను ఒకేసారి అమలు చేసి పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిందని సింగరేణి సహకార పరపతి సంఘం చైర్మన్ దుగ్గిని శ్రీనివాసరావు, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి, ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు పథకాలకు సంబంధించిన సందేశాన్ని ప్రజలకు వినిపించారు. గ్రామపంచాయతీ పరిధిలోని రైతు భరోసా పథకం 91 మంది, రేషన్ కార్డుల లబ్ధిదారులు 43 మంది, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 30 మంది, 39 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాన్ని అందజేశారు. మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ 91 మంది రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, వారికి జమ కానున్న నగదును చదివి వినిపించారు. 43 మంది రేషన్ కార్డుల లబ్ధిదారుల జాబితాను సింగరేణి ఆర్ఐ నరసింహారావు తెలిపారు. 30 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల వివరాలను ఉపాధి హామీ ఈసీ సుధీర్ వెల్లడించారు. 39 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను మండల ఎంపీడీవో జి సురేందర్ చదివారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పథకాల అమలుకు మరొక ముందడుగు పడిందన్నారు. త్వరలోనే రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క రేషన్ కార్డుదారుడికి సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రణాళిక ప్రభుత్వం చేపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా ఉంటాయని, ఎవరు అధైర్య పడద్దన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సంపత్ కుమార్, పెస కమిటీ కార్యదర్శి, సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దారావత్ వినోద్, ముత్యాల సురేష్, రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, పంచాయతీ కార్యదర్శి హరి, ఇతర మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు సమర్థవంతంగా కృషి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 26 (మనంప్రతినిధి):** నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతి పై వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ ఇంటి వేణుగోపాల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ప్రశంసా పత్రాలు అందించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు అహుతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులలో జిల్లాలో ఉన్న వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రభుత్వ ఉద్యోగులకు అవార్డులను అందజేశారు. జిల్లాలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

## జిల్లాలో 4 పథకాలకు ఎంపికైన గ్రామాలు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 26 (మనంప్రతినిధి):** ప్రభుత్వం తలపెట్టిన ప్రజాపాలన సంక్షేమ పథకాలలో భాగంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 10 లక్షల రూపాయల వరకు ఉచిత ఆరోగ్యశ్రీ చికిత్సలను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తోంది. ఇవికాక నాలుగు పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసాలను పారదర్శకంగా, విజయవంతంగా అమలు చేసేందుకు గ్రామాల్లో ఇప్పటికే అధికార యంత్రాంగంతో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించింది. సర్వే అనంతరం గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్దిదారుల ఎంపికను చేపట్టింది. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 5 నియోజకవర్గాలతో పాటు, భౌగోళికంగా కొత్తగూడెం జిల్లాలో జిల్లాలో ఉన్న జూలూరుపాడు (వైరా నియోజకవర్గం) మండలంలో నాలుగు పథకాలను ప్రారంభించేందుకు 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలానికి ఒక గ్రామం చొప్పున



ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో 5 పంచాయతీలు, పినపాక నియోజకవర్గంలో 7 పంచాయతీలు, భద్రాచలం నియోజకవర్గంలో 3 పంచాయతీలు, కొత్తగూడెం నియోజకవర్గంలో 4 పంచాయతీలు, ఇల్లందు నియోజకవర్గంలో 2 పంచాయతీలు, ఇక జూలూరుపాడు మండలం విషయానికి వస్తే, ఈ మండలం భౌగోళికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సరిహద్దు మండలంగా ఉన్నప్పటికీ ఖమ్మం జిల్లాలోని వైరా నియోజకవర్గంలో ఉంది, ఇక ఈ మండలంలో 1 పంచాయతీ మొత్తం 22 పంచాయతీలలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేశారు. ఆళ్ళపల్లి మండలంలో రాయపాడు (అనంతోగు రెవెన్యూ) అన్నపురెడ్డిపల్లి మండలంలో ఊటుపల్లి, అశ్వాపురం మండలంలో తుమ్మలచెరువు, అశ్వారావుపేట మండలంలో పాతరెడ్డిగూడెం ( తిరుమలకుంట రెవెన్యూ), భద్రాచలం మండలంలో భద్రాచలంలోని తొమ్మిదో వార్డు (సుభాష్ నగర్) మాత్రమే, బూర్గంపాడు మండలంలో సోంపల్లి, చంద్రుగొండ మండలంలో బెండాలపాడు (గుర్రాయిగూడెం రెవెన్యూ), చర్ల మండలంలో సుబ్బంపేట, చుంచుపల్లి మండలంలో పెనుబల్లి, దమ్మపేట మండలంలో మొండివర్రె ( నాగుపల్లి రెవెన్యూ), దుమ్ముగూడెం మండలంలో పెద్దకమలాపురం, గుండాల మండలంలో లింగగూడెం, జూలూరుపాడు మండలంలో అనంతారం (కాకర్ల), కరకగూడెం మండలంలో రేగళ్ళ, లక్ష్మీదేవిపల్లి మండలంలో మైలారం (గట్టుమళ్ళ రెవెన్యూ) మణుగూరు మండలంలో లంక మల్లారం (మల్లారం రెవెన్యూ), ములకలపల్లి మండలంలో చాపరాలపల్లి , పాల్వంచ మండలంలో తోగ్గూడెం , పినపాక మండలంలో భూపాలపట్నం (బయ్యారం రెవెన్యూ) సుజాతనగర్ మండలంలో కోమటిపల్లి (సుజాతనగర్ రెవెన్యూ), టేకులపల్లి మండలంలో కోయగూడెం (బేతంపూడి రెవిన్యూ), ఇల్లందు మండలంలో పుబెల్లి (సుదిమల్ల రెవిన్యూ) గ్రామాలను పైలట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.

## ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలి



**మధిర టౌన్, జనవరి 26(మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ ప్రజలకు మినరల్ వాటర్ ను అందించేందుకు స్థానిక సమీకృత మార్కెట్ ప్రక్కన నిర్మించిన నూతన వాటర్ ప్లాంటును మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితో కలతా జయకర్ ఆదివారం ప్రారంభించారు. గత కొంత కాలం క్రితం మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ ను అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా తొలగించడం జరిగింది. మరల మధిర మున్సిపాలిటీ ప్రజలకు తిరిగి మంచి నీటిని అందించాలని భావించిన చైర్ పర్సన్ లతా జయకర్ సమీకృత మార్కెట్ పక్కన నూతన మినర ల్ వాటర్ ప్లాంట్కు నిర్మాణం చేపట్టి నిర్మాణ అని పూర్తి చేసుకుని ఆదివారంనుండి 20 లీటర్ల వాటర్ క్యాన్ 5 రూపా యలకే అందుబాటులోకి తీసుకురావ డం జరిగిందని చైర్పర్సన్ మొండితోక లతా జయకర్ తెలియజేశా రు. వారి పదవికి చివరి రోజు అవడంతో ఇలా మధిర మున్సిపాలిటీ ప్రజలకు మంచినీటిని అందించడం చా లా సంతోషకరమైన విషయమని వారు తెలియజేశారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సేవలు

- ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి రోజూ సుమారు 69 వేల మహిళలఉచిత బస్సు ప్రయాణం
- 21 కోట్ల సబ్సిడీతో 7 లక్షల 53 వేల గ్యాస్ సిలిండర్ లు సరఫరా
- ప్రతి నెలా 10 కోట్ల ఖర్చుతో 2 లక్షల 57 వేల గృహాలకు ఉచిత విద్యుత్
- ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తికి చర్యలు
- 690 కోట్లతో మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్



**ఖమ్మం, జనవరి 26(మనం బ్యూరో):** జిల్లా ప్రజల సంక్షేమం, అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు.

ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమలవుతుందని, ఎవరూ ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల వల్ల జరిగిన నష్టం పునరావృతం కాకుండా మున్నేరు నదికి ఇరువైపులా 8.5 కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ ను దాదాపు 690 కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లాలో ఒక లక్షా 31 వేల 723 మంది రైతులకు 908 కోట్ల 76 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణ మాఫీ చేసినట్లు, 42 వేల 461 మంది రైతుల నుంచి 24 లక్షల 41 వేల క్వింటాళ్లకు పైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 122 కోట్ల 5 లక్షల రూపాయలు బోనస్ అందించడం జరిగిందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా 20 స్త్రీ టీ స్టాల్స్, 4 మిల్క్ పార్లర్, 56 పాడి పశువుల యూనిట్ లు, 1260 బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, 9177 మైక్రో ఎంటర్ ప్రైజెస్, ఒక అమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేశామని, మధిర లో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీ ప్రారంభించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 592 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేశామని, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ప్రారంభించామని, జిల్లాలోని 34 పాఠశాలల్లో వుయి కెన్ లెర్న్ అనే ప్రత్యేక కార్యక్రమం చేపట్టి పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందిస్తున్నామని, 51 పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్స్ ఏర్పాటు చేసామని, మరో 50 పాఠశాలల్లో ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశామని, డీఎస్సీ విజయ వంతంగా నిర్వహించి జిల్లాలో 520 టీచర్లను నూతనంగా నియమించామన్నారు. కూసుమంచి మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసుకున్నా మని, మధిర జూనియర్ కళాశాలలో 4 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణం, సిరిపురం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి 5 కోట్లు మంజూరు కావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు గతంలో ఎన్నడూ లేని విధంగా గణనీయంగా 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో పాటు కామన్ డైట్ మెనూ ప్రారంభించామని అన్నారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. రైతు, డాక్టర్, పోలీసు, సైనిక సేవలను చక్కగా ఆవిష్కరిస్తూ కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ బాల, బాలికలు చేసిన సాంస్కృతిక ప్రదర్శన విశిష్టంగా ఆకట్టుకున్నది. స్వాతంత్ర్య సమరయోధులను గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా జిల్లా కలెక్టర్, సీపీతో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, ఫారెస్ట్ బీట్ అధికారులకు ప్రశంసా పత్రాలు, క్యాష్ అవార్డులను అందజేశారు. అనంతరం జిల్లా పౌర సరఫరాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు, దివ్యాంగుల, వయోజనుల సంక్షేమం, విద్య, గృహ నిర్మాణం, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, టి.జి. ఎన్.పి.డి.సి.ఎల్., అటవీ శాఖ, నగరపాలక సంస్థ- మెప్మా, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థల స్టాల్ లను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్, అదనపు డిసిపిపు నరేష్ కుమార్, ప్రసాద్ రావు, ట్రైనీ ఎస్పీ , డి.ఆర్.ఓ. ఎం. రాజేశ్వరి, ఏసిపిలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిపి నుండి ప్రశంసా పత్రం అందుకున్న సిఐ



**మధిర, జనవరి 26(మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబ రిచిన వారిని అభినందించడం ఆనవాయితీ ఆ విధంగానే ఆదివారం ఖమ్మంలోని గణతంత్ర దినో త్సవ వేడుకల్లో భాగంగా మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు ని వారు పోలీస్ అధికారిగా మధిర సర్కిల్లో చేస్తున్న సేవలకు గాను జిల్లా కలెక్టర్ మరియు సిపి చేతులమీదుగా ప్రశంస పత్రం అందజేశారు. ఈ ఈ సందర్భంగా సిఐ మధుకు ఆత్మీయులు మరియు మధిర పట్టణ ప్రజలు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పరిశ పుల్లయ్యకు ప్రశంసా పత్రం

**ఖమ్మం, జనవరి 26(మనం న్యూస్):** పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పరిశ పుల్లయ్య గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పరిశ పుల్లయ్య గడిచిన మూడేళ్లుగా ట్రస్టు పేరుతో విభిన్న రంగాల్లో సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనకబడి ఉన్నత విద్యను అభ్యసించలేని విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడంతో పాటు విద్యారంగ అభివృద్ధిలో భాగంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారు. పరిశ పుల్లయ్యకు రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంసా పత్రం లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అర్వేణి రాజేంద్రబాబు,



ప్రధాన కార్యదర్శి ఎంవి నర్సింగరావు, టి.పురుషోత్తం, జిల్లా కార్యదర్శి రాయల రవికుమా ర్, కనపర్తి వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, శరత్బాబు, భాస్కరాచారి, పెదమాళ్ల సత్యనారాయణ, జర్నలిస్టులు ఏనుగు వెంకటేశ్వరరావు, తాళ్లూరి మురళికృష్ణ, ప్రసాద్, ట్రస్టీలు 'స్వరాజ్యలక్ష్మి, లక్ష్మి రాజ్యం తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు సమర్ధవంతంగా కృషి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**హైదరాబాద్, జనవరి 26(మనంన్యూస్):** నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. ఆదివారం, జిల్లా కేంద్రంలోని మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ గల మినీ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, ఏఎస్పీ మహేందర్ వివిధ శాఖల అధికారు లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతిపై వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ఎస్పీ ఉదయ్ కుమార్,అడిషనల్ కలెక్టర్ నగేష్ కలిసి ప్రశంస పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు శాఖల శకటాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే



ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యాలు పాటలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అందించేందుకు క్షేత్రస్థాయిలో అర్హులైన నిరుపేదలను గుర్తించేందుకు గాను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా సమన్వయంతో సర్వేను పక్కాగా నిర్వహించిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్, రెవిన్యూ, ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంతపల్లి గ్రామంలో సంక్షేమ పథకాల ప్రొసిడింగ్స్ అందజేత

**బోయిన్‌పల్లి, జనవరి 26(మనం న్యూస్):** బోయిన్ పల్లి మండలంలోని అనంతపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రొసీడింగ్ కాపీలను జడ్పీ సీఈవో వినోద్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పైలెట్ గ్రామంలో అనంతపల్లి గ్రామాన్ని ఎంపిక చేసి ప్రతి ఒక్క లబ్ధిదారునికి నేరుగా ప్రొసీడింగ్ కాపీలను అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కాలే నారాయణరెడ్డి, ఎంపీడీవో జయశీల, మండల వ్యవసాయ అధికారి ప్రణీత, పంచాయతీరాజ్ అధికారి శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్








**మహబూబ్ నగర్ బ్యూరో, జనవరి 26(మనం న్యూస్):** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి,జి.మధు సూదన్ రెడ్డి,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబే డుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితఎస్.పి.డి.జానకి,అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావు,డి.అర్. ఓ కె.వి.వి రవికుమార్,,ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. అటవీ,వ్యవసాయ పశువైద్య,పాఠశాల విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం,మిషన్ భగీరథ, మత్స్య శాఖ,చేనేత జౌళి శాఖ,ట్రాఫిక్ పోలీస్,అగ్నిమాపక శాఖ,పట్టణ పేదరిక నిర్మూలన శాఖ,ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు,500 రూ.లకు సబ్సిడీ సిలిండర్, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ వ్యవసాయం,గృహ నిర్మాణ శాఖ మోడల్ ఇందిరమ్మ ఇండ్లు ట్రాన్స్ కో,అటవీ ఆర్టీసీ, వైద్యారోగ్య శాఖ ఆరోగ్యశ్రీ, రవాణా శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి ,పురపాలక శాఖ 108, 102 అంబులెన్స్ లు,పోలీస్ శాఖ,అగ్నిమాపక శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ 1098, సఖి కేంద్రం తదితర శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ శకటానికి మొదటి బహుమతి ,పోలీస్ శాఖ శకటానికి ద్వితీయ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ శకటం తృతీయ బహుమతులను దక్కించుకున్నాయి. వ్యవసాయ,అటవీ శాఖ కన్సోలేషన్ బహుమతులు ప్రకటించారు

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు..**

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమెంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ మోహన్ రావు,.కలెక్టరేట్ ఏ. ఓ శంకర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- మువ్వన్నెల ఎగిరిన జాతీయ జెండా...



**కల్వకుర్తి, జనవరి 26(మనంన్యూస్):** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాలు, వివిధ యువజన కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. కల్వకుర్తి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ షేక్ మహమూద్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శీను, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకట్ రాములు,తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇబ్రహీం,మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ శంకర్ నాయక్,మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో సురేష్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి భగవంత్, రవాణా శాఖ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్,ఐసిడిఎస్ కార్యాలయంలో అధికారిని భాగ్యమ్మ,ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం,పోలీస్ స్టేషన్ లో డీఎస్పి వెంకటేశ్వర్లు,శివాజీ చౌరస్తాలో ఏబీవీపీ నాయకులు,జాతీయ పతకాలను ఆవిష్కరించారు.అదే విధంగా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తూ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో కల్వకుర్తి పట్టణ పురవీధుల గుండా నిర్వహించిన కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు,సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు,వ్యవసాయ అధికారులు,సిబ్బంది,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- రోడ్లపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలి
- జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి మానస విజ్ఞప్తి




**వనపర్తి విద్యావిభాగం, జనవరి 26 (మనం న్యూస్):** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, రోడ్లపై ప్రయాణించేటప్పుడు తప్పకుండా హెల్మెట్లు ధరించాలని జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి మానస విజ్ఞప్తి చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి విద్యార్థులు హాజరై వివిధ రకాల సాంస్కృతిక, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు రోడ్డు భద్రత అవగాహన, ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన అవగాహన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి మానస విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి పత్రాలు తమ వద్ద ఎప్పుడు ఉంచుకోవాలని సూచించారు. అతివేగం ఆ క్షణం వరకు మాత్రమే ఆనందాన్నిస్తుందని, కానీ ప్రమాదాలు జరిగితే ఆ వేగం వారి ఇండ్లలో విషాదం నింపుతుందని గుర్తు చేశారు. నిదానమే ప్రధానమని, మనకోసం మన ఇంటి దగ్గర మన ఆత్మీయులు ఎంతో ఎదురు చూస్తుంటారని, నిదానంగా వాహనాలు నడిపి మన కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవిద్దామని ఆమె విజ్ఞప్తి చేశారు. మదర్స్ ల్యాప్ పాఠశాల విద్యార్థులచే ఏర్పాటు చేసిన ప్రదర్శనను పలువురు చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ముబీన్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి




- ఎమ్మెల్యే డాక్టర్ కుచూకుళ్ళ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ప్రతినిధి జనవరి 26 (మనం న్యూస్):** నాగర్ కర్నూల్ మండలం పెద్దాపూర్‌లో ప్రజా పాలనలో భాగంగా 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా, రేషన్ కార్డు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే ట. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులు ఎవ్వరూ అధైర్య పడకూడదు అని మా ప్రభుత్వం గ్రామం లో ఉన్న నిరుపేద ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి ప్రజా పాలనలో అర్హులైన లబ్ధి దారులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నా యని తెలిపారు. అన్ని పథకాలు పారదర్శకంగానే ఎంపిక చేయబడుతుందని అన్నారు. ఎటువంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని మేము పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటా నని హామీ ఇచ్చారు. అదేవిధంగాఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు ,గ్రామ నాయకులు, జిల్లా అధికారులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలు కాంగ్రెస్ చేసి చూపిస్తుంది

- అట్టహాసంగా సంక్షేమ పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి




**దేవరకద్ర, జనవరి 26(మనం న్యూస్):** గత ప్రభుత్వం చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజాపాలన ప్రభుత్వం చేసి చూపిస్తుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మినిగొనిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించి, పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. మాట్లాడుతూ గత పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి మినిగొనిపల్లి గ్రామంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలం లో చేయలేనిది ఒక సంవత్సర కాలంలోనే చేసి చూపించామని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి చిప్ప చేతికిచ్చిన, ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ 50వేల ఉద్యోగాలను భర్తీ చేసుకున్నామని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, ఆయన చెప్పారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, ఆయన తెలిపారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని. రైతు భరోసా కింద రైతులకు ఎకరానికి రూ.12 వేలు ఇస్తామని, ప్రభుత్వ హాస్టళ్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, సయ్యద్ ఫరూక్ అలీ, గోవర్ధన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, నరేందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ కృష్ణయ్య, అధికారులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## రియల్టర్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తా






- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ టౌన్, జనవరి 26 (మనం న్యూస్):** రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం మహబూబ్ నగర్ పట్టణం లోని క్రౌన్ ఫంక్షన్ హాలు లో నిర్వహించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ సమస్యలను ముఖ్యమంత్రి కి తెలుసు అన్నారు . మీ సమస్యలు ఏవి ఉన్నా వాటిని మరోసారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిథున్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,ఎం పి.ప్రవీణ్ కుమార్, పులిజాల రవికిరణ్, ఎల్ రమేష్, కొండండ పాణి,రియాజ్, రామస్వామి, వెంకటేష్, అహ్మద్ అలీ, హైదర్ ఆలీ, చందు యాదవ్, అన్సారి, తెలుగు ఆంజనేయులు, రఘు యాదవ్, కృష్ణయ్య, రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- రఘుపతిపేటకు 1 కోటి 53 లక్షల ఇందిరమ్మ రైతు భరోసా
- గత పాలకులు పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలే
- మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడి
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




**కల్వకుర్తి, జనవరి26(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పథకాలు వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటున్నామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మరో నాలుగు పథకాలను ప్రారంభించింది. అందులో భాగంగా మండలంలోని రఘుపతిపేట గ్రామంలో ఎంపీడీవో వెంకట రాములు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డు పథకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత దశాబ్ద పాలనలో ఏ ఒక్క లబ్ధిదారునికి రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని బిఆర్ఎస్ పాలకులపై నిప్పులు చేరిగారు.రైతు భరోసా పథకంలో భాగంగా ఒక్క రఘుపతిపేట గ్రామానికి ఒక కోటి 53 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. గ్రామంలో అర్హత కలిగిన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని పేర్కొన్నారు.పదేళ్ళ అధికారంలో ఉన్న గత పాలకులు గ్రామాల్లో ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. గృహ జ్యోతి గృహలక్ష్మి లాంటి ఎన్నో సంక్షేమ పథకాలతో మహిళ అభ్యుదయానికి మహిళా సాధికారతకు సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి ప్రాంత వాసి కావడం మన అదృష్టమని సీఎం రేవంత్ రెడ్డి హయాంలో కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో సంపూర్ణ అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

**రఘుపతిపేటకు మంజూరైన పథకాలు..**

మండల పరిధిలోని రఘుపతిపేట గ్రామానికి ఆదివారం ప్రారంభించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగ 136 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.799 మందికి రైతు భరోసా పథకం కింద కోటి 53 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.77 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధిదారులుగా గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా 184 మందికి నూతనంగా రేషన్ కార్డులను అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్,ఆర్డిఓ శీను,తహసిల్దార్ ఇబ్రహీం,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలెపు కొండల్,రమాకాంత్ రెడ్డి,కాంగ్రెస్ యువ నాయకులు హరీష్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం

- జాతీయ జండాను ఆవిష్కరణ చేసిన జిల్లా ఎస్ పి డి. జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో, జనవరి 26(మనం న్యూస్):** జిల్లా పోలీస్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. శనివారం ఈ వేడుకలు జిల్లా ఎస్పీ డి. జానకి, ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయ నందు జరిగినాయి. కార్యక్రమం ఎస్పీ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ సిబ్బందితో కలిసి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి గుర్తు రాజ్యాంగం ద్వారా మనకు లభించిన హక్కులను, విధులను గుర్తుచేసుకోవాల్సిన ప్రత్యేకమైన రోజు ఇది. పోలీసు శాఖ అనేది ప్రజలకు రక్షణ కల్పించే ప్రధాన బాధ్యతగల విభాగం. మనం నిబద్ధత, న్యాయం, సమానత్వం వంటి విలువలను గౌరవించి పనిచేయాలి. సిబ్బందిగా మీరు ప్రతి సందర్భంలో ప్రజలతో సమర్థవంతంగా మెలగాలి. మీరు చేసే కృషి ప్రజల నమ్మకాన్ని మరింత బలపరుస్తుంది అని అన్నారు. ప్రతి పోలీస్ అధికారి లేదా సిబ్బంది తమ కర్తవ్యాన్ని అత్యున్నత స్థాయిలో నిర్వహించాలని కోరుకుంటున్నాం. శాంతి, భద్రతను పరిరక్షించడంలో మీరు చూపే క్రమశిక్షణ, నిబద్ధత రాష్ట్రానికి గర్వకారణంగా మారాలని కోరుకుంటున్నాం అని అన్నారు.మన రాజ్యాంగానికి న్యాయబద్ధతను కాపాడుతూ, ప్రజల హక్కులను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరు తమ పాత్రను సద్వినియోగం చేసుకోవాలి అని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటేశ్వర్లు, సుదర్శన్, ఇన్స్పెక్టర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి నమూనాను పరిశీలించి ఇండ్లను నిర్మించుకోవాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- ప్రతి పేదవారి సొంటింటికలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుంది
- శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, జనవరి 26 (మనం న్యూస్):** ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రతి పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ లు పేర్కొన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో రాష్ట్రంలో రెండోవ ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇంటిని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులందరికీ ప్రతీ పథకం అందుతోందని ఎవ్వరు ఆందోళన చెందొద్దన్నారు.

ఇది నిరంతర ప్రక్రియ అని ఎంపీడీవో కార్యాలయంలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.ఉప్పునుంతల మండల పరిధిలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు తప్పనిసరిగా నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని ఒకసారి పరిశీలించి, తక్కువ ఖర్చుతో సౌకర్యవంతంగా నిర్మించుకునేలా ప్రణాళిక బద్దంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు



చేసేందుకు ప్రణాళికాబద్ధంతో జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా పనిచేస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేటి 76వ గణతంత్ర దినోత్సవం జనవరి 26 నుంచి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభమైందన్నారు. 72 గజాల్లో 400 ఎస్ఎఫ్ టీలో ఇందిరమ్మ నమూనా ఇంటిని రూ.5 లక్షల వ్యయంతో రాజకీయ పార్టీలు, కులాలు మతాలకతీతంగా అచ్చంపేట నియోజక వర్గంలో పేదవాడు అయితే చాలని, పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. మొదటి విడతగా అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 3500 గ్రీన్ ఛానల్ ద్వారా ఇండ్ల నిర్మాణాలు చేపట్టి చిత్తశుద్ధితో ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రణాళికలు చేపడతామని అన్నారు. ఇంటి స్థలం ఉన్న పేదవారికి రూ.5 లక్షల రూపాయలు నాలుగు విడతలుగా పునాది దశలో రూ. 1లక్ష రూపాయలు కిటికీ లెవల్లో రూ. 1,25000 వేలు, స్లాబ్ వేయడంతో రూ 1,75,000 వేలు మిగిలిన లక్ష రూపాయలు ఇంట్లో కు ప్రవేశించగానే ఇస్తామన్నారు. దళారులు ఎవర్ని ప్రోత్సహించేదిలేదని, దళారీల పాత్ర ఉండదని మీ గ్రామాల్లోనే గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపికతో నేడు ముఖ్యమంత్రి చేతుల మీదగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

# రాజ్యాంగ రక్షణే కాంగ్రెస్ ధ్యేయం

- దేశం కోసం ఏమీ చేయని బీజేపీ
- మల్లిఖార్జున ఖర్గే

ఢిల్లీ, జనవరి 26: భారత దేశం స్వాతంత్ర్యం సాధించడానికి..తనకంటూ ఒక పరిపాలనా వ్యవస్థను ఏర్పరుచుకోవడానికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని ఆ పార్టీ అధినేత మల్లిఖార్జున ఖర్గే పేర్కొన్నారు. ఇప్పటికి కూడా కాంగ్రెస్ రాజ్యాంగ రక్షణ, దేశ ప్రజల్లో ఐక్యత కోసం నిరంతరం పోరాడుతోందని అన్నారు. కానీ దేశం కోసం ఏమీ చేయని బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని అగౌరవపరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలో రాజ్యాంగ విలువలను తుడిచిపెడుతోందని అన్నారు.

ముఖ్యంగా మహిళల హక్కులను అణగదొక్కడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భారత్ను ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాయని ప్రధాని పదేళ్లుగా చెబుతున్నా.. మన దేశం ఐదో స్థానానికి మించి ముందుకు వెళ్లట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. బీజేపీ దానిని ఐదవ స్థానానికి తగ్గించిందని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు ప్రగల్భాలు పలకడమే తప్ప దేశానికి చేసేది ఏమీ ఉండదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను చిన్న చూపు చూస్తూ..అత్యంత ధనవంతులకు గరిష్ట ప్రయోజనాలు, సౌకర్యాలు కల్పిస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇండోర్లో గాంధీ భారత్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. దేశ స్వతంత్రతను దెబ్బ తీస్తూ..స్వాతంత్ర సమరయోధులను విమర్శిస్తూ బీజేపీ చేస్తున్న కుట్రలను ప్రజలకు వెల్లడిస్తామన్నారు. ప్రధాని మోదీ పాలనలో స్వయం ప్రతిపత్తిగల ఎన్నికల సంఘం, ఈడీ, సీబీఐ మొదలైన వాటిలో రాజకీయ జోక్యం ఆనవాయితీగా మారిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అక్రమాలకు అడ్డుకట్ట లేకుండా పోతోందని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణి కారణంగా పార్లమెంట్ సమావేశాలు కూడా సరైన పద్ధతిలో జరగట్లేవని అన్నారు. ఎస్టీ,ఎస్సీ,ఓబీసీ, మైనారిటీలను రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారని ఆరోపించారు.



# మా పథకాలతో నెలకు రూ.25 వేల ప్రయోజనం: కేజ్రీవాల్



ఢిల్లీ, జనవరి 26: ఒకవేళ ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వస్తే తాము ప్రవేశపెట్టిన పథకాలను నిలిపివేస్తుందని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను మొత్తం దేశానికి జరుగుతున్న రాజకీయ పోరుగా భావించాలని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో రెండు పరస్పర విరుద్ధ సిద్ధాంతాల మధ్య పోటీ నెలకొందని.. ఒకటేమో ప్రజాసంక్షేమంపై దృష్టి సారించగా, మరొకటి కొంతమంది సంపన్నులకు ప్రయోజనం చేకూర్చుతోందని వ్యాఖ్యానించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కారు గత ఐదేళ్లలో 400-500 మంది పారిశ్రామికవేత్తలకు చెందిన రూ.10 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని ఆరోపించారు. ''పన్ను చెల్లింపుదారుల డబ్బును ఎలా ఖర్చు చేయాలో ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయి. బీజేపీ మోడల్ ప్రకారం రూ.వేల కోట్ల ప్రజా సొమ్మును ఆ పార్టీ తన సన్నిహితులకు రుణాలుగా ఇచ్చి.. ఆ తర్వాత మాఫీ చేస్తుంది. అదే ఆప్ మాత్రం.. సామాన్యులకు మేలు చేకూర్చేలా ఉచిత విద్యుత్, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలపై దృష్టిసారిస్తుంది. ఢిల్లీలోని ప్రతి ఇంటికి నెలకు దాదాపు రూ.25 వేల విలువైన ప్రయోజనాలు అందిస్తుంది'' అని కేజ్రీవాల్ ఓ మీడియా సమావేశంలో తెలిపారు. ఒకవేళ బీజేపీ అధికారంలోకి వస్తే స్థానికంగా ఆప్ ప్రవేశపెట్టిన పథకాలను నిలిపివేస్తుందన్నారు. తాము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఉచితాలుగా బీజేపీ పేర్కొనడాన్ని కేజ్రీవాల్ ఖండించారు. ఒకవైపు బడా వ్యాపారవర్గాలకు భారీ రాయితీలు ఇస్తూ.. మధ్యతరగతి ప్రజల్లో మాత్రం అపరాధ భావనను సృష్టించేందుకు యత్నిస్తోందని విమర్శించారు. ''ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్ వంటి పథకాలను నిలిపేస్తామని బీజేపీ ఇప్పటికే చెప్పింది. ఒకవేళ ఆ పార్టీ ఎన్నికైతే మీరు ఈ వ్యయాలను భరించగలరా?'' అని ప్రజలనుద్దేశించి ప్రశ్నించారు.

# వాళ్లను సరిహద్దులకు పంపుతా.. లేకపోతే తొలగిస్తా: ట్రంప్



వాషింగ్టన్,జనవరి 26: ట్రంప్ పదవి చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ వ్యయాలు తగ్గించే పనిని చురుగ్గా ముందుకు తీసుకెళుతున్నారు. తాజాగా ఆ దేశంలో పన్నులు వసూళ్లు చేసే ఇంటర్నెల్ రెవెన్యూ సర్వీస్‌లో కొత్తగా చేరిన 90,000 మంది ఏజెంట్లను సరిహద్దులకు పంపనున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ విషయాన్ని లాస్ వేగాస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రస్తావించారు. 'వారిలో 88,000 మందికి ఉద్యోగాలు ఇవ్వడమో.. లేదా నియమించుకొనేందుకు ప్రయత్నించడమో చేశాము. ఇప్పుడు వారిని తొలగించడమో.. లేదా సరిహద్దులకు పంపడమో చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. వారికి తుపాకులు ఇచ్చి బోర్డర్స్‌కు పంపడమే సరైన పని అనుకొంటాను' అని వ్యాఖ్యానించారు.

ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన కొన్ని గంటల్లోనే ఫెడరల్ ఉద్యోగుల నియామకాలను 90 రోజులపాటు స్తంభింపజేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జాతీయ భద్రత, ప్రజారక్షణ విభాగాలకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. కానీ, ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ విభాగం మాత్రం ట్రంప్ కార్యవర్గం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ ఆదేశాలు ఇచ్చే వరకు ఆపేయాల్సిందే.

మరోవైపు ట్రంప్ సరికొత్త ఎక్స్టర్నల్ రెవెన్యూ ఆఫీస్‌ను ప్రారంభిస్తున్నారు. విదేశాల నుంచి పనులు ఇతర మార్గాల్లో వచ్చే ఆదాయాలను అదే వసూలు చేస్తుంది. తాజాగా అమెరికాలో కొత్త ప్రభుత్వం కెనడా, మెక్సికోలపై భారీగా టారిఫ్‌ను విధించనుంది. వీటిని కూడా ఆ కార్యాలయమే చూసుకోనుంది.

మరోవైపు అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌లను నిర్వీర్యం చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌పై సంతకం చేశారు. ఈ నేపథ్యంలోనే సిబ్బంది నిర్వహణ కార్యాలయం మెమో విడుదల చేసింది. దాని ప్రకారం.. డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ (డీఈఐ) సిబ్బంది అందరినీ వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగా తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అదే సమయంలో డీఈఐ శిక్షణను తక్షణమే ముగించాలని ఆదేశించిన విషయం తెలిసిందే.

# విద్యార్థి పర్మిట్లను తగ్గించిన కెనడా

ఒట్టావా, జనవరి 26: కెనడా వరుసగా రెండో ఏడాదీ అంతర్జాతీయ విద్యార్థులకు జారీ చేసే పర్మిట్ల సంఖ్యను తగ్గించనుంది. గృహ, ఆరోగ్యం, ఇతర సేవలు అందించడంలో పాలకులు రాజకీయంగా, ప్రజా బాహుళ్యం నుంచి తీవ్ర ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న క్రమంలో దాని నుంచి బయటపడటానికి ఈ చర్య చేపట్టినట్టు స్థానిక వార్తా సంస్థలు తెలిపాయి. ఈ ఏడాది 4,37,000 అంతర్జాతీయ విద్యార్థి పర్మిట్లను జారీ చేయాలని ఆ దేశ వలస శాఖ శుక్రవారం నిర్ణయించింది. 2024తో పోలిస్తే ఇది 10 శాతం తక్కువ. జనాభా సంఖ్య పెరిగిపోవడంతో కెనడాలో ఇండ్ల లభ్యత సమస్య తీవ్రమైంది. 2023లో ఆ దేశం పరిమితికి మించి 6,50,000 విద్యార్థి పర్మిట్లను జారీ చేసింది. దీంతో మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలపై ప్రభావం పడి, దేశ ప్రజల నుంచి




ప్రతికూలత రావడంతో ప్రధాని జస్టిన్ ట్రూడో విద్యార్థుల పర్మిట్ల సంఖ్యను తగ్గిస్తూ వస్తున్నారు. విద్యార్థుల పర్మిట్ల జారీకి సంబంధించి నిబంధనలను కూడా కఠినతరం చేశారు.

# 100వ ప్రయోగానికి ఇస్రో సిద్ధం..! ప్రయోగ వేదికపైకి జీఎస్ఎల్వీ 15ఎఫ్ రాకెట్..!

శ్రీహరికోట, జనవరి 26: భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో మైలు రాయికి చేరుకునేందుకు సిద్ధమైంది. జనవరి 29న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి వందో ప్రయోగం చేపట్టనున్నది. జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్ను నింగిలోకి పంపనున్నది. ఈ రాకెట్ ద్వారా ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని భారత్ స్పేస్లోకి పంపనున్నది. అయితే, జీఎస్ఎల్వీ-15 రాకెట్తో ఎన్వీఎస్ ఉపగ్రహం అనుసంధాన ప్రక్రియ పూర్తయ్యిందని ఇస్రో ఆదివారం పేర్కొంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొంది. ప్రయోగం సందర్భంగా కౌంట్‌డౌన్‌లో మూడురోజుల కంటే తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని ఇస్రో పేర్కొంది.

జీఎస్ఎల్వీ-ఎఫ్ 15 రాకెట్ ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని భూస్థిర లక్ష్యలో ప్రవేశపెడుతుందని పేర్కొంది. షార్‌లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ప్రయోగం చేపట్టనున్నట్లు తెలిపింది.

ఈ ఉపగ్రహం సెకండ్ జెనరేషన్ శాటిలైట్



కాగా.. ఎన్వీఎస్-01 ఉపగ్రహాన్ని 29 మే 2023న ఇస్రో నింగిలోకి పంపింది. ఇది ఎన్వీఎస్-02 ఉపగ్రహం ఎన్వీఎస్ సిరీస్‌లో రెండో ఉపగ్రహం. ఎల్1, ఎల్5, ఎస్ బ్యాండ్లలో నావిగేషన్ పేలోడ్లను.. అలాగే తొలితరం ఉపగ్రహం ఎన్వీఎస్-01లో ఉన్నట్లుగానే సీబ్యాండ్లో రేజింగ్ పేలోడ్స్ ఉంటాయి. నావిక్ అనేది భారతదేశ స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. భారత భూభాగం నుంచి దాదాపు 1500 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్న ప్రాంతాల్లో వినియోగదారులకు ఖచ్చితమైన స్థానం, వేగం, సమయం సేవలను అందించడం దీని ఉద్దేశం. కొత్త శాటిలైట్‌తో దేశీయ నావిగేషన్ వ్యవస్థ నావిక్ మరింత విస్తృతం కానున్నది. ఈ ఉపగ్రహాన్ని బెంగళూరులోని యూఆర్ రావు శాటిలైట్ సెంటర్లో రూపొందించగా.. ఇతర శాటిలైట్ సెంటర్లు సహకారం అందించాయి. జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్ జీఎస్ఎల్వీ సిరీస్లో 17వది కావడం విశేషం. దేశీయ క్రయోజెనిక్ స్టేజ్ కలిగిన 11వ రాకెట్. ఈ ప్రయోగం ద్వారా ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని జియోసింక్రనస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్‌లోకి ఇస్రో ప్రవేశపెడుతుంది.

## అమెరికా రక్షణ మంత్రిగా పీట్ హెగ్సెత్



వాషింగ్టన్, జనవరి 26:అమెరికా రక్షణ మంత్రి(డిఫెన్స్ సెక్రటరీ)గా పీట్ హెగ్సెత్ ఎన్నికను అమెరికా సెనేట్ ధృవీకరించింది. రక్షణ మంత్రిగా పీట్ హెగ్సెత్ పేరును అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ ముందుగానే ఎంపిక చేసినప్పటికీ లైంగిక దాడి, మద్యపాన వ్యసనం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న హెగ్సెత్ ఎన్నికపై సెనేట్లో 50 శాతం అనుకూలంగా, 50 శాతం వ్యతిరేకంగా ఓట్లు పడ్డాయి.ఉపాధ్యక్షుడు జెడీ వాన్స్ తన ఓటును ఉపయోగించుకుని హెగ్సెత్ గెలుపునకు మార్గం సుగమం చేశారు.

## ట్రాక్టర్లతో రైతుల ర్యాలీ..

# మద్దతు ధర కోసం డిమాండ్

చండీగఢ్,జనవరి 26: రిపబ్లిక్ డే సందర్భంగా రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. తమ పంటలకు కనీస మద్దతు ధరపై కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గణతంత్ర దినోత్సవం రోజున కేంద్రానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ట్రాక్టర్లతో రైతులు నిరసన తెలపాలని సంయుక్త కిసాన్ మోర్చా జనవరి 8న పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం పంజాబ్, హర్యానాతోపాటు పలు రాష్ట్రాల్లో రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. కాగా, 2024 ఫిబ్రవరి 13 నుంచి పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరిలో రైతులు నిరసన కొనసాగిస్తున్నారు. పంటలకు కనీస మద్దతు ధరతోపాటు రుణ మాఫీ, రైతులు, కార్మికులకు పెన్షన్లు, 2021లో లఖింపూర్ ఖేరీ హింసా బాధితులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే 2020 నుంచి 2021 వరకు ఢిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన నిరసనల కంటే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సంయుక్త కిసాన్ మోర్చా తాజాగా హెచ్చరించింది.



# కార్చిచ్చుకు వరుణుని కరుణ

కాలిఫోర్నియా, జనవరి 26: అమెరికాలోని లాస్ ఏంజెలెస్లోని వేల భవనాలు, భారీ విస్తీర్ణంలో అడవులు కార్చిచ్చుకు కాలి బూడిదై పోతున్నాయి. ఈ ప్రభావాన్ని తగ్గించేందుకు అగ్నిమాపక బృందాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న వేళ వరుణుడు కరుణించాడు. కార్చిచ్చు ప్రభావిత దక్షిణ కాలిఫోర్నియాలో ఈ సీజన్లో తొలి వర్షం నమోదైంది. కొత్తగా మంటలు చెలరేగకుండా ఇది దోహదం చేయనున్నట్లు



అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో కాలిపోయిన కొండప్రాంతాల నుంచి వచ్చే విషపూరిత బూడిద ప్రవాహం కొత్త సమస్యలు తెచ్చిపెట్టే ప్రమాదముందనే ఆందోళన మొదలైంది.అగ్ని ప్రభావిత ప్రాంతాల్లో వృక్షాలను తొలగించడం, ధ్వంసమైన రోడ్లను బాగు చేయడం వంటి పనుల్లో లాస్ ఏంజెలెస్ కౌంటీ సిబ్బంది నిమగ్నమయ్యారు. ఇదే సమయంలో ఈ ప్రాంతంలో వర్షం కురవనుందని వాతావరణశాఖ అంచనా వేసింది. కార్చిచ్చు ప్రభావిత ప్రాంతాల్లో శనివారం రాత్రి చిన్నపాటి వర్షం మొదలుకాగా.. మరో మూడు రోజులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ పరిణామంతో కొన్ని వారాలుగా ఉక్కిరిబిక్కిరి అవుతోన్న అనేక ప్రాంతాలు ఊపిరి పీల్చుకుంటున్నాయి.మరోవైపు కొండప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ సంభవిస్తే శిథిలాలు, బూడిద వంటివి దిగువ ప్రాంతాలను ముంచెత్తే ప్రమాదం ఉందని, ఇందుకోసం సంసిద్ధంగా ఉండాలని నేషనల్ వెదర్ సర్వీస్ వెల్లడించింది. ముఖ్యంగా కార్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, బ్యాటరీలు, భవన నిర్మాణ సామగ్రి, ఫర్నీచర్లతో పాటు ఇతర వస్తువుల్లో ఉండే రసాయన పదార్థాలు, ఆస్బెస్టాస్, ప్లాస్టిక్, సీసం వంటివి పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయనే ఆందోళన మొదలైంది. దీంతో ఈ కాలుష్య కారకాల ప్రభావాన్ని తగ్గించేందుకు స్థానిక ప్రభుత్వం చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది.

# ఇజ్రాయెల్‌కు 2,000 పౌండ్ల బాంబులు

- బైడెన్ ఆపారు.. ట్రంప్ ఇచ్చారు

వాషింగ్టన్,జనవరి 26: ఇజ్రాయెల్‌కు బంకర్ బస్టర్ బాంబుల సరఫరాను పునరుద్ధరించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ నిర్ణయించారు. గాజాలో విధ్వంస తీవ్రతను తగ్గించేందుకు గత బైడెన్ సర్కారు తీసుకొన్న నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పక్కనపెట్టారు. ఇజ్రాయెల్‌కు 2,000 పౌండ్ల బరువున్న బాంబులను అమెరికా సరఫరా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయాన్ని శ్వేతసౌధం వర్గాలు ఆంగ్ల వార్తా సంస్థకు వెల్లడించాయి. రానున్న రోజుల్లో దాదాపు 1,800 ఎంకే-84 బాంబులను ఇజ్రాయెల్‌కు సరఫరా చేయనున్నారు. వీటిని బంకర్ బస్టర్లు అని కూడా అంటారు. ట్రంప్ నిర్ణయాన్ని ఇప్పటికే పెంటగాన్ ప్రతినిధులు టెల్ అవీవ్కు వెల్లడించారు. గతంలో ఈ బాంబులను జనావాసాలపై వాడుతున్నారని ఆందోళనలు వ్యక్తం కావడంతో బైడెన్ వీటిని నిలిపేశారు. దీంతో అవి గోదాముల్లోనే ఉండిపోయాయి. ఈ నిర్ణయంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇజ్రాయెలే స్వయంగా దేశంలో ఈ బాంబులను తయారు చేసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు కొన్ని రక్షణ సంస్థలకు కాంట్రాక్టులు కూడా ఇచ్చింది. వాస్తవానికి గతంలో అమెరికానే దాదాపు 10,000 ఎంకే-84లను ఇజ్రాయెల్కు సరఫరా చేసింది. అమెరికాలో ఇజ్రాయెల్ రాయబారి మైక్ హెర్జోగ్ ఇటీవల స్పందిస్తూ.. బైడెన్ నిర్ణయాన్ని ట్రంప్ రద్దు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తాజాగా ఎంకే-84 సరఫరాను పునరుద్ధరిస్తూ అమెరికా నిర్ణయం తీసుకొంది.

**గ్రీన్‌లాండ్ కోసం డెన్మార్క్ ప్రధానికి బెదిరింపులు**

అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన కొన్ని రోజులకే డొనాల్ ట్రంప్.. ఇతర దేశాలపై బల ప్రదర్శనకు దిగుతున్నారు. గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు డెన్మార్క్ ప్రధాని మెటె ఫ్రెడెరిక్స్‌పై ట్రంప్ బెదిరింపులకు పాల్పడ్డాడని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. డెన్మార్క్‌ను సుంకాలతో శిక్షిస్తానని ట్రంప్ ఫోన్‌కాల్‌లో హెచ్చరించినట్టు ఆ కథనం పేర్కొన్నది. ఇటీవల వీరిద్దరి మధ్య 45 నిమిషాలపాటు సాగిన ఫోన్ కాల్ సంభాషణలో అధ్యక్షుడు ట్రంప్ తన అభిప్రాయాలను ఘాటైన స్వరంతో వినిపించారని సంబంధిత అధికారులు చెబుతున్నారు. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ మాటల్ని డెన్మార్క్ ప్రధాని తోసిపుచ్చటంతో, ట్రంప్ మాటల ధోరణి వేరే విధంగా మారిందని, ఒక దశలో బెదిరింపులకు పాల్పడ్డారని ఆ అధికారులు పేర్కొన్నారు. గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నామని ట్రంప్ చెప్పినట్టు సమాచారం. అయితే దానిని అమ్మడంపై తమకు ఎలాంటి ఆసక్తి లేదని డెన్మార్క్ ప్రధాని సమాధానమిచ్చారట. ఫోన్‌కాల్‌లో ట్రంప్ సంభాషించిన తీరుకు తాము దిగ్భ్రాంతికి గురయ్యామని అధికారులు వెల్లడించారు. డెన్మార్క్ తిరస్కరణతో అమెరికా నుంచి ప్రతీకార చర్యలు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

# కోల్కతా రిపబ్లిక్ డే పరేడ్‌లో ఆకట్టుకున్న రోబో డాగ్స్

కోల్కతా,జనవరి 26: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్కతాలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో ఆర్మీకి చెందిన రోబో డాగ్స్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. మల్టీ యుటిలిటీ లెగ్డ్ ఎక్విప్మెంట్‌గా పేర్కొన్న రోబోటిక్ డాగ్‌కు సంజయ్ అని పేరుపెట్టారు. ఈ రోబో డాగ్స్ మెట్లతోపాటు కొండలను నిటారుగా ఎక్కగలవు. జీవ, రసాయన, అణు పదార్థాలను పసిగట్టే సెన్సార్లు కలిగి ఉన్నాయి. నిఘాతోపాటు బాంబులను గుర్తించి వాటిని నిర్వీర్యం చేయడం వంటి సేవల కోసం ఈ రోబో డాగ్స్‌ను ఆర్మీ వినియోగిస్తున్నది. 15



కిలోల బరువును ఇవి మోస్తాయి. అలాగే -40 డిగ్రీల నుంచి 55 డిగ్రీల సెల్సియస్ వరకు తీవ్ర ఉష్ణోగ్రతల్లో కూడా ఇవి పని చేస్తాయి. ఆర్మీలోని వివిధ యూనిట్లలో సుమారు వంద వరకు రోబో డాగ్స్ ఉన్నట్లు అధికారులు తెలిపారు. కాగా, కోల్కతాలోని రెడ్ రోడ్లో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్లో బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఎం మమతా బెనర్జీ కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఆర్మీ, నేవీ, వైమానిక దళం, బెంగాల్ పోలీసులు, కోల్కతా పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, విపత్తు నిర్వహణ బృందాలు కవాతులో పాల్గొన్నాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

## త్రివిధ దళాల కుటుంబాలకు సపోర్ట్ మంచు విష్ణు ఔదార్యం

తిరుపతి,జనవరి 26: తెలుగు సినిమా నటుడు మంచు విష్ణు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంతో మందికి స్ఫూర్తిని కలిగించే నిర్ణయం తీసుకున్నాడు. దేశం కోసం త్యాగాలు చేసిన త్రివిధ దళాల కుటుంబాలకు తనవంతుగా సపోర్ట్ నిలిచేందుకు ముందుకొచ్చాడు. మంచు మోహన్ బాబు విశ్వవిద్యాలయం ప్రో ఛాన్సలర్ అయిన విష్ణు సాయుధ బలగాల త్యాగాలను గుర్తు చేసుకుంటూ.. వారిని గౌరవించే విధంగా ముఖ్యమైన కార్యక్రమాన్ని చేస్తున్నట్టు ప్రకటించాడు. త్రివిధ దళాల్లో పనిచేస్తున్న తెలుగు వారి పిల్లలకు 50 శాతం స్కాలర్ షిప్‌ను అందించబోతున్నట్టు తెలియజేశాడు. ఈ అద్భుతమైన కార్యక్రమం తెలంగాణ, ఏపీలకు మాత్రమే కాకుండా భారతదేశంలోని అన్ని తెలుగు కుటుంబాలకు వర్తించనుంది. మోహన్ బాబు యూనివర్సిటీలో అందించే అన్నికోర్సులకు ఈ స్కాలర్ షిప్ వర్తింపజేయనున్నట్టు తెలియజేశాడు.మన దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసే మన సైనికుల సేవలకు గౌరవ సూచకంగా.. కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలియజేశాడు మంచు విష్ణు. కాగా రెండేళ్ల క్రితం మంచు విష్ణు 120 మంది అనాథ పిల్లలను దత్తత తీసుకున్నాడని తెలిసిందే.



# సంక్షేమ రాజ్యానికి కేరాఫ్ తెలంగాణ

- ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం
- అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- ఇందిరమ్మ రాజ్యం లో పేద వారి ఇంటి కల నెరవేరబోతుంది
- నిబంధనల ప్రకారం అధికారులు లబ్ధిదారులను ఎంపిక
- ప్రభుత్వ సంక్షేమ పథకాలకి దరఖాస్తు నిరంతర ప్రక్రియ
- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులను ప్రారంభించిన.
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**సూర్యాపేట జనవరి 26 (మనం ప్రతినిధి):** సంక్షేమ రాజ్యానికి చిరునామాగా తెలంగాణ రాష్ట్రం నిల్చిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ అలాగే జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట మండలం, కె టి అన్నారం గ్రామంలో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతుభరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిధిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికి 76 వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకి ఇచ్చిన మాట మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు అనే నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తమని తెలిపారు. ప్రజలందరు కలిసి ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం వచ్చిన ఒక్క సంవత్సరం లోనే ఆరు గ్యారెంటీ లు అమలు చేశామని , ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశల వారీగా ఒక్కొక్క ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 22 వేల కోట్లతో రైతులకి రుణమాఫీ చేశామని, సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద 12,000 ఈరోజు నుండి ఇస్తున్నామని పేర్కొన్నారు.భూమిలేని రైతు కూలీల కొరకు 12,000 ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, అర్హులైన నిరుపేదలకి ఇళ్ళు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత పదేండ్లు గా ఇవ్వని రేషన్ కార్డులు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తు లు స్వీకరిస్తున్నామని,పరిశీలన చేసి అర్హత ఉంటే అందరికి అందజేస్తామని చెప్పుకొచ్చారు. అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులని గుర్తించాలని అలాగే ప్రజలు ఎవరికైనా అర్హత లేకుండా పథకాలు పొందితే తెలియజేసి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.అందరికి సంక్షేమ పథకాలు అమలు చేయుటకు గౌరవ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని క్యాబినెట్ అంత నిరంతరం కృషి చేసి సంక్షే మ పథకాలు చివరి వ్యక్తి వరకు ఇస్తామని మరోమారు తెలిపారు.

**వ్యవసాయ రంగానికి నీటి విడుదల షెడ్యూలు ప్రకటించాలి....**

సభకి అధ్యక్షత వహించిన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు. జగదీష్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల ముందు పార్టీలు ఇచ్చిన వాగ్దానాల మేరకు అన్ని పథకాలు అందజేయాలనీ, అధికారంలో ఎవరు ఉన్న ప్రజలకి ఏమైతే







అత్యవసరం ఉంటాయో వాటిని గుర్తించి ఒక్కొకటి అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని తెలిపారు. కాళేశ్వరం నీరు గతంలో తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల తోపాటు కోదాడ కొంతమంది బాగానికి నీరు ఇచ్చి రైతులను ఆదుకున్నామని రైతులు ఇబ్బంది పడుతున్నారని నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించి రైతులని ఆదుకోవాలని అన్నారు. ఈ రోజు విడుదల చేసిన నాలుగు పథకాలు అర్హులైన అందరికి ఇవ్వాలని, ఎవరికైనా రాకపోతే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

**పేదల ప్రభుత్వం....**

రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలందరి ఆశీర్వాదం తో 13 నెలల క్రితం అధికారం లోకి వచ్చి నేడు ఒకేరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు పథకాలు ప్రారంభించటం ఎంతో సంతోషంగా ఉందని ఇది పేదల ప్రభుత్వమని అన్నారు ఎన్నికలో ఇచ్చిన 6 గ్యారంటీ లు అమలు చేస్తున్నామని తెలిపారు. పేదవానికి పదేండ్ల క్రితం పక్కా ఇళ్ళు నిర్మించామని మళ్ళీ ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలో ఇళ్ళు కట్టుకునే ప్రతి పేదవానికి 5 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు అనే నాలుగు పథకాలు అమలు చేస్తామని తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ప్రజాపాలన గ్రామ సభలో సంక్షేమ పథకాల జాబితా లో పేరు లేకపోతే ఆందోళన పడాల్సిన అవసరం లేదు ఆ జాబితా ప్రజాపాలన, కుల గణన, మీ సేవలో దరఖాస్తు చేసుకున్న పేర్లు మాత్రమే చివరి జాబితా కాదు అని రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లాంటి పథకాలకి దరఖాస్తు నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ అన్నారు. నేడు ప్రారంభించిన నాలుగు పథకాలకు పథకం వారీగా మరోసారి కింద చూపిన విధంగా అర్హతలనుకలెక్టర్ ప్రజల కి తెలియపర్చారు.

**రేషన్ కార్డులు....**

ప్రజాపాలన గ్రామ సభలో చదివిన పేర్లు గతంలో ప్రజాపాలన సభలో, కులగణన సర్వేలో, మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న పేర్లు మాత్రమే అని ఆ జాబితాలో పేర్లు లేకపోతే ఆందోళన పడకుండా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రేషన్ కార్డు కొరకు మెట్ట పొలం ఏడున్నర(7.20) ఎకరాలు,తరి పొలం మూడున్నర (3.20) ఎకరాలు ఉన్నవారు అర్హులని,గ్రామీణ ప్రాంతం లో 1,50,000 ఆదాయం అలాగే పట్టణ ప్రాంతం లో 2,00,000 ఆదాయం ఉన్నవారు అర్హులని అంతకు మించి ఆదాయం ఉన్న, పరిధికి మించి పొలం ఉన్న,కుటుంబ సభ్యులలో ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఉన్న, ఆదాయ పన్ను కట్టిన వారు రేషన్ కార్డుకి అనర్హులు అవుతారని తెలిపారు.అర్హులైన చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు ఇస్తామని అప్పటి వరకు నిరంతరం రేషన్ కార్డులకి దరఖాస్తు చేసుకోవచ్చు అని పేర్కొన్నారు.కొత్తగా పెళ్లి అయిన వారు కొత్త కార్డు కొరకు , పిల్లల పేర్లు రేషన్ కార్డులో లేకపోతే అదనపు కుటుంబ సభ్యులుగా రేషన్ కార్డులో చేర్చుటకు ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రం లో దరఖాస్తు ఎప్పుడైనా చేసుకోవచ్చని సూచించారు.

**ఇందిరమ్మ ఇండ్లు....**

యస్ సి, ఎస్టీ లకు 6 లక్షలు, బి సి, అగ్రవర్ణ పేదలకు 5 లక్షలు పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని ప్రభుత్వం తరుపున అర్హులైన ఇల్లు కట్టుకునే యస్ సి, ఎస్టీ వర్గాలకి చెందిన వారికి 6 లక్షలు, బి సి అలాగే అగ్రవర్ణ పేదలకు 5 లక్షలు ఆర్థిక సహాయం చేయబోతుందని గ్రామ సభలలో చదివిన జాబితాలో పేరు లేకపోతే ఎంపిడిఓ కార్యాలయం లోని ప్రజపాలన సేవ కేంద్రం లో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.మొదట సొంత స్థలం ఉన్న పేద వారికి ప్రాధాన్యతనిస్తూ దశల వారీగా అందరు ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం సహాయం చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

**రైతు భరోసా....**

సాగు చేయు ప్రతి ఎకరానికి 12000ఈ పథకం ద్వారా సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కొరకు సంవత్సరానికి రెండు విడుతలలో కలిపి 12000 ఆర్థిక సహాయం చేస్తారని అర్హులైన వారి జాబితా లో పేరు లేకపోతే ప్రజాపాలన సేవ కేంద్రం లో దరఖాస్తు చేసుకోవాలని తదుపరి అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి సేద్యం చేయు భూమికి రైతు భరోసా వర్తించేలా చూస్తారని తెలిపారు ఇందిరమ్మ

**ఆత్మీయ భరోసా.....**

రైతు కూలీలకి 12000.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని నిరుపేద రైతు కూలీలకి తెలంగాణ ప్రభుత్వం సంవత్సరానికి రెండు విడుతలలో 12000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తుందని 2023-24 ఆర్థిక సంవత్సరం లో 20 రోజులు ఉపాధి హామీ పథకం చేసి భూమి లేని వారు అర్హులు....అర్హత ఉండి పేరు లేకపోతే ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవ కేంద్రం లో దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.

పై నాలుగు పథకాలకి ఎలాంటి పైరవిలకి ఆస్కారం లేకుండా కుల,మతాలకి అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. అదేవిధంగా కె టి అన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 123 లబ్ధిదారులు ఉన్నారని (స్థలం ఉన్న వారు 101,స్థలం లేనివారు 33) వారిలో ఉయ్యాల ఉమ, వీరమళ్ళు యమున, నక్కల సుస్మిత, కొప్పు ఉమ, సాహిని రెస్మా లకి, నూతన రేషన్ కార్డులు 104 మంది లబ్ధిదారులు ఉన్నారని వారిలో కప్పల మౌనిక, మాద్గుల రమణ, నక్కల సంధ్య, కొణిదెల సుస్మా, వీరమళ్ళు త్రివేణి లకు అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 18 మంది లబ్ధిదారులున్నారని వారిలో గంధం లక్ష్మమ్మ, సామ లక్ష్మమ్మ, కూరెళ్ల జానకమ్మ, మహిళరావు శాంతి, షేక్ షాతాబి లకి రైతు భరోసా కింద 865 మంది రైతులకి చెందిన 1502 ఎకరాలు సాగు చేయుటకు యోగ్యత ఉందని గుర్తించటం జరిగిందని ఎకరానికి 6000 చొప్పున కప్పల పద్మ, నక్కల యాదమ్మ, కప్పల మంగమ్మ లకి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా అర్హత పత్రాలు అందజేశారు.మిగిలినా వారికి శాఖల వారీగా ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పథకాల అర్హత పత్రాలు లబ్ధిదారులకి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ వేణు మాధవ్,డి ఆర్ డి ఓ వి వి అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారీ రాజేశ్వర్,డి పి ఓ నారాయణ రెడ్డి,తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంపిడిఓ,పంచాయతీకార్యదర్శి,అధికారులు సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పత్రిక రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన పత్రిక మనం దిన పత్రిక

- మనం దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే



**అడవిదేవులపల్లి, జనవరి 26(మనం న్యూస్):** పత్రిక రంగంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన పత్రికలలో మనం దిన పత్రిక విశేషధరణ పొంది ముందున్నదని మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి (బిఎల్ ఆర్ )అన్నారు. ఆదివారం నాడు మండల కేంద్రంలోని ముదిమాణిక్యం గ్రామంలో నూతన పథకాల ప్రారంభోత్సవకార్యక్రమనికి విచ్చేసిన వారు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలా శ్రీనివాస్ తో కలిసి ఆయన సంచలన కథనాలతో తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రజాధరణ పొందుతున్న మనం దినపత్రిక 2025నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ.. పత్రికా రంగం లో మనం పత్రిక అందరికి అందుబాటులోకి వచ్చి పాఠకుల మన్ననలను పొందిందని అన్నారు.ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో మనం దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుకును వినిపిస్తుందని వారు అన్నారు.ఎప్పటికప్పుడు వార్తలను సేకరించి మనం పత్రిక మీడియా ఒక కొత్త ఒరవడితో ప్రజల ముందుకొచ్చి అనతి కాలంలోనే అన్ని వర్గాల్లో మంచి పేరు తెచ్చుకుందని తెలిపారు . అంతేకాకుండా ఎప్పటికప్పుడు వాస్తవాలను ప్రజల ముందుంచి కొత్త ట్రెండును సృష్టించిందన్నారు.మనం తెలుగు దిన పత్రిక మరింత మంచి కథనాలతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ మోసిన్ బిన్ అహ్మద్, తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్. ఐ శ్యామ్ సుందర్, అమిర్ ఆలీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామావత్ బాలు నాయక్,కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ అడ్వాకెట్ కంచుకొమ్ముల శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరావు, బండి నర్సింహా రావు,గోప గాని హనుమంతు, ముదిమాణిక్యం గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లి చంద్రయ్య (చిరంజీవి ),నక్క వెంకటేశ్వర్లు, బొడ్డు పల్లి నారాయణ,బంగారు నాయక్, కొర్ర అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం వల్లే ప్రజలకు హక్కులు వచ్చాయి



- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, గౌరవాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, గార్లపాటి కృష్ణారెడ్డి

**నల్లగొండ, జనవరి 26 (మనం ప్రతినిధి):** రాజ్యాంగం వల్లే ప్రజలకు హక్కులు వచ్చాయని, అమరుల త్యాగాలతో సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్య ఫలాలు ప్రజలందరికీ అందించడమే రాజ్యాంగ నిర్మాతల ఆశయమని నల్గొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నల్గొండ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. స్వతంత్ర భారతదేశంలో స్వయం పాలన అమలులోకి వచ్చి, భారతదేశాన్ని సార్వభౌమాధికార, సర్వసత్తాక, గణతంత్ర దేశంగా చాటుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికీ 76 ఏళ్ళు అయిందని గుర్తు చేశారు. అన్ని వర్గాలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సమ ప్రాధాన్యం, సమాన భాగస్వామ్యం దక్కేలా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కలలుగన్న సమ సమాజ సాధనకు ప్రభుత్వాలతో పాటు జర్నలిస్టులు కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వంగాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి, ఉపాధ్యక్షులు కట్టా సుధాకర్, మదనాచారి, కార్యదర్శులు నేతి ఉపేందర్, మహమ్మద్ సయ్యద్, పిట్టల రామకృష్ణ, ఉయ్యాల లింగయ్య, రవీందర్, కార్యవర్గ సభ్యులు పి అశోక్ కుమార్, ఎం యాదగిరి, వెంకన్న, రాంప్రసాద్, దశరథ, అంజయ్య, వేంకటేశ్వర్లు, దోటి శ్రీనివాస్, సోమ శేఖర్, కే. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- పేదరిక నిర్మూలన లేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకు
- అన్ని రంగాలు పురోగతి చెందినప్పుడే సమాన అభివృద్ధి
- దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా చేసేందుకు కృషి
- విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో ఎంతో పురోగతి
- ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తాం
- 76 వ గణతంత్ర దినోత్సవవేడుకల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్





**సూర్యాపేట, జనవరి 26 (మనం ప్రతినిధి):** ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.ఆదివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్తో కలిసి పాల్గొన్నారు. ఈ వేడుకలలో భాగంగా కలెక్టర్ పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. 76వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా జరుపుకుంటున్న వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికారులకు, పాత్రికేయులకు, విద్యార్థినీ విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా.... ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ.....మనందరికి పండుగ రోజు. ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా భారతదేశమును నిలుపుకునేందుకు భారతరత్న డా. బి.ఆర్. అంబేడ్కర్ గారి సారథ్యంలో భారత రాజ్యాంగం 1950, జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నామని భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన అమరవీరులకు, భారత రాజ్యాంగం రూపొందించిన రాజ్యాంగవేత్తలకు జోహార్లు అర్పిస్తున్నాను అని అన్నారు.డా. బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించబడిన భారత రాజ్యాంగం వివిధ వర్గాలకు, ముఖ్యంగా సమాజంలోని అణగారిన మరియు అణచివేతకు గురైన వర్గాలకు ప్రయోజనం చేకూర్చిందన్నారు. రాజ్యాంగం గిరిజనుల, షెడ్యూల్ కులాల, అభ్యున్నతికి, ప్రత్యేక రక్షణ నిబంధనలను, విద్యా, ఉపాధిలో రిజర్వేషన్లు, మహిళలకు ఓటు హక్కుతో సహా సమాన హక్కులు, మైనారిటీ హక్కుల రక్షణ వారి ప్రయోజనాలు, సామాజిక,ఆర్థిక న్యాయంపై ప్రాధాన్యత, అలాగే రాష్ట్ర విధానం యొక్క ఆదేశిక సూత్రాలు, సమాజంలోని పేద. బలహీన వర్గాల సంక్షేమాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని

అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం అవతరించి పదిన్నర సంవత్సరాలు పూర్తి చేసుకొన్నమని,రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కొరకు అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయుచున్నదని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని మీకు తెలియ చేయుటకు సంతోషిస్తున్నానని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రక్రియలో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఈ నాలుగు పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ పథకాల వివరాలు 21 జనవరి నుండి 24 జనవరి వరకు జరిగిన ప్రజాపాలన గ్రామ, వార్డు సభలల్లో ప్రజలకు వివరించి ఇంకనూ మిగిలిన దరఖాస్తులను కూడా తీసుకోవడం



జరిగుతుందని జిల్లాలోని ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబాలకు లబ్ది చేకూర్చాలనేది ప్రభుత్వం ఉద్దేశం అని స్పష్టం చేశారు.

**రైతు భరోసా...**

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే మొదటి ప్రాధాన్యతగా గుర్తిస్తూ వ్యవసాయ అభివృద్ధిలో భాగంగా పంట వేసిన, వేయకున్న సాగుకు యోగ్యమైన భూములకు రైతుభరోసా సహాయాన్ని సంవత్సరానికి ఎకరాకు 10 వేల నుండి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా...**

ప్రజా పాలనలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం అమలు చేస్తుందని తెలుపుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులకు హాజరైన, భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.

**త్వరలోనేనూతన రేషన్ కార్డులు...**

రేషన్ కార్డు లేని నిరుపేదలను గుర్తించి కొత్త రేషన్ కార్డు దరఖాస్తులు అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి అర్హులందరిని కుటుంబ సభ్యులుగా చేర్చడంతో పాటు కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అని ప్రజలకు స్పష్టం చేశారు.

**ఇందిరమ్మ ఇండ్లు...**

ప్రభుత్వం నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున ఇల్లు లేని నిరుపేదలకు వారి స్వంత స్థలంలో ఇల్లు నిర్మించుకొనుటకు ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయుటకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని లబ్దిదారులకు 5 లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు దశలలో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ మోడ్ పద్దతిలో మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం సమాచార పౌర సంబంధాల శాఖ చే ఏర్పాటు చేసిన జిల్లాలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శన ని కలెక్టర్ ప్రారంభించారు. వివిధ శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్ ని జిల్లా ఎస్పి తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ వేడుకల్లో.కోదాడ శాసన సభ్యురాలు నల్లమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు,అదనపు ఎ

స్పి జనార్దన్ రెడ్డి,డి ఆర్ డి ఎ పి డి వి వి అప్పారావు,ఆర్ డి ఓ వేణుమాధవ్,సి పి ఓ కిషన్,డిపిఓ నారాయణ రెడ్డి,డి ఈ ఓ అశోక్, డి టి డి ఓ శంకర్, యస్ సి వెల్ఫేర్ అధికారి లత, మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి,అధికారులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నవయుగ చైతన్య గ్రంథాలయానికి పుస్తకాలు బహుకరించిన దాతలు

**చిట్యాల, జనవరి 26(మనం న్యూస్):** చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామం నవయుగ చైతన్య గ్రంథాలయంలో జరిగిన 76 గణతంత్ర పురస్కరించుకొని గ్రంథాలయానికి ఒకటో తరగతి నుండి ఐఏఎస్ వరకు అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడే అతి ముఖ్యమైన సుమారు 30 వేల పైచిలుకు పుస్తకాలను బహుకరంచిన తాళ్ల వెల్లంల మరియు వెంబావి గ్రామాల మాజీ ఎంపీటీసీ సభ్యుడు వడ్డేపల్లి లక్ష్మీపతి నేత నవయుగ చైతన్య గ్రంథాలయం కమిటీకి అందజేశారు. తాళ్ల వెల్లంల గ్రామ చైతన్య యువకుడు ఏర్పుల వినోద్ కుమార్ విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే ముఖ్యమైన సుమారు ఎనిమిది వేల రూపాయల విలువ గల పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు. పుస్తకాలను బహుకరించిన దాతలను గ్రంథాలయ కమిటీ సభ్యులు




అభినందించారు. తదుపరి తాళ్ల వెల్లంల పాఠశాల లో జరిగిన 76వ ఘనతంత్ర దినోత్సవ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ విద్యార్థులకు సొంత ఖర్చుతో బహుమతులను అందజేశారు. నవయుగ చైతన్య గ్రంథాలయం నూతన అధ్యక్షుడు మరియు నల్లగొండ జిల్లా ఉత్తమ రైతు పజ్జూరు అజయ్ కుమార్ రెడ్డి పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించుట కొరకు ఒకటి నుండి ఏడు తరగతుల పిల్లలకు మొదటి, రెండవ క్యాష్ అవారడ్స్ పెద్ద మొత్తంలో అందజేశారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామ పంచాయితీ తాళ్ల వెల్లంల కార్యాలయం ముందు, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద మరియు సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమాల్లో యువతీ యువకులు, గ్రామ పెద్దలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం బాగుండాలంటే అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

- మంత్రి కొండా సురేఖ
- ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తుంది
- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్




**వరంగల్, జనవరి 26(మనంన్యూస్):** ప్రభుత్వం బాగుండాలంటే అధికారులు నిబద్ధతతో పనిచేయాలని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ తెలిపారు. ఆదివారం వర్ధన్నపేట మండలం వెంకట్రావుపల్లి ( బొక్కల గూడెం)లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంను ఆమె ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ సత్యశారదలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యేలు రైతుబంధు, రైతు రుణమాఫీ తమకు వద్దని బడుగు బలహీన మైనారిటీ వర్గాల ప్రజలకు చెందాలని కోరుకున్నారని అన్నారు. అందుకు సీఎం గారు అభినందించారు. ప్రజా పాలన ప్రభుత్వం గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించగలుగుతున్నామని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి తో పాటు రైతు రుణమాఫీ,సన్నాలకు 500 బోనస్ ఇప్పించడం వలన రైతు భరోసా కంటే బోనస్ ఎక్కువ మేలు చేసిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారని అన్నారు. ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద ప్రతి ఎకరానికి 12 వేల చొప్పున రెండు విడతలుగా 6 వేల రూపాయలను రెండు విడతలుగా సాగు చేసే భూమికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ఒక రూపాయి కూడా దుర్వినియోగం కావద్దనే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు దక్కేల అధికార యంత్రాంగం పనిచేయాలని అన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వగా, ప్రస్తుతం మన సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తుందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం విద్య, వైద్యం లక్ష్యంగా ముందుకు పోతుందనీ,ప్రభుత్వం బాగుండాలంటే ప్రభుత్వ అధికారులు నిబద్ధతగా పనిచేయాలని అందుకోసం జిల్లా కలెక్టర్ వారి యంత్రాంగం అహర్నిశలు పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను మంత్రి అభినందించారు.వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లు మా నియోజకవర్గానికి సరిపోవని, ఇక్కడ బడుగు బలహీన బీసీ మైనారిటీ కుటుంబ సభ్యులు ఎక్కువగా ఉన్నారని వారికి అదనంగా ఇల్లు పెంచాల్సిందిగా ఈ సందర్భంగా మంత్రిగారిని కోరారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజ సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించుటకు నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ముందుగా వెంకట్రావు పల్లె గ్రామ ప్రజలకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోవు నాలుగు సంక్షేమ పథకాలలో గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేసి నా లబ్ధిదారులకు గుర్తింపు పత్రాలను అందజేయడమైనదని,వెంకట్రావు పల్లె గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో మొత్తం దరఖాస్తులు రాగా 30 ఎంపిక చేసిన లబ్ధిదారుల సంఖ్య 21 రూ.1,26,000, ఆహార భద్రత కార్డులలో మొత్తం దరఖాస్తుల సంఖ్య 132 రాగా ఎంపిక చేసిన లబ్ధిదారులు 108 అందులో కొత్తవి 56 చేర్పులు 52. రైతు భరోసా లో లబ్ధిదారుల సంఖ్య 347 కాగా మొత్తం ఎకరాలు 851 కుగాను ఐదు లక్షల 5,224. ఇందిరమ్మ ఇండ్లు మొత్తం దరఖాస్తులు 110 కాగా ఎంపిక చేసిన లబ్ధిదారులు 91 మందికి మంజూరి పత్రాలను అందించడమైనది జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ విజయసాగర్, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**గన్నేరువరం, జనవరి 26(మనం న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జునస్వామి జాతర మహోత్సవానికి మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్, అర్చకులు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణకి శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందించారు.



# ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు

**వాజేడు, జనవరి 26 (మనం న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలో ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల స్థానిక పోలీస్ స్టేషన్, పిఎసిఎస్ కార్యాలయం, ప్రాథమిక వైద్యశాల, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, మండల విద్యా కార్యాలయంలలో సంబంధిత అధికారులు అంబేద్కర్, మోహన్ దాస్ కరంచంద్ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి చిత్రీకరించారు. అధికారులతో కొబ్బరికాయలు కొట్టించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. చివరిగా మండల మెజిస్ట్రేట్ రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించి, అంబేద్కర్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జనగణమన జాతీయగీతంను ఆలపించారు. మండలంలో గల నాగారం పాఠశాల నుండి విద్యార్థిని విద్యార్థులు మహనీయుల వేషధారణతో రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అధికారులు వారిని అభినందించారు.కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు, అధికారులకు, నాయకులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కాగా ఏ కార్యాలయములోనైనా అధికారులు స్వాతంత్ర



దినోత్సవానికి, గణతంత్ర దినోత్సవానికి తేడా లేకుండా చేయడం గమనార్హం. పైగా ఏ కార్యక్రమం చేపట్టామో దానిపై వివరణ లేకపోవడం వలన పిల్లలకు విషయపరిజ్ఞానం లేకుండా పోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గణతంత్ర దినోత్సవం అనగా భారతదేశ ప్రజలు తమని తాము పరిపాలించుకోవడం కోసం రాజ్యాంగం అనే పుస్తకమును సంపూర్ణంగా అమలుపరిచిన రోజు. ఈ కార్యక్రమానికి ఏ చిత్రపటాలను ఉంచాలో కొంతమంది అధికారులకు తెలియకుందా?? లేదా తెలిసిన ప్రశ్నించేవారు లేరు కదా అని ఇష్టంగా చేస్తున్నారా?? అని కొందరు మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రాజ్యాంగ రచన కమిటీలో ఉన్న వారి చిత్రపటాలను, రాజ్యాంగ పీఠికను ప్రతి గణతంత్ర దినోత్సవ వేడుకలలో పొంద పరిచినట్లయితే భావితరాలకు విషయ పరిజ్ఞానం పెంపొందని పలువురు కోరుకుంటున్నారు. అధికారులు మొక్కుబడిగా చేసే విధానాన్ని వీడాలని అభిప్రాయపడుతున్నారు. కాగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలలో అధికారులు, బెటాలియన్ ఎస్త్రు, సిబ్బంది, ఎంపీడీవో విజయ, ఎంఈఓ వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు యగ్గడి అంజయ్య, ప్రాథమిక వైద్యశాల వైద్యులు మధుకర్, మండల మెజిస్ట్రేట్ తహసిల్దార్ శ్రీనివాస్, గిర్దవర్ కుమారస్వామి, తదితర రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్లపూడి విక్రాంత్, దంతులూరి విశ్వనాథ ప్రసాద్ బాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్యశారద



**వరంగల్, జనవరి 26(మనంన్యూస్):** ఖమ్మం - వరంగల్ మామునూరు హైవే రోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. ఖమ్మం నుంచి ఐరన్ లోడ్ తో వరంగల్ వైపు వస్తున్న భారీ వాహనం అదుపుతప్పి అటువైపు వెళుతున్న రెండు ఆటో లపై పడడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా ఒక్కరూ ఎంజీఎం లో ఒక్కరూ చనిపోయారు. గాయపడ్డ ఇద్దరిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతులను స్వస్థలాలకు తరలించాలని.. నిమిత్తం 108 వాహనాల ద్వారా గాయపడ్డ వారిని మెరుగైన చికిత్స ఆ దించుటకు ఎంజిఎంకు పంపిస్తూ మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులని ఆదేశించారు. ట్రక్ డ్రైవర్ మద్యం త్రాగి డ్రైవ్ చేయడం కారణంగానే ప్రమాదం జరిగిందని, అతన్ని మామునూరు పోలీసుల కస్టడీలో అన్నారు. అనంతరం ఎంజీయంలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను జిల్లా కలెక్టర్ పరామర్శించారు. ఈ ఘటనా స్థలంలో సిపి అంబర్ కిషోర్జ ,డీసీపీ రవీందర్ , మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తాసిల్దార్ లో నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి. ఈఈ జితేందర్ రెడ్డిఎం.హెచ్.ఓ సాంబశివరావు తదితరులు ఉన్నారు.

# క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

- మృతుల కుటుంబాలను ఆదుకుంటాం
- మంత్రి కొండా సురేఖ



**వరంగల్, జనవరి 26(మనంన్యూస్):** ఖమ్మం - వరంగల్ మామునూరు హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎంజిఎంలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి కొండా సురేఖ పరామర్శించారు. ఎంజిఎంలోని వేర్వేరు వార్డుల్లో చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. వారి కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చారు. వారు తిరిగి పూర్తిగా కోలుకునేంత వరకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని మంత్రి వారికి భరోసా ఇచ్చారు. తక్షణావసరాల కోసం వారికి కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను మంత్రి సురేఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ మద్యం మత్తులో భారీ వాహనం నడుపుతుండటంతో అది అదుపు తప్పి ఆటోలో వెళ్తున్న వారి పై పడటంతో ప్రమాదం జరిగినట్లుగా అధికారులు మంత్రికి తెలిపారు. ఈ దుర్ఘటనలో నలుగురు ప్రమాదస్థలంలోనే మరణించగా, ఇద్దరు గాయాలతో ఎంజిఎం లో చేరినట్లుగా వివరించారు. మృతుల కుటుంబాలను మంత్రి సురేఖ ఓదార్చారు. వారికి ప్రభుత్వం పరంగా అన్ని విధాల సహాయ, సహకారాలను అందిస్తామని మంత్రి అభయమిచ్చారు. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం పరంగా దక్కాల్సిన ప్రయోజనాలను అందించి, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని మంత్రి సురేఖ సూచించారు. మంత్రి వెంట వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ సత్య శారద పలు శాఖలకు చెందిన అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులున్నారు.

# ఇది పేద ప్రజల ప్రభుత్వం



- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**లక్షెట్టిపేట, జనవరి 26(మనం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని కోత్తూర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు 4 సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వమని, ప్రతి ఒక్క పేద కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూస్తామన్నారు. తమకు రాలేదు అని ఇబ్బంది పడద్దన్నారు. పేదకుటుంబాలను ఆదుకోవడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. అనంతరం 08 రేషన్ కార్డ్స్, 08 ఇందిరమ్మ భరోసా, రైతు భరోసా 06 గురు లబ్ది దారులకు అందజేశారు. అనంతరం తహసీల్దార్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని లబ్దిదారులందరికీ పథకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక్ తిరుపతి, మండల అధ్యక్షులు పింగలి రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆరిఫ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, చెల్ల నాగభూషణం, పూర్ణచందర్ రావు, లబ్ది దారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తాం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆత్మకూర్(ఎం), జనవరి 26 (మనం న్యూస్):** ఆత్మకూర్ యం మండలంలో తిమ్మాపురం గ్రామంలో ప్రజా పాలన సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య ప్రారంభించారు. పార్టీలకతీతంగా అంచెలంచెలుగా అందరికీ సంక్షేమ పథకాలు అందేటట్టు చూస్తామని హామీ ఇచ్చారు. ఎవరు కూడా నాకు రాలేదని దరఖాస్తు పెట్టుకుంటే మళ్లీ వచ్చేటట్లు అధికారులు చూసుకుంటారని ఆయన అన్నారు. రేషన్ కార్డులు, రైతు భరోసా ప్రారంభించి వెళ్లిపోయిన అనంతరం లబ్ధిదారులు ఒక ఇంటికి మూడు ఇస్తారని సెక్రెటరీ ఎంపీడీవోని నిలదీశారు. కొద్దిసేపు వాతావరణం నెలకొంది.

## ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్, జనవరి 26 (మనం న్యూస్):** సుల్తానాబాద్ పట్టణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో 76వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు, హక్కుల కోసం పాటుపడాలని అన్నారు. చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వాతంత్రం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక, సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలియజేశారు.



## దేశభక్తితో గణతంత్ర దినోత్సవం - అద్వితలో ఇండోర్ స్పోర్ట్స్ ఏరినా ప్రారంభం!



**కరీంనగర్ కలెక్టరేట్, జనవరి 26(మనం న్యూస్):** కరీంనగర్లోని అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా దేశభక్తి భావనతో ఘనంగా నిర్వహించింది. జాతీయ జెండాను స్కూల్ చైర్మన్ కోమరయ్య సొగాని ఆవిష్కరించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్కూల్ చైర్మన్ కోమరయ్య సొగాని తన కీలక ప్రసంగంలో రాజ్యాంగ ప్రాముఖ్యతను, దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్రను ప్రస్తావించారు. డైరెక్టర్ అనుదీప్ సొగాని, విద్యను సంప్రదాయం ఆవిష్కరణ కలయికగా మార్చే సాధనంగా చూడాలని తన విజన్ను పంచుకున్నారు. ప్రిన్సిపాల్ మాధురి స్వేత, విమర్శనాత్మక ఆలోచన సమగ్ర అభివృద్ధి ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, ప్రపంచ నాయకులుగా విద్యార్థులను తయారు చేయడంలో స్కూల్ అంకితభావాన్ని చాటారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీ దివ్య, టీచర్ల బృందం తమ సలహాలను అందించి, విద్యార్థులను అత్యుత్తమ లక్ష్యాల సాధన కోసం ప్రేరేపించారు. కార్యక్రమం విద్యార్థుల సాంస్కృతిక, విద్యాపరమైన ప్రదర్శనలతో అలంకరించబడిందని, వీటిలో దేశభక్తి, ఆవిష్కరణ స్థిరత్వం వంటి విషయాల సమీకరణ కనిపించింది. నాటకాలు, నృత్యాలు, ప్రసంగాలు, సంగీత ప్రదర్శనలు సృజనాత్మకంగా ముడిపడి, భారతదేశం యొక్క గొప్ప వారసత్వాన్ని ప్రదర్శించాయి. కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని జోడిస్తూ, స్కూల్ తన నూతన ఇండోర్ స్పోర్ట్స్ జోన్ను ప్రారంభించారు. ఇది క్రీడాస్ఫూర్తి శారీరక ఆరోగ్యం ప్రాధాన్యతను తెలియజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు కృతజ్ఞతాభివందనం, మెరుగైన రేపటి వాగ్దానంతో ముగిసాయి. ఈ కార్యక్రమం విద్య, కళలు, క్రీడలలో అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ ప్రావీణ్యానికి నిదర్శనంగా నిలిచింది.

## అర్హులకే సంక్షేమ పథకాలు



- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ ఆర్ )

**అడవిదేవులపల్లి, జనవరి 26(మనం న్యూస్):** అర్హులకే సంక్షేమ పథకాలు అందుతాయని, దేశంలో ఎక్కడా లేని విధంగా పండగ వాతావరణంలో అభివృద్ధి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ ఆర్ ) అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామం నూతన పథకాల పంపిణీ కార్యక్రమనికి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ తో కలిసి ఆయన లబ్దిదారులకు అనుమతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. పేద ప్రజలకు జీవితంలో ఆదరణ,భరోసా కల్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ అమలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చిత్త శుద్ధితో ఉందని పేర్కొన్నారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు,నాలుగు నూతన పథకాలు ప్రారంభించి ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు. ఈ సంక్షేమ పథకాల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ మోసిన్ బిన్ అహ్మద్, తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్. ఐ శ్యామ్ సుందర్, అమిర్ అలీ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలా శ్రీనివాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామావత్ బాలు నాయక్,కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ అడ్వాకెట్ కంచుకొమ్ముల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరావు, బండి నర్సింహా రావు,గోప గాని హనుమంతు, ముదిమాణిక్యం గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లి చంద్రయ్య (చిరంజీవి ),నక్క వెంకటేశ్వర్లు, బొడ్డు పల్లి నారాయణ,బంగారు నాయక్, కొర్ర అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ లో అంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్, జనవరి 26(మనంన్యూస్):** 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్, నగర మేయర్ గుండు సుధారాణి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్ లతో కలిసి ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై పలు శాఖల ద్వారా ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలలను కలెక్టర్ పరిశీలించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యాలు పాటలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి కండ్లలో ఆనందం చూడడమే ప్రభుత్వం లక్ష్యం

- ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, జనవరి 26 (మనం న్యూస్):** పేదవారి కండ్లలో ఆనందం చూడడమే ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ పథకాలను ప్రారంభించుకోవడం చాల సంతోషంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమం నకిరేకల్ మండలంలోని నెల్లిబండ గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం తీసుకుంది.ఇండ్లు లేని పేదలందరికి ఇండ్లు అందిస్తాం. ఆనాడు రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఇండ్లు ఇచ్చారు, నేడు రేవంత్ రెడ్డి ఇండ్లలను ఇస్తున్నారు వారికి ధన్యవాదాలు.ఈ పథకాలు అందుకుటున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాలలో నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్, తహసీల్దార్ జమీరొద్దిన్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్రావు, కాంగ్రెస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్రావు,తదితరులు పాల్గొన్నారు.

# సినర్‌దే ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్



వరల్డ్ నంబర్ వన్ అయిన యానిక్ సినర్ (ఇటలీ) వరుసగా రెండో ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ సాధించాడు. ఈ డిఫెండింగ్ ఛాంపియన్ ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్ లో 6-3, 7-6 (7-4), 6-3 తేడాతో అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)ని మట్టికరిపించాడు. సినర్ కు ఇది మూడో గ్రాండ్ స్లామ్ టైటిల్. తొలి సెట్ లో సినర్, జ్వెరెవ్ హోరాహోరీగా తలపడ్డారు. ఒకదశలో 3-3 పాయింట్లతో సమానంగా నిలిచారు. కానీ, ఆ తర్వాత సినర్ చెలరేగి సెట్ ను సొంతం చేసుకున్నాడు. రెండో సెట్ లో జర్మనీ ఆటగాడు పుంజుకున్నట్లు కనిపించాడు. ఒకదశలో జ్వెరెవ్ 4-3తో లీడ్ లోకి దూసుకెళ్లాడు. ఇద్దరూ వరుసగా పాయింట్లు సాధించడంతో స్కోరు 6-6తో సమం అయింది. టై బ్రేకర్ ఆరంభంలో జ్వెరెవ్ ఆధిక్యంలో నిలవగా.. సినర్ క్రమంగా పుంజుకుని రెండో సెట్ ను గెలిచి ఆధిక్యాన్ని పెంచుకున్నాడు. మూడో సెట్ లో ఆరంభంలో దూకుడుగా ఆడి గట్టిపోటీ ఇచ్చిన జ్వెరెవ్.. తర్వాత డీలా పడిపోయాడు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ మ్యాడిసన్ కీస్‌దే



ప్రొఫెషనల్ టెన్నిస్ లో పదిహేడేళ్ల ప్రయాణం.. ఎనిమిదేళ్ల క్రితం ఓసారి యుఎస్ ఓపెన్ లో ఫైనల్ చేరింది.. ఇక ఆమె గ్రాండ్ స్లామ్ టైటిల్ సాధిస్తుందన్న అంచనాలే లేవసలు. కానీ అమెరికా అమ్మాయి మ్యాడిసన్ కీస్ కల నెరవేరింది. 29 ఏళ్ల వయసులో ఆమె తన తొలి గ్రాండ్ స్లామ్ ట్రోఫీని ముద్దాడింది. అదిరే ఆటతో ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా నిలిచింది. సెమీస్ లో రెండో సీడ్ స్వైటెక్ ను మట్టికరిపించిన కీస్.. సూపర్ ఫామ్ ను కొనసాగిస్తూ ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ సబలెంకకు షాకిచ్చింది.

మాడిసన్ కీస్ ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ ను చేజిక్కించుకుంది. శనివారం జరిగిన ఫైనల్లో ఆమె 6-3, 2-6, 7-5తో రెండుసార్లు డిఫెండింగ్ ఛాంపియన్ అరినా సబలెంక (బెలరాస్)పై విజయం సాధించింది. కెరీర్లో కీస్ కు ఇదే తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్. 19వ సీడ్ కీస్ ఓ గ్రాండ్ స్లామ్ ఫైనల్లో ఆడడం ఇది రెండోసారి. 2017లో ఆమె యుఎస్ ఓపెన్ ఫైనల్లో ఓడిపోయింది. కీస్ తొలి గ్రాం డ్స్లామ్ ఫైనల్ కు రెండో గ్రాండ్ స్లామ్ ఫైనల్ కు మధ్య దాదాపు ఎనిమిదేళ్ల విరామం ఉంది. ఓపెన్ శకంలో ఇదే అతి సుదీర్ఘ విరామం. కీస్ కు ఇది 46వ గ్రాండ్ స్లామ్ టోర్నీ. అత్యంత ఆలస్యంగా గ్రాండ్ స్లామ్ విజేతగా నిలిచిన క్రీడాకారిణుల జాబితాలో పెనెట్టా (49), బర్తోలి (47) తర్వాత ఆమె మూడో స్థానంలో ఉంది.

ఫేవరెట్ సబలెంక ఫైనల్లో తొలి సెట్లో తడబడింది. మూడుసార్లు ఆమె సర్వీసును బ్రేక్ చేసిన కీస్.. సెట్ ను చేజిక్కించుకుంది. సబలెంక నాలుగు డబుల్ ఫాల్ట్ లు, 13 అనవసర తప్పిదాలు చేయడం కూడా కీస్ కు కలిసొచ్చింది. అయితే రెండో సెట్లో సబలెంక పుంజుకుంది. మూడు, అయిదో గేముల్లో ప్రత్యర్థి సర్వీసు ను బ్రేక్ చేయడంతో ఆ సెట్ ను గెలిచి, పోరును నిర్ణయాత్మక సెట్ కు తీసుకెళ్లింది. మూడో సెట్ రసవత్తరంగా జరిగింది. క్రీడాకారిణులు ఇద్దరూ సర్వీసు నిలబెట్టుకుంటూ సాగడంతో ఓ దశలో 5-5తో నిలిచారు. ఆ తర్వాత సర్వీసు నిలబెట్టుకున్న కీస్ 6-5తో ఆధిక్యంలోకి వెళ్లింది. టైబ్రేకర్ తప్పదేమో అనిపించింది. కానీ కీలకమైన 12వ గేమ్ లో సబలెంక సర్వీసును బ్రేక్ చేసిన కీస్.. విజేతగా నిలిచింది. మ్యాచ్ లో కీస్ 6 ఏస్ లు, 29 విన్నర్లు కొట్టింది. సబలెంక 5 డబుల్ ఫాల్ట్ లు, 33 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ లో వరుసగా మూడోసారి టైటిల్ సాధించాలన్న ఆమె కల చెదిరింది.

## భారత అమ్మాయిల జోరు..
### వరుసగా నాలుగో మ్యాచ్ లో విజయం



అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత విజయాల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే వరుసగా మూడు మ్యాచ్ ల్లో గెలిచిన భారత జట్టు.. ఆదివారం సూపర్ సిక్స్ గ్రూప్-1లో బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో 8 వికెట్ల తేడాతో సూపర్ విక్టరీ సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ ను 20 ఓవర్లలో 64/8కే కట్టడి చేసిన టీమ్‌ఇండియా.. ఈ స్వల్ప లక్ష్యాన్ని రెండు వికెట్లు కోల్పోయి 7.1 ఓవర్లలో ఛేదించింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష (40; 31 బంతుల్లో 8 ఫోర్లు) అదరగొట్టింది. భారత్ విజయానికి చేరువయ్యాక త్రిష ఔటైంది. సానికా చాల్కే (11*) పరుగులు చేయగా.. నిక్కీ ప్రసాద్ (5*) విన్నింగ్ షాట్ కొట్టింది. కమలిని (3) పరుగులకే వెనుదిరిగింది. భారత్ తదుపరి మ్యాచ్ లో (జనవరి 28) స్కాట్లాండ్ తో తలపడనుంది. బంగ్లా జట్టులో సుమైయా అక్తేర్ (21*) టాప్ స్కోరర్. జన్నాతుల్ మౌవా (14) పరుగులు చేసింది. ఫహోమిదా చోయా 2, ఎవా 2, సాదియా ఇస్లామ్ 5, సుమైయా అక్తర్ 5, అశిమా 7, నిశిత 6 పరుగులు చేశారు. భారత బౌలర్లలో వైష్ణవి శర్మ 3 వికెట్లు.. షబ్నామ్, జోషిత, త్రిష తలో వికెట్ పడగొట్టారు.

## చరిత్ర సృష్టించిన పార్ల్ రాయల్స్

సౌతాఫ్రికా టీ20 లీగ్ ఫ్రాంచైజీ అయిన పార్ల్ రాయల్స్ చరిత్ర సృష్టించింది. టీ20 క్రికెట్ లో 20 ఓవర్లను స్పిన్నర్లతో వేయించిన తొలి జట్టుగా రికార్డు నెలకొల్పింది. శనివారం ప్రిటోరియా క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో రాయల్స్ ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్ లో రాయల్స్ ఐదుగురు స్పిన్నర్లను ప్రయోగించింది. ఫోర్టుయిన్, వెల్లలగే, ముజీబ్,ఎన్ పీటర్, రూట్ తలో నాలుగు ఓవర్లు వేశారు. ఈ మ్యాచ్ లో రాయల్స్ 11 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో రాయల్స్ ప్లే ఆఫ్స్కు అర్హత సాధించింది. ఈ సీజన్ లో రాయల్స్ ఇప్పటివరకు ఆడిన 7 మ్యాచ్ ల్లో 6 విజయాలు సాధించింది.

ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 140 పరుగులు చేసింది. ఓపెనర్ జో రూట్ అజేయమైన అర్ధ సెంచరీతో రాణించాడు. రూట్ 56 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 78 పరుగులు చేశాడు. ఆఖర్లో కెప్టెన్ డేవిడ్ మిల్లర్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు.



మిల్లర్ 18 బంతుల్లో బౌండరీ, 2 సిక్సర్ల సాయంతో 29 పరుగులు చేశాడు. రాయల్స్ ఆటగాళ్లలో ప్రిటోరియస్ (0), రూబిన్ హెర్మన్ (9), వాన్ బ్యురెన్ (5), దునిత్ వెల్లలగే (15) నిరాశపరిచారు. ప్రిటోరియా క్యాపిటల్స్ బౌలర్లలో విల్ జాక్స్, ఈథన్ బాష్, సెనూరన్ ముత్తుస్వామి, కైల్ సైమండ్స్ తలో వికెట్ పడగొట్టారు. 141 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన క్యాపిటల్స్ రాయల్స్ బౌలర్లు రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 129 పరుగులే చేయగలిగింది. ఓపెనర్ విల్ జాక్స్ అర్ధ సెంచరీతో రాణించాడు. 53 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 56 పరుగులు చేశాడు. కైల్ వెర్రిన్ (33 బంతుల్లో 30; 2 ఫోర్లు) పర్వాలేదనిపించాడు. క్యాపిటల్స్ ఇన్నింగ్స్ లో జాక్స్, వెర్రిన్ మినహా ఎవ్వరూ రాణించలేదు. రహ్మానుల్లా గుర్బాజ్ 6, మార్కస్ ఆకెర్మ్యాన్ 2, రిలీ రొస్సో 4, జేమ్స్ నీషమ్ 1, కీగన్ లయన్ 2 పరుగులు చేశారు. రాయల్స్ బౌలర్లలో ఫోర్టుయిన్, ముజీబ్ రెహ్మాన్, జో రూట్ తలో రెండు వికెట్లు పడగొట్టగా.. వెల్లలగే ఓ వికెట్ దక్కించుకున్నాడు. ఈ సీజన్ లో భీకరఫామ్ లో ఉన్న రూట్ బ్యాట్ తో పాటు బంతితోనూ రాణించి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్నాడు.

## విజయ్14పై సాలిడ్ అప్‌డేట్

మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్ లో సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా ఇపుడు వరుస సినిమాల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రాల్లో యువ దర్శకుడు శ్యామ్ సింగ రాయ్, టాక్సీవాలా ఫేమ్ రాహుల్ సంకృత్యాన్ తో చేస్తున్న రెండో సినిమా కూడా ఒకటి. మరి విజయ్ కెరీర్లో 14వ సినిమాగా దీనిని అనౌన్స్ చేయగా దీనిపై మరిన్ని అంచనాలు నెలకొన్నాయి.




అయితే నేడు గణతంత్ర దినోత్సవం కానుకగా దర్శకుడు సాలిడ్ అప్డేట్ అందించాడు. మరి ఈ చిత్రం సెట్ పనులు ముహూర్త కార్యక్రమాలతో మొదలు పెడుతున్నామని అలాగే ఈ చిత్రం మన దేశంలో చెప్పని చరిత్రలో ఒక పవర్ఫుల్ సినిమాగా నిలుస్తుందని కాన్ఫిడెంట్‌గా తాను చెబుతున్నాడు.

మరి దీనితో విజయ్ ఫ్యాన్స్ మరింత ఎగ్జైట్ అవుతున్నారు. ఇక ఈ చిత్రంని మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మాణం వహిస్తున్నారు.

మనం మూవీ+ manammovie

## రామ్‌చరణ్ సినిమాలో బాలీవుడ్ హీరో?



'గేమ్ ఛేంజర్' సినిమా ఆశించిన స్థాయిలో అంచనాలను అందుకోలేకపోయింది. దీంతో, తన తదుపరి సినిమా 'ఆర్ సి 16' పై చరణ్ గట్టిగా ఫోకస్ పెడుతున్నాడు. రామ్ చరణ్ హీరోగా దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రాబోతున్న 'ఆర్ సి 16' సినిమా షూటింగ్ సూపర్ ఫాస్ట్ గా జరుగుతోండగా ఈ మూవీకి సంబంధించిన అప్ డేట్స్ కూడా వరుసగా వస్తున్నాయి. ఇందులో భాగంగా ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో రణ్ బీర్ కపూర్ ఒక చిన్న క్యారెక్టర్ ని చేస్తున్నట్టుగా టాక్ నడుస్తోంది. పైగా రణ్ బీర్ కపూర్ క్యారెక్టర్ ఈ సినిమాలో దాదాపు ఒక ఐదు నిమిషాల పాటు ఉండే విధంగా ప్లాన్ చేశారట. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో చూడాలి. కాగా ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన హీరోయిన్ గా జాన్వీకపూర్ నటించబోతుంది. ఇక ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ తో కలిసి నిర్మాత వెంకట సతీష్ కిలారు ఈ సినిమాకి నిర్మాణం వహిస్తున్నారు. అన్నట్టు యానిమల్ సినిమాతో విలన్ గా ఫామ్ లోకి వచ్చిన బాబీ డియోల్ కూడా ఈ సినిమాలో నటించే ఛాన్స్ ఉందని ఇప్పటికే వార్తలు వచ్చాయి.

## బాలకృష్ణకు పద్మభూషణ్

హీరో నందమూరి బాలకృష్ణ కు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించింది. సినీరంగంలో అందించిన సేవలకుగానూ ఆయనను పద్మభూషణ్ తో సత్కరించనుంది. గణతంత్ర దినోత్సవానికి ఒక రోజు ముందుగా (జనవరి 25న) కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మ భూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను అనౌన్స్ చేసింది. నటుడిగా, రాజకీయ నాయకుడిగా, బసవతారకం క్యాన్సర్స్ ఆస్పత్రి చైర్మన్ గా బాలకృష్ణ సేవలందిస్తున్నారు. ఈయన తాతమ్మ కల(1974) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేశారు. 14 ఏళ్ల వయస్సులోనే తండ్రి ఎన్టీఆర్ తో కలిసి నటించారు. సాహసమే జీవితం చిత్రంతో హీరోగా పరిచయమయ్యారు. ఇప్పటి వరకు 109 చిత్రాల్లో నటించారు. చారిత్రక, జానపద, పౌరాణిక, సాంఘిక చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. హిందూపురం నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. క్యాన్సర్ బారినపడ్డ ఎంతో మందికి బసవతారకం ఆస్పత్రిలో ఉచిత చికిత్సను అందిస్తున్నారు.



## మహేశ్ సినిమా కోసం ప్రియాంక భారీ రెమ్యునరేషన్



మహేశ్ బాబు - దర్శక ధీరుడు రాజమౌళి SSMB 29 భారీ ప్రాజెక్ట్ ప్రారంభమైంది. అయితే, ఇందులో ప్రియాంక చోప్రా కూడా నటిస్తున్నారు. ఆమె రెమ్యునరేషన్ గురించి నెట్టింట పెద్ద చర్చ నడుస్తుంది. బాలీవుడ్ కు మించిన రెమ్యునరేషన్లు తెలుగు చిత్ర పరిశ్రమ ఇస్తుంది. టాలీవుడ్ లో ఇప్పటివరకు అత్యధిక పారితోషికం కల్కి సినిమా కోసం దీపికా పదుకోన్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం ఆమె ఏకంగా సుమారు రూ. 20 కోట్లు తీసుకున్నట్లు అప్పట్లో భారీగా వార్తలు వచ్చాయి. అయితే, SSMB29 ప్రాజెక్ట్ కోసం ప్రియాంక చోప్రా ఏకంగా రూ.25 కోట్లు రెమ్యునరేషన్ గా తీసుకుంటున్నట్లు నెట్టింట ప్రచారం జరుగుతుంది. కానీ, హాలీవుడ్ మీడియా మాత్రం సుమారు రూ. 40 కోట్లు వరకు ఉంటుందని కథనాలు ప్రచురించాయి. ఆమెకు అంత పెద్ద మొత్తంలో పారితోషికం ఇచ్చేందుకు నిర్మాత కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడట.

ప్రియాంక చోప్రా మార్కెట్ బాలీవుడ్ లో భారీగానే ఉంది. చాలా గ్యాప్ తర్వాత ఆమె నటించిన సినిమా వస్తుండటంతో హిందీ బెల్ట్ లో మంచి బిజినెస్ చేసే ఛాన్స్ ఉంది. ఆపై హాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద కూడా ప్రియాంక అప్పీయరెన్స్ సినిమాకు ప్లస్ అవుతుంది. SSMB29 ప్రాజెక్ట్ ను హాలీవుడ్ రేంజ్ లో జక్కన్న ప్లాన్ చేశాడు. దీంతో సులువుగా అక్కడి మార్కెట్ కు సినిమా రీచ్ అవుతుందని తెలుస్తోంది.

ఈ లెక్కలన్నీ వేసుకునే ప్రియాంక చోప్రాకు భారీ మొత్తంలో ఆఫర్ చేసినట్లు టాక్. ఒకవేళ ఈ ప్రాజెక్ట్ రెండు భాగాలుగా వస్తే.. అప్పుడు ఆమె రెమ్యునరేషన్ లెక్కలు మారిపోతాయి. ఏదేమైనా అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటున్న హీరోయిన్ గా ప్రియాంక చోప్రా రికార్డ్ క్రియేట్ చేశారని ఆమె అభిమానులు చెప్పుకుంటున్నారు.

## సూపన్ నేచురల్ థ్రిల్లర్‌గా సుధీర్ బాబు 'జటాధర'!

సుధీర్ బాబు హీరోగా 'జటాధర' చిత్రాన్నిప్రేరణ అరోరాతో కలిసి నిర్మించేందుకు జీ స్టూడియోస్ ముందుకు వచ్చింది. రుస్తుం తరువాత మళ్లీ ప్రేరణ అరోరాతో కలిసి జీ స్టూడియోస్ ఈ ప్రాజెక్ట్ను నిర్మిస్తోంది. సూపన్ నేచురల్ థ్రిల్లర్గా రాబోతోన్న ఈ మూవీకి వెంకట్ కళ్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. జటాధర చిత్రంలోకి జీ స్టూడియోస్ ఎంట్రీ ఇవ్వడంతో టీంలో కొత్త ఉత్తేజం వచ్చింది. ఈ మేరకు జీ స్టూడియోస్ సీఈవో ఉమేష్ కేఆర్ బన్సాల్ మాట్లాడుతూ.. 'జీ స్టూడియోస్లో మేం ఇంకా ఎన్నో కథలను అందించాలని, అవి తరతరాలుగా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండాలని కోరుకుంటున్నాం. జటాధర థ్రిల్లింగ్ సూపర్ నేచురల్గా ఉండబోతోంది. ఈ ప్రాజెక్ట్ కోసం మరోసారి ప్రేరణ అరోరాతో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది' అని అన్నారు. జటాధర సినిమా కథ అనంత పద్మనాభ స్వామి ఆలయం చుట్టూ తిరుగుతుంది. అక్కడి సంపద, దాని చుట్టూ అల్లుకున్న వివాదాలు, నేపథ్యం, చరిత్ర ఇలా అనేక అంశాలను ఈ చిత్రంలో చూపించనున్నారు. అక్కడి నిధిని మాత్రమే కాకుండా ఆలయ చరిత్ర, పురాణా కథల్ని కూడా చూపించబోతోన్నారు. ఈ సినిమాలో సుధీర్ బాబు కారెక్టర్ చాలా భిన్నంగా ఉండబోతోం ది. అందుకే ప్రస్తుతం సుధీర్ బాబు తన బాడీని పెంచే పనిలో పడ్డారు. ఇందుకోసం కఠినమైన శిక్షణ కూడా తీసుకుంటున్నారు. ఉమేష్ కెఆర్ బన్సాల్, ప్రేరణ అరోరా, శివిన్ నారంగ్, రాజీవ్ అగర్వాల్, అరవింద్ అగర్వాల్, నిఖిల్ నందా, మోనేష్ మంఘ్నానితో పాటు జీ స్టూడియోస్ బ్రాండ్ వ్యాల్యూ పెంచేలా ఈ జటాధర ఉండబోతోంది. ఫిబ్రవరిలో జటాధర చిత్రీకరణ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరగనుంది.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.